RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 ‖ సంచిక : 52 ‖ గుంటూరు ‖ శుక్రవారం, ఏప్రిల్ 19, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

# మరోసారి వస్తున్న ప్రధాని మోదీ



- ఇటీవల చిలకలూరిపేట సభకు హాజరైన ప్రధాని మోదీ
- ఏపీలో మే 13న ఎన్నికలు
- ప్రచారం ముమ్మరం చేయాలని కూటమి నిర్ణయం
- 4 సభల్లో పాల్గొననున్న ప్రధాని మోదీ... చంద్రబాబు, పవన్ కూడా హాజరు

**రాజమండ్రి**

ఏపీలో బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు కూటమి కట్టిన నేపథ్యంలో, ఇప్పటికే ఓసారి ఎన్నికల ప్రచారానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ... త్వరలో మరోసారి రాష్ట్రానికి రానున్నారు. ఎన్డీయే కూటమి తరఫున ఏపీలో 4 బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. ప్రధాని మోదీ అనకాపల్లి, రాజమండ్రి, కడప లేదా రాజంపేట, మరో ప్రాంతంలో నిర్వహించే సభల్లో పాల్గొననున్నారు. ఈ సభల్లో ప్రధాని మోదీతో పాటు టీడీపీ అధినేత చంద్రబాబు, -మిగతా3లో

# మోసం, దగా, కుట్ర చంద్రబాబు పేటెంట్

- ఉత్తరాంధ్ర అభివృద్ధికి “కూటమి” అనుకూలమా..? వ్యతిరేకమా..?
- స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోమని బీజేపీతో చెప్పించగలరా..?
- ఉత్తరాంధ్రపై మీకు ప్రేముంటే విశాఖను పరిపాలనా రాజధానిగా ఆమోదించండి
- విశాఖలోనే ముఖ్యమంత్రిగా జగన్ గారు ప్రమాణస్వీకారం చేయనున్నారు
- జగన్ అధికారంలోకి వచ్చాక 18,200 టీచర్లను రిక్రూట్ చేశాం
- నాసిరకం మద్యం అని బాబుకు ఎలా తెలుసు?
- పైశాచికానందంలో రామోజీరావు, రాధాకృష్ణలు
- జగన్‌పై, ప్రభుత్వంపై రోజుకో రోతరాతలా..?
- చంద్రబాబు అధికారం కోసం మీరింతగా బరితెగిస్తారా..?
- మంత్రి బొత్స సత్యనారాయణ ధ్వజం



**విశాఖపట్నం**

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో విశాఖపట్నం చాలా కీలకమని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గత ప్రభుత్వం ఉత్తరాంధ్రను పట్టించుకోలేదని మండపడ్డారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. ‘ఉత్తరాంధ్ర అభివృద్ధి కట్టుబడి ఉన్నాం. విశాఖపై ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం.విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటించాం. కొన్ని కారణాలతో ఆలస్యమైంది. సీఎం జగన్ మాట తప్పని మనిషి అని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. చెప్పిన మాటమీద నిలబడటం కోసం ఎంత కష్టమైనా మాట నిలబెట్టుకుంటారు. విశాఖ పరిపాలన రాజధానికి సీఎం జగన్ కట్టుబడి -మిగతా3లో



## ఓటర్లు వీవీప్యాట్ స్లిప్‌లు పొందవచ్చా?

- ఎన్నికల ప్రక్రియలో పవిత్రత ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘానికి సూచన
- దేశంలో ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేలా అనుసరించే చర్యలను వివరించాలి
- ఈసీని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

# ఉద్యమంలా బస్సుయాత్ర

- అడుగడుగునా జనం ప్రభంజనం
- గోదావరిలో జనజాతర.. జగన్ వస్తే ఉప్పెనే
- గోదావరి ప్రేమలో సీఎం జగన్ ఉక్కిరి బిక్కిరి
- బస్సు యాత్రలో జగన్‌ను పలకరించేందుకు పోటెత్తిన జనం
- మా ఊరికి, మా ఇంటికి రావాలంటూ స్వాగతం పలికిన జనం
- తణుకు, రావులపాలెం, జొన్నాడ, పొట్టిలంక మీదుగా యాత్ర



**తూర్పుగోదావరి:**

పశ్చిమగోదావరి: మేమంతా సిద్ధం బస్సు యాత్రకు విశేష స్పందన లభిస్తోంది. 17వ రోజు మేమంతా సిద్ధం బస్సుయాత్ర తణుకు, రావులపాలెం, జొన్నాడ, పొట్టిలంక మీదగా కొనసాగు తోంది. సీఎం జగన్‌కు ప్రజల్లో అమితాదరణ లభిస్తోంది. కిలోమీటర్ల కొద్దీ వీరాభిమానులు వెన్నంటి వస్తున్నారు. రోజుల తరబడి, జిల్లాలు దాటి, ఎండా, వాన లెక్క చేయకుండా, వ్యయప్రయాసలను పట్టించుకోకుండా వేలాది కిలోమీటర్ల మేర సీఎం జగన్ వెంట ప్రయాణం చేస్తున్నారు. నిప్పులు చెరుగు తున్న మండుటెండలను లెక్క చేయకుండా వేలాది మంది వేచి చూసి మరీ సీఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్నారు. రావులపాలెం సెంటర్‌లోనయితే ముఖ్యమంత్రి -మిగతా3లో

# ప్రాజెక్ట్‌ల పట్టింపులేదు?



- మోసం చేసిన పార్టీలు మనకు అవసరమా ?
- జగన్ సిద్ధం అంటూ బయటకు వస్తున్నారని...
- పెద్ద పెద్ద కోటలు కట్టుకొని ఉంటున్నారని
- ప్రజల సమస్యలు ఏనాడైనా విన్నారా?
- ఇండస్ట్రియల్ కారిడార్ అన్నాడు. ఒక్క పరిశ్రమ రాలేదు
- వైఎస్‌ఆర్ హయాంలో ప్రజా దర్బార్ ఉండేది
- వారసుడు పాలనలో ఎక్కడ పోయింది దర్బార్

**అనంతపురం,**

ఎన్నికలు ఉన్నాయని జగన్ సిద్ధం అంటూ బయటకు వస్తున్నారని... పెద్ద పెద్ద కోటలు కట్టుకొని ఉంటున్నారని వైఎస్ షర్మిల విమర్శించారు. ప్రజల సమస్యలు ఏనాడైనా విన్నారా? అని ప్రశ్నించారు. హంద్రీనీవా ప్రాజెక్టు వైఎస్ఆర్ హయంలో 90 శాతం పూర్తి అయిందని వైఎస్ షర్మిల అన్నారు. 2019 ఎన్నికల సమయంలో చంద్రబాబు కట్టలేదని -మిగతా3లో



## తొలిదశ పోలింగ్‌కు సర్వం సిద్ధం

- తొలి దశ పోలింగ్‌లో తమ ఓటు హక్కు వినియోగించుకోనున్న 16.63 లక్షల మంది ఓటర్లు
- 8.4 కోట్ల మంది పురుషులు కాగా, 8.23 కోట్ల మంది స్త్రీలున్నారు
- ఈ దశలో మొత్తం 1.87 లక్షల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- శాంతియుతంగా, సజావుగా నిర్వహించేందుకు షటిష్టమైన భద్రత చర్యలు
- కేంద్ర బలగాలను మోహరిస్తున్నట్లు స్పష్టం
- కేంద్ర ఎన్నికల సంఘం

# ఇంటింటికీ పోలింగ్ టీమ్స్

- ఏప్రిల్ 29వ తేదీ వరకు హెూం ఓటింగ్ కోసం దరఖాస్తులు
- ఏపీలో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్: సీఈవో
- దేశంలో నాలుగో విడత ఎన్నికలకు నేడు నోటిఫికేషన్ విడుదల
- మీడియా సమావేశం నిర్వహించిన సీఈవో
- ఏపీలో మే 13న పోలింగ్
- ఆరు నియోజకవర్గాల మినహా, అన్ని చోట్లా సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్
- 3 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్
- మరో 3 నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకే పోలింగ్



**అమరావతి**

దేశంలో నాలుగో విడత ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది. ఇవాళ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో, ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మే 13న పోలింగ్ జరుగుతుందని, జూన్ 4న ఓట్ల లెక్కింపు ఉంటుందని వెల్లడించారు. గురువారం అమరావతిలోని ఎన్నికల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. 26వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుందన్నారు. ఇక 29వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని స్పష్టం చేశారు. 6 అసెంబ్లీ నియోజకవర్గాలు మినహా మిగిలిన చోట్ల ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకూ పోలింగ్ ఉంటుందని వివరించారు. అయితే ఏజెన్సీ ప్రాంతం అరకు, పాడేరు, రంపచోడవరంలో సాయంత్రం 4 వరకూ పోలింగ్ ఉంటుందని -మిగతా3లో

## సంపాదకీయం

### నిర్బంధ ఓటింగ్ విధానం తోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. ప్రజాస్వామ్యానికి మూల స్తంభం ఎన్నికల వ్యవస్థ. భారత రాజ్యాంగం 326 ఆర్టికల్ ద్వారా కుల 'మత' ప్రాంత 'లింగ 'జాతి బాషా 'అనే భేదం లేకుండా అక్షరాస్యులుకు' నిరక్షరాస్యులకు 18 సంవత్సరాల వయస్సు నిండిన భారత జాతీయ పౌరులకు వయోజన ఓటు హక్కును కల్పించింది .

లిప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పు ఓటుహక్కులి ప్రపంచ రాజకీయ చరిత్రలో ఓటు హక్కు గొప్ప విప్లవాత్మకమైన మార్పు. అభివృధి చెందిన దేశాల కంటే ముందే మన దేశంలో వయోజన ఓటు హక్కును భారత రాజ్యాంగం కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది.ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాయాన్ని పరిపుష్టం చేసే అవకాశం పౌరులందరికీ కల్పించింది . ఐదేళ్లకు ఒక సారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వియోగించుకోవడం తో పాటు తాము కోరుకున్న పాలనను ప్రజలే తెచ్చుకోవచ్చు. లిమన భవిష్యత్తు మన చేతిలోనే ఉందిలి అన్న విషయాన్ని ఓటు చాటుతుంది . ఓటు రూపములో భవిష్యత్తుకు మనమే బాట వేసుకునే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది.ఓటు అనే రెండు అక్షరాలు దేశ చరిత్రను మార్చి వేస్తుంది. ప్రభుత్వాలను కూలదొస్తుంది. ఓటు తూటా కంటే గొప్పది .ఓటు హక్కు వజ్రాయుధం .ఓటు హక్కును వినయోగించు కోవడం ప్రజల ప్రధాన కర్తవ్యం. ఓటు హక్కుపై విస్తృత ప్రచారంచెయ్యాలి. కుల మతాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి.

**ఓటుహక్కు వినియోగం సార్వత్రిక ఎన్నికలులు**

భారత దేశములో 2023 జనవరి 1 నాటికి నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 95 '50 '25'694 చేరింది.

దేశంలో జనభాతో పాటు ఓటర్ల సంఖ్య పెరుగుతుంది. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచటానికి ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యలు పోలింగ్ శాతం పెంచడంలో విఫలమైనాయి. .ఓటర్లలో 3 వ వంతు పోలింగ్ కు దూరంగా ఉంటున్న స్థితి కొనసాగుతుంది.

దేశంలో1951 నాటికి నమోదైన ఓటర్ల సంఖ్య 68 కోట్లు' 2023 నాటికి 94.50 కోట్లకు పెరిగింది .

యువకులు' పట్టణ నగర ప్రాంతాలలో ఓటర్లు పోలింగులో పాల్గొనడం లేదు. గత లోకసభ సార్వత్రిక ఎన్నికల్లో 3 వవంతు ఓటర్లు పోలింగుకు దూరంగా ఉన్నారని ఎన్నికల కమిషన్ పేర్కోవడం గమనార్హం

దేశములో 1951 లో నమోదైన ఓటర్లు 17.32 కోట్లు వుండగా 45.57 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. దశాబ్దాలుగా దేశంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిన ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల సంఖ్య పెరుగుక పోవడం శోచనీయం. 1957 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య19.37 కోట్లు ఉండగా అందులో 47.74 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నరు.

ఓటర్ల పోలింగ్ శాతాన్ని 75 శాతానికి పెంచటానికి ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తుంది.

2014 లో దేశంలో నమోదైన ఓటర్ల సంఖ్య 83.4 కోట్లు పోలింగ్ శాతం 66.44 వుంది.2019 లో లోకసభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 91.2 కోట్లు పోలింగ్ శాతం 67.4.శాతం మించలేదు. 2019 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 30 కోట్ల మంది పోలింగ్ బూతుకు వెళ్లలేదని ఓటు హక్కు వినియోగించుకోలేదని ఎన్నికల కమిషన్ నిర్ధారించింది.

పట్టణ నగర ప్రజలు యువకులు విద్యావంతులు వలస కార్మికులు ఓటువేయని వారిలో ఉన్నారని తేలింది.ఇటీవల హిమాచల్ ప్రదేశ్ గుజరాత్ అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో పట్టణ ప్రజలు పోలింగ్ లో పాల్గొనకుండా వున్న ఉదాసీన వైఖరిని ఎన్నికల కమిషన్ గుర్తించింది.

ఉన్న చోటే ఓటు హక్కు వినియోగంలి లిరిమోట్ ఓటింగ్ విధానం ,స్వరాష్ట్రములో ఓటరుగా నమోదైన వారు వివిధ కారణాల వల్ల వేరువేరు చోట్లకు వలస వెళ్లిన క్రమములో ఓటు హక్కు వినియోగించుకునే స్థితిలో లేరు

వారి కొరకు రిమోట్ ఓటింగ్ విధానం నూతన సాంకేతికతను ఎన్నికల కమిషన్ ప్రతిపాదించింది.

వినూతనమైన కమ్యూనికేషన్ వ్యూహాల మీద ఎన్నికల కమిషన్ దృష్టిపెట్టింది.

లిరాజకీయ ఏకాభిప్రాయంలి రిమోట్ ఓటింగ్ విధానం మీద దేశములో వున్న జాతీయ ప్రాంతీయ పార్టీలు 'ఉప ప్రాంతీయ పార్టీల ఏకాభిప్రాయం కావాలి. ఎన్నికల కమిషన్ ప్రతిపాదించిన సంస్కరణలకు ఇచ్చిన సూచనలకు

రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన సంఘటనలు చాలా తక్కువగా ఉన్నాయి. 1962 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 55.42 శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు 2009 లో జరిగిన ఎన్నికల్లో 71.70 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 91.20 కోట్లు ఉండగా 67.40 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ప్రస్తుతం తెలంగాణలో ఓటర్ల వివరాలు

పురుషులు 15048250 స్త్రీలు ... 14924718 థర్డ్ జెండర్.1951ఎన్ ఆర్ ఐ 2740 రక్షణ రంగములో పనిచేసే సేవారంగం 15282

మొత్తం 2 99 92941 వున్నారు. ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగం మీద పోలింగ్ బూతుల వారిగా అవగాహన చైతన్యం కలిగించాలి.

ఎన్నారై ఓటర్లు ఆన్లైన్ ఓటింగ్

ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో 2.2 కోట్ల మందికి పైగా ఎన్ 'ర్ ' ఐ ఓటర్లు ఉన్నట్లు అంచనా వీరికి త్వరలో ఒక చట్టం తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఆన్లైన్ ఓటింగ్ విధానం రిమోట్ ఓటింగ్ విధానం అమల్లోకి వస్తే ఎన్ 'ఆర్ 'ఐ లు తమ వోటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుంది.

ఓటింగ్ శాతం పెంచడానికి తీసుకోవలసిన చర్యలు

ఎన్నికల కమిషన్ నిరంతరం ఓటర్ల నమోదు కొత్తవోటర్ల చేరికలు డూప్లికేటే ఓటర్ల ను దొంగఓటర్లను ఓతర్ల జాబితా నుండి తొలగించే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా చేపట్టాలి.

కళాశాల స్థాయిలో ఓటర్ల నమోదు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలి ఎలక్షన్ లిట్రిసీ క్లబ్ లను నిర్వహించాలి.లిఎన్నికల అక్షరాస్యతలి బలమైన ప్రజాస్వామ్యం కొసం ఎన్నికల అక్షరాస్యత పరివ్యాప్తిలో యువజన 'మహిళా 'స్వశక్తి సంఘాలు' పౌర సమాజం స్వచ్చంధ ' సామాజిక సేవా సంస్థలు క్రియాశీలక పాత్ర పోషించాలి.

లినిర్బంధ ఓటింగ్ విధానం సంస్కరణలు చట్టాలులి ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానం అమల్లోకి తేవాలి.అందుకు అవసరమగు బిల్లు లోకసభలో ప్రవేశ పెట్టి సమగ్ర ఎన్నికల చట్టాలను రూపొందించాలి.

# జీవ పరిణామ సిద్ధాంత కర్త డార్విన్

డార్విన్ పేరును తలుచుకుంటే ఎవరికైనా వెనువెంటనే గుర్తుకు వచ్చేది పరిణామ సిద్ధాంతం. భూమిపై జీవజాలము ఏ విధంగా పరిణామక్రమం చెందినది అనే విషయముపై పరిశోధనలు చేసి, జీవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు అయన. ప్రకృతిలో జీవజాతులు వేటికవే ఏక కాలంలో రూపొందినట్లు ఎంతో కాలం నుండి నమ్ముతూ వస్తున్న ప్రజానీకానికి – అదంతా వాస్తవం కాదని ఒక మాతృక నుంచి సకల జీవరాశులు క్రమానుగతంగా పరిణామం చెందుతూ ఏర్పడతాయని, ఈ చర్య అనంతంగా కొనసాగుతూ ఉంటుందని మొట్ట మొదటి సారిగా వివరించినవాడు చార్లెస్ డార్విన్ మాత్రమే. వానరుని నుంచి నరవానరుడు, నరవానరుని నుంచి నరుడు పరిణామ పరంగా ఉద్భవించాడని తెలిపి సంచలనం రేపిన ప్రకృతి శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్. చార్లెస్ రాబర్ట్ డార్విన్ (ఫిబ్రవరి 12, 1809 %–% ఏప్రిల్ 19, 1882) ఇంగ్లాండుకు చెందిన ప్రకృతివాది.

డార్విన్ 1809 ఫిబ్రవరి 12న ఇంగ్లండులోని ష్రూస్‌బరీలో జన్మించాడు. వైద్యుడైన తండ్రి అన్ని సదుపాయాలూ సమకూర్చినా చదువులో రాణించలేదు. ఆయనను మంద బుద్ధిగా ఉపాధ్యాయులు భావించేవారు. ఆయన చిన్ననాటి నుండి కీటకాలను, ఖనిజాలను సేకరిస్తూ రసాయనిక శాస్త్రంలో పరిశోధనలు చేస్తూ ఉండేవాడు. 16 యేండ్ల వయస్సులో వైద్య విద్యను చదవటం కోసం ఆయనను ఎడిన్ బర్గ్ విశ్వ విద్యాలయంలో చేర్పించారు. కాని మత్తు మందులు లేకుండా చేస్తున్న ఆపరేషన్లను చూచి, ఆ చిత్రహింసకు ఆయన కలత చెంది వైద్య విద్యపై మనసు పెట్టి చదవలేక పోయాడు. ఏదో ఒక డిగ్రీ సంపాదించాలనే తండ్రి కోరికపై కేంబ్రిడ్జ్‌లో తత్త్వశాస్త్ర అధ్య అధ్యయనంలో చేరినా అక్కడా అదే పరిస్థితి. అక్కడి ప్రొఫెసర్ ఓసారి అతడికి 'బీగల్' అనే ఓ నౌక కెప్టెన్ కు పరిచయం చేశాడు. వివిధ దేశాల్లో, దీవుల్లో ఉండే జీవుల పరిశీలనకు అవకాశం ఉంటుందనే ఆలోచనతో డార్విన్ తన తండ్రి వద్దంటున్నా వినకుండా ఆ ఓడ ఎక్కేశాడు. ఆ నౌకాయానంలో డార్విన్ అనేక ప్రాంతాల్లో మొక్కలు, రాళు ,, శిలాజాలు, కీటకాలు, జంతువులను పరిశీలించి చాలా నమూనాలను సేకరించి ఇంటికి పంపుతూ వచ్చాడు. ఆ పరిశీలనల ఆధారంగానే జీవజాతుల పరిణామ క్రమంపై పుస్తకం రాశాడు. 150 సంవత్సరాల క్రితం రాసిన ఈ గ్రంథం ఇప్పటికీ ప్రామాణికంగా నిలిచి ఉంది. జీవుల్ని ఏదో అతీత శక్తి ఏకకాలంలో సృష్టించ.లేదని, అవి వివిధ దశల్లో స్వాభావిక ఎంపిక ద్వారా పరిణామం చెందాయని డార్విన్ సిద్ధాంతం చెబుతుంది. ఇది ఇప్పటి మైక్రో బయాలజీ, జెనిటిక్స్, మాలిక్యులర్ బయాలజీలను సంఘటిత పరచడంలోనూ, డీఎన్ఏ పరీక్షల్లోనూ ప్రముఖ పాత్ర వహిస్తోంది. చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం భూమి మీది జీవుల పరిణామ క్రమాన్ని తెలియజేస్తుంది. ఆధునిక జీవ శాస్త్రంలో "డార్వినిజం" చాలా మార్పు తెచ్చింది. మూఢ నమ్మకాలను విభేదించడంలో కూడా డార్వినిజం కీలక పాత్ర పోషించింది. మనిషి ఒక రకమైన కోతి జాతి నుంచి పరిణామం చెందుకుంటూ వచ్చాడని, మనిషిని దేవుడు సృష్టించలేదన్న సిద్ధాంతాన్ని తెర మీదకు తెచ్చింది. ఇప్పుడు కూడా సృష్టివాదం పేరుతో డార్వినిజాన్ని వ్యతిరేకించే వాళ్ళు ఉన్నారు. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం మార్క్సిస్ట్ చారిత్రక భౌతికవాద రచనలకి కూడా ఊపిరి పోసింది. మలేషియా నుంచి రసెల్ వాలేస్ (1823– 1913) అనే వ్యక్తి పంపిన సిద్ధాంత వ్యాసం డార్విన్ వ్యాసం ఒకే విధంగా ఉన్నాయి. డార్విన్ 1844లో తన రచనను, వాలేస్ పంపిన వ్యాసాన్ని లియన్ సొసైటీ జర్నల్‌కు అందచేశాడు. 1858 జూలై 15న శాస్త్రవేత్తల సమావేశం జరిగింది. ఇరువురి వ్యాసాలు పరిశీలించారు. 1844లో డార్విన్ మొదలు పెట్టగా, వాలేస్ 1858లో రాశాడు. కనుక డార్విన్ ముందు రాసినట్టు నిర్ధారించారు.

ప్రస్తుతం ప్రపంచంలో కనబడుతున్న రకరకాల ప్రాణులు మొదటి నుంచీ లేవనేది ఈ సిద్ధాంతం యొక్క ప్రధానమైన వాదన. కుక్కలూ, నక్కలూ, తోడేళ్ళూ ఒక జాతివనీ, పిల్లులూ, చిరత పులులూ, పెద్ద పులులూ, సింహాలూ మరొక జాతికి చెందినవనీ, గుర్రాలూ, గాడిదలూ, జీబ్రాలూ ఒకలాంటివే. గతంలో వీటికి తలొక "పూర్వీకుడూ" ఉండి ఉండాలి. ఇంకా వెనక్కెళితే ఈ "ఆదిమ" శునకానికీ, మార్జాలానికీ, అశ్వానికీ జన్మనిచ్చిన మరేదో మృగం ఉండి ఉంటుంది. ఇంకా ప్రాచీన యుగంలో ఈ క్షీరదాలకీ, తక్కిన చేపలూ, తాబేళ్ళూ, జలచరాలూ, పక్షులూ అన్నిటి ఆవిర్భావానికీ దారితీసిన ప్రాణి ఏదో ఉండే ఉంటుంది. వీటిలో కొన్ని శాకాహారులుగా, మరికొన్ని మాంసాహారులుగా రూపొందడానికి భౌతిక ప్రేరణలూ, పర్యావరణ పరిస్థితులే కారణాలు అయి ఉంటాయి. ఇన్నిరకాల ప్రాణులు "వాటంతట అవే" ఎలా ఉద్భవిస్తాయని వీరి వాదన సాగిపోతుంది. ఉదాహరణకు ఆఫ్రికాలో పుట్టుకొచ్చిన మానవ జాతి క్రమంగా ఉత్తర దిశగానూ, తక్కిన ప్రాంతాలకీ విస్తరించిందని శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. ఉష్ణోగ్రత దృష్ట్యా తొలి మానవులు నల్లని రంగులో ఉండి ఉంటారని అనుకోవచ్చు. ఉత్తరాన ఎండపొడ తక్కువగా పడే ప్రాంతాలకు వెళ్ళినవారి చర్మం తెల్లగా మారక తప్పలేదు. పూర్తిగా నల్లరంగులో ఉన్న ఒక మానవ సమూహం తెల్లగా మారి పోవడానికి 20 వేల సంవత్సరాలు సరిపోతాయని అంచనా. తక్కిన జంతువుల సంగతి ఎలా ఉన్నా, ఒక్క మనిషి జాతినే తీసుకుంటే, చర్మం రంగూ, ముఖ కవళికలూ అన్నీ మెల్ల మెల్లగా మారడానికి జీవపరిణామ ప్రక్రియలే కారణమని రుజువు అవుతోంది.



సరిగ్గా ఆ సమయంలోనే ఆల్ఫ్రెడ్ రస్సెల్ వాలెస్ అనే మరో శాస్త్రవేత్త కూడా డార్విన్ చెప్పిన సిద్ధాంతాన్నే వెలువరించాడు. డార్విన్ కు ఉత్తరం కూడా రాసాడు. 1858 లో వీరిద్దరూ సంయుక్తంగా ఒక పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. కూడా! 1859 లో ప్రపంచ ప్రసిద్ధి పొందిన "ది ఆరిజన్ ఆఫ్ స్పీసిస్ ఆఫ్ నేచురల్ సెలక్షన్" పుస్తకాన్ని చార్లెస్ డార్విన్ వెలువరించాడు. ఈ పుస్తకం విడుదలైన రోజునె అన్ని ప్రతులూ అమ్ముడు పోయి సరికొత్త రికార్డును సృష్టించింది.

పరిణామ సిద్ధాంతం జీవజాతుల మధ్య సంఘర్షణ ఉంటుంది. సజాతి సంఘర్షణ, విజాతి సంఘర్షణ, ప్రకృతిలో సంఘర్షణ. ఈ సంఘర్షణలో నెగ్గినవే ప్రకృతి ఎన్నిక చేసిన సార్థకమ జీవులు. ఇవే మనుగడను సాగిస్తాయి. ఈ జీవులలోని వైవిద్యాలే తరాలు మారుతూ పోగా కొత్త జాతుల ఉత్పన్నానికి మూలాధారాలు అవుతాయి. ఇది సంక్షిప్తంగా డార్విన్ పరిణామ వాదం. అయితే సృష్టి సిద్ధాంత వాదులు ఈయన వాదనను సమర్ధించరు. అయితే బైబిల్ లో చెప్పినట్లు ఏడు రోజుల లోనే సమస్త సృష్టి, సకల జీవ జలాలు రూపొందించ బడినాయని చెబితే మాత్రం నమ్మడం కష్టం.

చార్లెస్ డార్విన్ స్వంత దేశమైన బ్రిటన్ లో డార్వినిజం ఎన్నో ప్రశంశలు అందుకుంది. డార్వినిజం ప్రపంచంలో ఎంతో మంది భౌతిక శాస్త్రవేత్తలని, జీవ శాస్త్రవేత్తలని ప్రభావితం చేసి అధునిక భౌతిక శాస్త్ర విజ్ఞానాన్ని ఎన్నో మలుపులు తిప్పింది. అయితే కొన్ని క్రైస్తవ, ఇస్లామిక్ దేశాలలో డార్వినిజం చాలా వివాదాస్పద మయ్యింది. సృష్టి వాదాన్ని వ్యతిరేకించడం దైవ ద్రోహం అని మతవాదుల వాదన. కొన్ని ఇస్లామిక్ దేశాలలో ఈ సిద్ధాంతాన్ని నిషేదించారు. ఈ సిద్ధాంతం తప్పని, జీవ పరిణామక్రమం జరగలేదని వాదించే వారు కూడా ఉన్నారు. ఈయన 74 యేండ్ల వయస్సులో మృతి చెందాడు. సర్ ఐజాక్ న్యూటన్ సమాధి దగ్గరే ఆయన కూడా సమాధి చేయ బడింది. డార్విన్ లేకపోయినా ఆయన ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్దాంతం ఎప్పటికీ నిలిచే ఉంటుంది.

# అలుపెరుగని పోరాట యోధుడు గౌతు లచ్చన్న

భారత దేశంలో సర్దార్ లుగా పేరొందిన ప్రముఖులలో ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయిలో, మరొకరిది రాష్ట్ర స్థాయిలో రాణించారు. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా ప్రజాహృదయాలలో లచ్చన్న స్థానం చెక్కు చెదరనిది.



గౌతు లచ్చన్న (ఆగష్టు 16, 1909 – ఏప్రిల్ 19, 2006) సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు ప్రకటించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాటి ఉద్యమ నేత మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపారు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడారు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో కలిసి పనిచేశారు. తెలుగులో మంచి ఉపన్యాసకుడుగా, రాజాజి ఉపన్యాసాల అనువాదకుడిగా, చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగువర్గ పోరాట యోధుడు లచ్చన్న. సర్దార్ గౌతు లచ్చన్న. ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్దానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారు.

బారువాలో గల ప్రాథమిక పాఠశాలలో 1916లో చేరి, పాఠశాలలో 8 వ తరగతి వరకు చదివి, ప్రక్కనే ఉన్న మందసా రాజావారి హైస్కూల్లో 9 వ తరగతిలో చేరి, పరీక్ష తప్పాడు. శ్రీకాకుళంలో ఉన్నత పాఠశాలలో చేర్పించగా, అక్కడ జగన్నాధం పంతులుగారి ఇంటిలో ఉండి చదువు సాగించారు. ఆ స్కూల్లో డ్రిల్ మాష్టారు నేమాని నరసింహమూర్తి శిక్షణలో జాతీయ భావాల్ని అలవర్చుకున్నారు. లచ్చన్నకు ఆనాటికి 21 సవంత్సరాలు. 1929–30 విద్యా సంవత్సరం మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకారు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చారు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపారు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది.

1932 వ సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొంటున్న లచ్చన్నను రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారు. అంటరానితనం నిర్మూలన. అంటరానితనం మీద కత్తి ఝుళిపించాడు లచ్చన్న. అతను నడిపిన హరిజన సేవా సంఘాలు, చేపట్టిన హరిజన రక్షణ యాత్రలు ప్రజలను బాగా ప్రభావితం చేశాయి. బారువా గ్రామ వీధుల్లో యువజనులను వెంట వేసుకొని భజన గీతాలు పాడుతూ వెళుతుంటే గ్రామమంతా దద్దరిల్లుతున్నట్లు కనిపించేది. సవర్ణులలో ఆశ్చర్యం, హరిజనులలో ఆశలు రేకెత్తించేవి. రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల విద్యాభివృద్ధికి అతనెంతో కృషి చేశాడు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కలిగించారు. లచ్చన్న చేసిన ఆర్థిక సహాయంతో కుశాగ్రబుద్ధులైన ఎందరో హరిజన విద్యార్థులు ఉన్నత స్థానాల నలంకరించారు.

ఆచార్య గోగినేని రంగాతో లచ్చన్న స్నేహం రాష్ట్ర రాజకీయాలలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ గురు శిష్య సంబంధం లాంటిదే రంగా– లచ్చన్నల సంబంధం. 1935లో రాష్ట్రంలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ శాఖ ఏర్పడినప్పుడు దానికి అతను సభ్యుడుగా ఎన్నికయ్యాడు. ఆ రోజుల్లో రైతు సంఘాలు కాంగ్రెస్ పార్టీలోని అంగాలే. 1939లో త్రిపురలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ మహాసభ, కిసాన్ సభలను ఆంధ్రలోని పలాసాలో జరపాలని తీర్మానించారు. రాహుల్ సాంకృత్యాయన్ ఈ సభలకు అధ్యక్షత వహించారు. ఈ సభలు జయప్రదం కావడానికి ప్రధానకారకుడు లచ్చన్నే. దీనితో ఆయన పేరూ, ఆయన కార్యదీక్ష దేశమంతటా తెలిసింది. లచ్చన్న అనేక కిసాన్ ఉద్యమాలు నడిపి ఆ రోజుల్లో జమీందార్ల పక్కల్లో బల్లెంగా తయరైనారు.

1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నను ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి, ఆయనను పట్టి యిచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించింది. చివరకు ప్రభుత్వమే అతనిని బంధించి మూడేళ్ళు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది. ఆనాటి నుంచి లచ్చన్న ఆంధ్ర అగ్రనాయకులలో ఒకరైనారు. 1947లో లచ్చన్న ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు రాష్ట్ర శాఖ అధ్యక్షులయ్యారు.

1950లో ఆచార్య గోగినేని రంగా కృషి కార్ లోక్ పార్టీని స్థాపించినప్పుడు అందులో లచ్చన్న ప్రధాన పాత్ర పోషించాడు. 1953 అక్టోబరు 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మద్రాసు ప్రభుత్వం నుంచి ఆంధ్రులకు రావలసిన ఆస్తుల విభజనను పరిశీలించడానికై ఏర్పడిన ఆంధ్రసంఘంలో కాంగ్రెస్ నుంచి నీలం సంజీవరెడ్డి, ప్రజా పార్టీ నుంచి తెన్నేటి విశ్వనాధం, కృషి కార్ లోక్ పార్టీనుంచి లచ్చన్న సభ్యులు. ప్రకాశం పంతులు మంత్రివర్గంలో, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గం లోనూ, లచ్చన్న మంత్రిగా పనిచేశారు.

1961లో రాజాజీ ఏర్పాటు చేసిన స్వతంత్ర పార్టీకి ఆంధ్రప్రదేశ్ శాఖకు సర్దార్ గౌతు లచ్చన్న అధ్యక్షుడు. 1978లో లచ్చన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అధికార ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నాడు. పబ్లిక్ అక్కౌంట్స్ ఛైర్మన్ గా ఆ రోజుల్లో పనిచేశారు. కొంతకాలం బహుజన పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19 న కన్ను మూశారు.

# ప్రతి ఒక్కరూ వేసవి జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి..

- వడ దెబ్బ తగలకుండా తగు చర్యలు తీసుకోవాలి
- ముదిగొండ మండల వైద్య అధికారి జి అరుణాదేవి



మధిర ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి): ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వేసవి జాగ్రత్తలు తప్పనిసరి తీసుకోవాలని ముదిగొండ మండల వైద్యాధికారి అరుణదేవి సూచించారు. ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఎండ సమయంలో బయటికి వెళ్లి వడ దెబ్బకు గురికావద్దని, వడదెబ్బ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్తే వడదెబ్బకు గురి కావాల్సి వస్తుందన్నారు. ఎండ వేడిమికి పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ప్రతిఒక్కరు సరిపడా నీరు తాగాలని, ఓఆర్ఎస్ కలిపిన నీటితో పాటు, కొబ్బరి, నిమ్మరసం వంటివి ఎక్కువగా తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుందన్నారు. తలనొప్పి, ఒళ్లునొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కన్పిస్తే తక్షణమే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని వైద్యాధికారి అరుణాదేవి తెలిపారు.

# వైరా మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారి విధి నిర్వహణ ఎక్కడ?

- ఎలాంటి అనుమతులు లేకుండా కడుతున్నా
- నిర్మాణాల వైపు చూడరు
- రియల్ వెంచర్లు వైపు చూడరు
- మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి

వైరా ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి): వైరా మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారి పర్యవేక్షణ లోపంతో ఎలాంటి అమనుతులు లేకుండా పెద్ద ఎత్తున గృహ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా రియల్ వెంచర్లు వేస్తున్నారు. ఇప్పటికే వైరా మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయానికి పెద్ద ఎత్తున గండి పడిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీకి పర్మినెంట్ టౌన్ ప్లానింగ్ అధికారి లేకపోవడం, ఉంటే టౌన్ ప్లానింగ్ అధికారి గృహం నిర్మాణాలపై ప్రత్యేక చొరవ చూపకపోవడం, డిటిసి అనుమతులు లేకుండా రియల్ వెంచర్లు వేస్తున్నారు. అటువైపు పోకపోడం, గృహ నిర్మాణాలు అనుమతులతో నిర్మాస్తున్నారా లేక అనుమతులు లేకుండానే కడుతున్నారా అనే దానిపై పూర్తిగా పర్యవేక్షణ చేయకపోవడమే అక్రమ నిర్మాణాల పరంపరం కొనసాగుతుంది. ఇప్పటికే టౌన్ ప్లానింగ్ అధికారిపై పెద్ద ఎత్తున విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. ఎందుకంటే పూర్తిస్థాయిలో వైరా మున్సిపాలిటీకి టౌన్ ప్లానింగ్ అధికారి లేకపోవడం వారంలో రెండు మూడు రోజులు ప్రస్తుతం ఉన్న టౌన్ ప్లానర్ విధులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కేవలం టౌన్ ప్లానర్ వైరా మున్సిపాలిటీలో విధులు నిర్వహ ణలో కనిపించడం లేదని ఆరోపణలు లేకపోలేదు. ఏదైనా సమస్య వస్తే తన అసిస్టెంట్ని పంపించి తూతూ మంత్రంగా పోయామా వచ్చామా అనే ధోరణిలో ఇక్కడ ఒక తతంగం నడుస్తుంది. పుట్టగొడుగుల్లా రియల్ వెంచర్లు ఏర్పాటు రిజస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అనుమతులు లేకుండా రియల్ వెంచర్లు ఏర్పాటు చేసిన వాటి వైపు చూసిన నాధుడు లేడు. మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో రాజశేఖర్నగర్లో అనుమ తులు లేకుండానే భవనాలు నిర్మిస్తున్నారు. ఆ భవనాల నిర్మాణం వైప కనీసం చూసిన నాధుడే లేడు. అలాగే మున్సిపాలిటీలో పలు ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాల వైపు ఎలాంటి పర్యవేక్షణ లేదు. టౌన్ ప్లానింగ్ అధికారి తనకేమి పట్టనట్టు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎందుకంటే అతనిపై రాజకీయంగా ఒత్తిడి కూడా ఉందనే ఆరోపణలు లేకపోలేదు. ఎక్కడైనా అక్రమ కట్టడాలు కొనసాగుతున్నాయని తెలిస్తే అక్కడికి అధికారులు వెళితే కొంతమంది ప్రజాప్రతినిధులు ప్లానింగ్ అధికారిని నువ్వు అటువైపు వెళ్లవద్ద అనే ఒత్తిడి తేవడంతో విధి నిర్వహణలో పూర్తిస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారి పూర్తిస్థాయిలో విధులు నిర్వహించలేకపోతున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఒక బాధ్యత గల ప్రభుత్వ అధికారి నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పనులు చేసిన అలాంటి వనుల గురించి పర్యవేక్షించాల్సిన అథారిటీ అతనికి ఉంటుంది. ఎవరో కొంతమంది రాజకీయ నాయకులు విధు లకు




దూరంగా ఉంటూ అక్రమ కట్టడాల వైపు కన్నెత్తి చూడకుండా ఉ ండటం విధి నిర్వహణలో తప్పు కాదా ఎందుకంటే అధికారికి ఇబ్బంది కలుగుతున్నప్పుడు జిల్లా కలెక్టర్కు మున్సిపాలిటీలో ఉన్న ప్రస్తుతం పరిస్థితి వివరించాలి. అనంతరం మున్సిపాల్ కమీషనర్కు ఇక్కడ జరిగే పరిస్థితిని చెప్పాలి. కాని అలాంటిది ఏమి ప్రస్తుతం ఉన్న టౌన్ ప్లానర్ చేయడం లేదు. ఎందుకో ఏమిటో తెలియదు కాని విధి నిర్వహణలో పూర్తిస్థాయిలో ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఎందుకంటే ఇప్పటికే అనుమతులు లేకుండా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా మున్సిపాలిటీకి రూపాయి చెల్లించకుండా అక్రమ కట్ట డాలు మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు వైరా మున్సిపాలిటీపై జోక్యం చేసుకొని వైరా మున్సి పాలిటీకి ప్రత్యేకంగా పర్మినెంట్గా ఉండే టౌన్ ప్లానింగ్ అధికారిని కేటా యించి మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడకుండా అక్రమ నిర్మాణా లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నాయకుల పై చర్యలు తీసుకోవాలి.



కాగజ్ నగర్,ఏప్రిల్18,(వుదయం ప్రతినిధి): మంత్రి సీతక్క పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకుల పై చర్యలు తీసుకోవాలి సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు అన్నారు. గురువారం రోజున కాగజ్ నగర్ పట్టణం లో సర్ సిల్క్ లోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిర్పూర్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ నాయకులు మంత్రి సీతక్క పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల వద్ద మంత్రి పేరు చెప్పి లక్షలకు లక్షల రూపాయల అక్రమ వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. కాగజ్ నగర్ పట్టణంలోని ఒక స్త్రీ వైద్య నిపుణురాలిని బెదిరించి రూ.10లక్షలు డిమాండ్ చేశారని తెలిపారు.లోక్ సభ ఎన్నికల ఫండ్ పేరిట సీతక్క కి వాటా ఇవ్వాల్సి ఉంటుందని తెలియజేస్తూ ఈ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు కోనేరు కోనప్ప, రావి శ్రీనివాస్ పై సమగ్ర విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేయడం జరిగింది. తన అన్నదాన సత్రాన్ని పునర్ ప్రారంభించాలి కాబట్టి నిధుల సేకరణ కోసం రైస్ మిల్లర్లపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని తెలియజేశారు.వివిధ అంశాలలో మంత్రి సీతక్క పేరును వాడుకుంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఈ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.సిర్పూర్ నియోజకవర్గంలో రాజ్యాంగేతర శక్తులుగా మారిన ఈ కాంగ్రెస్ నాయకులు అటు ప్రజల వద్ద దోపిడీ చేస్తూనే ఇటు తమ అనుచరులకు కాంట్రాక్టులు ఇవ్వాలని మంత్రి గారిపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని, ఇది అందరూ ఖండించాల్సిన విషయమని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఓబీసీ మోర్చ నాయకులు గోలెం వెంకటేష్, సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, జిల్లా దళిత మోర్చ నాయకులు ఈర్ల విశ్వేశ్వర్, కొప్పుల శంకర్, సత్పుతే తుకారాం, పవన్ పురోహిత్, మామిడి బాలాజీ, నగపురే మోహన్, కత్తేర్ల భీమెష్, దుర్గం జనార్ధన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లో బిజెపి రాజకీయ ప్రభంజనం ...

- గత చరిత్ర ను తిరగరాస్తాం
- అఖండ మెజారిటీతో కమలం వికాసం తథ్యం
- బిజెపి గెలుపు తో యువతకు భవిత...
- మహిళా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తాం.
- దేశంలో సంక్షేమానికి, అభివృద్ధి కి పెద్ద పీట.

ఖమ్మం జిల్లాలో రాజకీయం రోజు రోజుకు రసవత్తరంగా మారుతుంది. ప్రచారంలో పార్టీలు స్పీడ్ పెంచాయి.అందరికంటే జెట్ వేగంతో బిజెపి దూసుకెళ్తుంది. గత చరిత్రలో ఏనాడూ కనీ వినీ ఎరుగని రీతిలో. భారతీయ జనతా పార్టీ ప్రభంజనం ఏమిటో ప్రస్తుత ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో నిరూపిస్తామని బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్రావు అన్నారు. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ఖమ్మం గడ్డపై తిరుగులేని శక్తిగా ఎదుగుతోందన్నారు. రేపు తన నామినేషన్ దాఖలు చేసే సందర్భంగా తనను ఆశీర్వదించడానికి వేలాది మంది బీజేపీ కార్యకర్తలు, శ్రీరాముని ఆశీస్సులతో తనతో కలిసి వస్తారని అన్నారు. ఖమ్మం గడ్డపై కాంగ్రెస్, కమ్యూనిస్టులు, బీఆర్ఎస్ పార్టీలు ఇప్పటి వరకూ ఎంపీ అభ్యర్థులుగా ప్రాతినిధ్యం వహించారనీ, ఇక ఒకసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలన్న ఆశయంతో ఓటర్లు ఉన్నారని అన్నారు. తాను ఎక్కడికి వెళ్లినా ప్రచారంలో ప్రజలనుండి వస్తున్న స్పందన రోజురోజుకూ మరింతగా పెరుగుతోందన్నారు. రేపు తన నామినేషన్కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ హాజరవుతారని అన్నారు. బీజేపీ శ్రేణులు అందరూ ఒకే తాటిపైకి వచ్చి తన గెలుపు కోసం అహర్నిశలు కృషిచేస్తున్నారని అన్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధి జరగాలంటే ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలవాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర అన్నారు. సాక్షాత్తూ శ్రీరామ చంద్రుడు సీతా సమేతంగా నడయాడిన నేల ఇది అన్నారు. ఖమ్మం జిల్లా పావనమైందన్నారు. ఈ నేలను ఆధ్యాత్మిక కారిడార్ గానూ రూపొందిం చాల్సిన అవసరం ఉందన్నారు. చారిత్రక ప్రదేశాలను కలుపుతూ ఆధ్యాత్మిక కేంద్రాలుగా విరాజిల్లేలా పలు ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భద్రాచలం పుణ్యక్షేత్రానికి అనుబంధంగా పంచపటి పర్ణశాల, తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని అన్నారు.దినసరి కూలీలు, మహిళలు, యువత, సంఘటితరంగా, అసంఘటిత రంగ కార్మికులు అందరూ బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. ఖమ్మం పార్లమెంటు పరిధిలోని సత్తుపల్లి, వైరా, పాలేరు, మధిర, ఖమ్మం, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో తాను, తనతో పాటు బీజేపీ శ్రేణులు నిత్యం ప్రజలతో సమావేశాలు నిర్వహించే సమయంలో వస్తున్న ప్రజా స్పందనకు తిరుగులేదన్నారు.ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ సత్తా ఏంటో చూపిస్తామనీ, ప్రజల మద్దతు, శ్రీరాముని దీవెనలతో బీజేపీ విజయం సాధించి రికార్డు సృష్టించబోతుందని ఎంపీ అభ్యర్థి తాండ్ర జోస్యం చెప్పారు. ఎంపీ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల నుండి బీజేపీకి ప్రజల మద్దతు పెరుగుతోందన్నారు. ముఖ్యంగా సింగరేణి కార్మికులు,ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయంగా, సామాజికంగా ఎంతో చైతన్యవంతమైందని తాండ్ర వినోద్ రావు స్పష్టం చేశారు. ప్రధానంగా గోదావరి, కృష్ణా జలాలు అందుబాటులో ఉన్నప్పటికీ ఈ ప్రాంతం వ్యవసాయం, పరిశ్రమల స్థాపనలో వెనకడుగు వేసిందన్నారు. బీజేపీ గెలిచిన తరువాత తాను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వ్యవసాయ, పారిశ్రామిక కారిడార్లుగా రూపొందించేందుకు కృషిచేస్తానన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యువత పెద్దఎత్తున నిరుద్యోగంతో ఇబ్బందుల్లో ఉన్నారని వారికి పారిశ్రామిక, వ్యవసాయ కారిడార్లుగా ఖమ్మలను అభివృద్ధి చేసి వారికి ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దేశానికి భవిష్యత్తు యువతేనని వారికి కాపాడుకోక పోతే దేశానికి అనర్థం జరుగుతుందన్నారు. దేశంలో మోడీ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమనీ, రాబోవు రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా యువతకు మంచి జరుగుతుందని తాండ్ర వినోద్రావు అన్నారు. ప్రపంచంలో తిరుగులేని శక్తిగా భారత్ ముందడుగు వేస్తోందనీ, అన్ని రంగాల్లో భారత్ పురోగమిస్తోం దన్నారు. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మేలు జరగాలన్నారు. తనకు మద్దతిచ్చి తన గెలుపుకోసం కృషిచేస్తున్న ప్రతీ ఒక్కరికీ తాండ్ర వినోద్ రావు కృతజ్ఞతలు తెలిపారు, రాబోవు రోజుల్లో మరిన్ని









అభివృద్ధి కార్యక్రమాలు జరిగేలా తనవంతుగా కృచేస్తానని అన్నారు. అందుకే బీజేపీ అభ్యర్థిగా తనను గెలిపించి పార్లమెంటుకు పంపాలని తాండ్ర వినోద్ రావు ప్రజలకు విన్నవించారు. మీ మద్దతు ఇప్పుడు తనకు అవసరం ఉందనీ, తరువాత జిల్లా అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని అభయం ఇచ్చారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఆశీస్సులతో ఆఖండ మెజారిటీ తో గెలుస్తున్నామని తాండ్ర ధీమాగా ఉన్నారు. ఎమ్మార్పీఎస్ మద్దతు ఉండటం వల్ల ప్రతి గ్రామంలో మంచి ఆదరణ నిబద్ధత కలిగి పనిచేసే సైనిక్ లాంటి కార్యకర్తల బలంతో రాజకీయ సునామి సృష్టిస్తామని కమలం జెండా ఖమ్మంలో ఎగరేయడ ఖాయమని ఆయన అన్నారు.

# స్పీడ్ బ్రేకర్ల నిర్మాణాలను ఆపాలి



కాగజ్ నగర్,ఏప్రిల్18,(వుదయం ప్రతినిధి): కాగజ్ నగర్ పట్టణంలోని లారీ చౌరస్తా నుండి ఎస్పీఎం వర్కర్ గేటు వరకు ఎస్పీఎం యాజమాన్యం ఇప్పటికే 10 స్పీడ్ బ్రేకర్లు పెట్టారని, మళ్ళీ కొత్తగా స్పీడ్ బ్రేకర్లు వేస్తున్నారని సీపీఎం పార్టీ సిర్పూర్ నియోజవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్ గురువారం రోజున ఆరోపించారు. వీటి వలన బైక్ పైన ప్రయాణం చేసేవారికి ఇబ్బందులు ఉంటాయని, వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# భారీ మెజారిటీతో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

- అప్పం శ్రావణ్ కుమార్

సంగారెడ్డి జిల్లా వుదయం దినపత్రిక జహీరాబాద్, 18 ఏప్రిల్, లోక్ సభ ఎన్నికల్లో జహీరాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థి బిబి పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ జహీరాబాద్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ అప్పం శ్రావణ్ కుమార్ ఓటర్లను కోరారు. ఈ మేరకు పట్టణంలోని పదో వార్డులో ఇంటింటి ప్రచారాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం నిర్వహించారు. జహీరాబాద్ లోక్ సభ స్థానంలో బీజేపీని గెలిపించడం అంటే కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని బలోపేతం చేయడమేనని శ్రావణ్ అన్నారు. గత పదేళ్ళలో జహీరాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి, రహదారుల అభివృద్ధి, పట్టణ, పల్లె అభివృద్ధి కార్యక్రమాలకు మోడీ ప్రభుత్వం వందల కోట్ల నిధులు ఇచ్చింది గుర్తు చేశారు. దీపం పథకం, ప్రధాన మంత్రి భీమా పథకాల ద్వారా చాలా మంది పేదలు లబ్ధిపొందిన విషయాన్ని తెలియజేశారు. దేశాన్ని ప్రగతి పథంలో నడపడం కేవలం నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ - ఎన్డీయే ప్రభుత్వానికి సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. కాబట్టి వికసిత భారత్ ఆకాంక్షను



సాకారం చేయడానికి, ప్రజా సంక్షేమం సాధ్యం చేసేందుకు కమలం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలని కోరారు. అబ్ కీ బార్ 400 పార్ నినాదంతో మనమంతా ముందుకు సాగుదాం అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి పాళింకార్ సంతోష్, అర్చన సారద, కె.శోభారాణి, రాజు యాదవ్, రిషబ్ రాజ్ కుమార్, శ్రీనివాస్ యాదవ్, బర్ల వీరన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శోభయాత్రలో పాల్గొన్నఎంపీ అభ్యర్థి వంశి చందర్ రెడ్డి







ఊరుకొండ న్యూస్ ఏప్రిల్ 18 వుదయం ప్రతినిధి: నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో జన జాతరగా మారిన శోభయాత్ర నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండల కేంద్రంలో నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో 700 బైక్ ర్యాలీ ఉరుకొండ స్టేజి నుంచి ఊర్కొండపేట వరకు అనంతరం ఊరుకొండ పేటలో శోభ యాత్రలో పాల్గొన్నా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి. తిరిగి ఉరుకొండ పేట అభయాంజనేయ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసుకొని ఆశీర్వాదం తీసుకున్నాడు. అనంతరం ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు ప్రజలపై నమ్మకంతో నాకు భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు, మండల నాయకులు గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పేట శక్తిపీఠం సీతారాముల కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే







నారాయణపేట జిల్లా ఏప్రిల్ 18( వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా కేంద్రంలోని శక్తి పీఠం లో సీతారాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ శ్రీ శాంతనంద పురోహిత్ ఏర్పాటుచేసిన కల్యాణోత్సవానికి నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి, పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీ చందర్, నియోజకవర్గం ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సాయంత్రం నుండి ఏర్పాటు చేసిన కళ్యాణోత్సవం వేడుకలలో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పంచలోహ విగ్రహాలతో ఏర్పాటుచేసిన సీతారాముల లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ కార్యక్రమ ఘట్టాన్ని సాయంత్రం నుండి రాత్రి 11:30 గంటల వరకు చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కన్నుల పండువగా నిర్వహించిన ఈ కళ్యాణోత్సవానికి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పంచలోహ విగ్రహ దాతలు, అన్నదాత కు అమ్మవారి విగ్రహాన్ని బహుకరించి శాలువా పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శక్తిపీఠం ట్రస్ట్ సభ్యులు దోమ సుధాకర్, యాదగిరి నారాయణరెడ్డి, రుద్ర సముద్రం రాములు,డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి, రాజశేఖర్ లింగు,బిజెపి రాష్ట్ర నాయకులు నాగు రావు నామాజీ, కాంగ్రెస్ నాయకులు సరాఫ్ నాగరాజు, కొనంజేరి హనుమంతు, కోట్ల రవీందర్ రెడ్డి ,లిఖి రఘుబాబు ,మాధవరెడ్డి, సదాశివరెడ్డిలతో పాటు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ సివిల్ మెకానిక్ డిప్లమాలకు ప్రవేశ పరీక్షల దరఖాస్తుల ఆహ్వానం...

కోరుట్ల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు ఇంజనీరింగ్ సివిల్ మెకానిక్ డిప్లమాలకు ప్రవేశ పరీక్షల దరఖాస్తు చేసుకొనుటకు తేదీ 22 4 2024 న గడువు ముగుస్తుండటంతో విద్యార్థులు గడువులోగా దరఖాస్తులు చేసుకోగలరు ఇట్టి ప్రవేశ పరీక్ష రాయుటకు కోరుట్ల జగిత్యాల పట్టణాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడమైనది కావున ఆసక్తిగల పదవ తరగతి విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరుట్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం రామప్రసాద్ తెలియజేస్తున్నారు

## పలు వివాహా వేడుకల్లో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్



పాలేరు ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి): పడమటి తండా గ్రామానికి చెందిన రమేష్ వివాహానికి వెళ్లిన తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ నూతన వధువరులను ఆశీర్వదించారు . తధానంతరం తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన షేక్.బషీర్ కుమార్తె వివాహానికి వెళ్లి నూతన వధూవరుల ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు. షేక్. ఖాదర్. షేక్. ఇస్మాయిల్. తదితరులు ఉన్నారు

## బిజెపి మండల అధ్యక్షుల సన్నహా క సమావేశాన్ని నిర్వహించిన గంటా రవికుమార్



నర్సంపేట, (వుదయం ప్రతినిధి), ఏప్రిల్ 18: రాబోవు ఎన్నికల భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ నర్సంపేట నియోజకవర్గంలో మండల అధ్యక్షుల సన్నాహక సమావేశం ను జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. వారు మాట్లాడుతూ పార్టీని సంస్థగా బలోపేతం చేస్తూ రాబోవు ఎలక్షన్లలో నర్సంపేట నియోజకవర్గం నుండి అత్యధిక స్థాయిలో మెజార్టీ తో విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ పార్లమెంటు ప్రభారి నూకల వెంకట నారాయణ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి, కో కన్వీనర్ రామచంద్ర రెడ్డి, డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి, నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం

**- ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి**





వెల్దండ ఏప్రిల్ 18 ( వుద యం ప్రతినిధి) గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కోసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు గురువారం మండల కేంద్రంలో రిక్రియేషన్ క్లబ్ కల్వకుర్తి లోని వెంకటరమణ ఆస్పత్రి ఆధ్వర్యంలో డాక్టర్ వీరమల్ల శరత్ ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, క్లబ్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కార్యదర్శి అంజనేయులు, సంజీవ కుమార్, పర్వత్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు శిబిరానికి విచ్చేసిన 250 మంది పేద ప్రజలకు డాక్టర్ వీరమల్ల శరత్, విరమణ రంజిత్ మరియు హైదరాబాద్ యశోద ఆసుపత్రి డాక్టర్లచే ఉచిత వైద్య పరీక్షలు (ఈ సీ జీ , గుండె పరీక్షలు, బీపీ షుగర్, ఫిజియోథెరపీ, కళ్ళు, బోన్స్ తో పాటు ఇతర వ్యాధులకు) నిర్వహించి మందుల పంపిణీ చేశారు

**ఘనంగా డాక్టర్ వీరమల్ల శరత్ జన్మదిన వేడుకలు**

మండల కేంద్రంలోని రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో వెంకటరమణ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వీరమల్ల రమణ శరత్ జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సీఎం సోదరులు కృష్ణారెడ్డి లు డాక్టర్ శరత్ చేత కేక్ కట్ చేయించి తినిపించి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై రవి, నాయకులు రామచంద్రారెడ్డి, పర్వత్ రెడ్డి, మోతిలాల్ నాయక్, శశిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర శీను ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, నారాయణ నాయక్, శ్రీను యాదవ్, తోపాటు యశోద ఆసుపత్రి వైద్యులు ధర్మ తేజ, సంతోషిని, నితిన్, మానస, ఉమాదేవి, మార్కెట్ మేనేజర్ అవినాష్, ఫిజియోథెరపీ నాగరాజు, తోపాటు పలువురు పాల్గొన్నారు

## నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి...

**- అదనపు కలెక్టర్ పి రాంబాబు**



జగిత్యాల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు గురువారం బీమారం మేడిపల్లి మండలాల్లోని భీమారం లింగంపేట మేడిపల్లి కొండాపూర్ గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల వరినీ కొనుగోలు చేయాలని కేంద్రం ఇంఛార్జి లను ఆదేశించారు కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను అదనపై కలెక్టర్ పరిశీలించారు కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు కేంద్రంలోని వారికి ఓఆర్ఏస్ పాకెట్స్ లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అదన కలెక్టర్ పి రాంబాబు తో పాటు ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## శక్తి వందన్ అభ్యన్ కార్యక్రమం...



జగిత్యాల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) శక్తి వందన్ అభ్యన్ కార్యక్రమంలో భాగంగా బీర్పూర్ మండల్ నర్సింహులపల్లి బీర్పూర్ తుంగూరు గ్రామంలో స్థానిక మహిళలతో కలిసి నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాలను గురించి వివరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి ఈసందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఉజ్వల గ్యాస్ కనెక్షన్ కిసాన్ సమ్మన్ యోజన ఆయుష్మాన్ భారత్ వంటి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా అనేకమంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారు స్ట్రీట్ వెల్డింగ్ లోన్స్ మద్రాస్ లోన్స్ పియంఈజిపి వంటి లోన్స్ ద్వారా లబ్ధి పొందుతున్నారు నిజామాబాద్ కి పసుపు బోర్డును తీసుకువచ్చి పసుపు రైతుల కష్టాలను తీర్చిన ఘనత ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ దేనని అదే విధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధర్మపురి అరవింద్ ని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు ఈకార్యక్రమంలో బీర్పూర్ మండల్ జడ్పిటిసి పాత పద్మ రమేష్ బీర్పూర్ మండల బిజెపి అధ్యక్షులు ఆడెపు నర్సయ్య తాజా మాజీ సర్పంచ్ గర్శకుర్తి శిల్పా రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల మార్కండేయ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బసవరాజుల సంతోష్ బోరే నగేష్ ఉయ్యాల స్వామి ఆడెపు వెంకటేష్ ఆడెపు వినయ్ సుద్దాల రమేష్ మెరుగు గంగాధర్ పెడాల గంగన్న ప్రతాప్ మల్లేశం భూపతి నర్సింగ్ బాణావతి రవీందర్ జగన్ మండల పదాధికారులు బూత్ అధ్యక్షులు స్థానిక నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ పమిడి పడగరాజు,సడలమ్మా జాతర గోడ పత్రిక ఆవిష్కరణ



కొత్తగూడ ఏప్రిల్ 18(వుదయం ప్రతినిది):మండలం లోని వేలుబెల్లి గ్రామం లో రాయి బండాని గోత్రం కు సంబంధించిన ధనసరి, ఊకె, ఒకిడి, ఆగబోయిన, భూపతి, ఐలబోయిన, దుగ్గరాపు, బత్తుల, కోలా, రేట, జబ్బ ఎగ్గి,ఎదుళ్లపల్లి పొంబోయిన ఇంటి పేరు గల 5గట్టు బండాని రాజులు ఈ యొక్క జాతరను మూడు రోజుల పాటు ఆదివాసీ సంస్కృతి,సాంప్రదాయం తో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది ఇట్టి జాతర ను ఈ నెల 24,25,26 బుధ గురు శు క్రవారం రోజులలో పండగ ఉత్సవం ను ఇట్టి పండగ సందర్భంగా పమిడి పడగ రాజు,సడలమ్మ జాతర కు సంబంధించిన పూర్వ చరిత్ర ను తెలియచేయుటకు శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ ఆరకాలయాజీ %డ%ఇండిజన్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ గారు బుగ్గ కోటేశ్వర్ రావు,మైపతి అరుణ్ కుమార్,తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు 26వ తేదీన ఉదయం 11గంటలకు తెలియచేస్తారు ఇట్టి జాతర విజయవంతం కోసం బండాని కుటుంబ సభ్యులు ఆడపడుచులు అల్లుళ్ళు హాజరై తర్లీ రావాలని తలపతులు ధనసరి సారయ్య,మంకిడి లక్ష్మీ పతి,ఆగబోయిన రవి,మంకిడి సతీష్ ఐలబోయిన లక్ష్మయ్య,వడ్డే దారం సమ్మయ్య,ధనసరి వెంకీటేష్,ఐలబోయిన రమేష్ మనోజు ,సురేష్,రాకేష్,మోకాళ్ళ జనార్ధన్ లు పాల్గొన్నారు.

## హిందూ ధర్మాన్ని కాపాడుదాం జనవరి 22 మరచిపోలేని రోజు.

**- శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామి జి.**



నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 18: నర్సంపేట పట్టణం యందు గురువారం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం నందు ఆలయ కమిటీ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాదవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి మాలధరణ కార్యక్రమం ఏర్పాటులో అఖిలభారత పీఠాధిపతి శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ విజయవాడ పీఠం నుండి ముఖ్యఅతిథిగా పాల్గొని 68 మంది ఆంజనేయ స్వామి భక్తులకి మాల ధరణ చేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ మాట్లాడుతూ అఖిలభారత పీఠాధిపతి శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ విజయవాడ పీఠం నుండి మరియు తాడోవంద్ ఆశ్రమమునకు చవరస్తలో 108 బిట్ల ఆంజనేయతో ఒక పీఠం ఏర్పరచుకొని ఈ యొక్క తెలంగాణను హనుమత్ వైభవాని హనుమత్ చాలీసాను, హనుమ అనుగ్రహాన్ని పరింపజేస్తూ సామాన్యులను అందరికీ మాలదరణ చేస్తూ కులమత బేధాలు లేకుండా అంతా ఏకీకృతం చేసుకుంటే ఆదిశంకర తత్వంలో అంతా ఒకటే అనేక భావన తోటి ఒక మంత్రం చేసి శ్రీరామ జయరామనే మహామంత్రం ఓం శ్రీ రామదూత ఆయన మహామంత్రం గురించి ఉ పయోగించి అందరిని ఏకం చేస్తున్న మహానుభావుడు దుర్గాప్రసాద్ స్వామీజీ అని అన్నారు.

శ్రీ శ్రీ దుర్గ ప్రసాద్ స్వామీజీ మాట్లాడుతూ భారతదేశం హిందూ మతానికి ధర్మానికి సూచన. జనవరి 22 2024 హిందువులందరూ మరచిపోలోని లీకించబడిన రోజు. సనాతన ధర్మాన్ని సూచిస్తూ గత 500 సంవత్సరాల క్రితం కూల్చివేయవడిన శ్రీ రాముల వారి దేవాలయం తిరిగి నిర్మించలేని పరిస్థితులలో చరిత్రను తిరగరాస్తు మన హిందూ ధర్మం చే అయోధ్యలో రామనిలయం నిర్మించబడడం ముందు ముందు భావితరాల భవిష్యత్తుకు గొప్ప చరిత్రను అందించిన రోజు. ప్రతి ఒక్కరూ మనము మన పక్క వారు మన గ్రామము మన దేవాలయాలు మన భారతదేశం అంటూ ధర్మ బాటలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శింగిరికొండ మాదవశంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, భూపతి లక్ష్మీనారాయణ, శింగిరికొండ వేణుగోపాల్ గుప్తా, బండారుపల్లి చెంచారావు, ఆకుల ప్రభాకర్, మల్యాల రాజు, ఆలయ అర్చకులు దేవిష్ మీశ్రా బృందం, దేవాలయ కమిటీ మరియు గుమస్తా దేశిరాము సర్వేషం, ఏం మొగులయ్య, పిఆర్వో యన్ కొమురయ్య ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని మోసం చేసిన బిజెపిని ఓడిద్దాం



ధర్మసాగం, (వుదయం ప్రతినిధి), ఏప్రిల్ 18: ఈరోజు దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టే పద్మయ్య మాట్లాడుతూ, వంద రోజుల్లో ఏబిసిడి వర్గీకరణ చేస్తామన్న బిజెపి ప్రభుత్వం మాదిగలను మోసం చేశారని మరో మారు పార్లమెంట్ ఎన్నికల పేరా మాదిగలు మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నారని వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను మాదిగ ఉప కులాలు భారీ మెజార్టీతో గెలిపించాలని, తెలంగాణ మాదిగ కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ కొట్టే పద్మయ్య అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో గురువారం టి ఎం హెచ్ డి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు ఆదేశాలనుసారం టి ఎం హెచ్ డి హనుమకొండ జిల్లా అధ్యక్షులు గన్నారపు సంగీత్ అధ్యక్షతన%శ్రీ% విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా డిఎంహెచ్ డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టే పద్మయ్య మాట్లాడుతూ ,నరేంద్ర మోడీ ఏ బి సి డి వర్గీకరణ 100 రోజుల్లో చేస్తామని మాదిగలకు హామీ ఇచ్చి వర్గీకరణ చేయకుండా మాదిగల మోసం చేయడం జరిగిందని, మందకృష్ణ మాదిగ బిజెపి ప్రభుత్వం తో మంట కాగుతూ, మాదిగల అస్తిత్వాన్ని తాకట్టు పెడుతున్నారని అన్నారు. మతతత్వ బిజెపి హిందూ మతం పేరుతో మాదిగ దళిత ఉపకులాలపై వివిధ వర్గాలపై అనేక దాడులు చేయడం జరుగుతుందని అన్నారు .మరో మారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వస్తే భారత రాజ్యాంగం ప్రమాదంలో పడే అవకాశం ఉందని, అన్నారు. బిజెపి ప్రభుత్వం మాదిగ మాదిగ ఉప ఉప కులాలు బిజెపి అనుసరిస్తున్న విధానాలపై మాదిగలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు . తెలంగాణ మాది హక్కుల దండోరా రాష్ట్రవ్యాప్తంగా మాదిగ ఉపకులాలపై జరుగుతున్న అన్యాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పోరాటాల కొనసాగిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారంగా దళితులకు 12 లక్షలు డా. బి.ఆర్. అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి ఇవ్వాలని. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు 2 పార్లమెంటు స్థానాలు కల్పించి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వము మాదిగ మరియు ఉపకులాలకు 4 మంత్రిపదవులను కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వము మాదిగ జనాభా నిష్పత్తి ప్రకారంగా నామినేటెడ్ పదవులను కేటాయించాలని, డిమాండ్ చేస్తున్నాం. ఎస్సీ వర్గీకరణ కోసం మరియు ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల హక్కుల కోసం గత 30 సంవత్సరాలుగా అనేక రకమైన పోరాటాలు చేసి జైలుపాలైన మాదిగ ఉద్యమకారులను గుర్తించి ప్రతి ఉద్యమకారునికి 250 గజాల స్థలాన్ని ఈ ప్రభుత్వము కేటాయించాలని 2009 విద్య హక్కు చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని, తెలంగాణ మాదిగ కుల దండోరా డిమాండ్ చేస్తున్నాం . ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి బుద్ధి చెప్పి కడియం కావ్యాను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కాగిత ప్రసాద్. రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇల్లందుల సమ్మయ్య రాష్ట్ర కార్యదర్శి ధూపాటి నరేందర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కొట్టే శ్రవణ్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్

**- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్**

**- భాజపా పార్టీ శ్రేణులతో సర్దార్ పటేల్ స్టేడియం నుండి భారీ ర్యాలీ**

**- జిల్లా నలుమూలల నుండి తరలివచ్చి విజయవంతం చేయాలని బీజేపీ నేతల పిలుపు**



ఖమ్మం ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ ను పురస్కరించుకుని శుక్రవారం నాడు (ఏప్రిల్ 19న) ఖమ్మం పట్టణానికి వస్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ర్యాలీకి అధిక సంఖ్య లో హాజరై జయప్రదం చేయాలని పార్టీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోడీని మూడో సారి ప్రధానిగా చేయాలని ఉవ్విళ్ళూరుతున్న ప్రజల ఆకాంక్షకు తగినట్లు ర్యాలీ కోసం భారీ ఏర్పాటుచేసినట్టు పార్టీ అభ్యర్థి వినోద్ రావు ఖమ్మంలో తన క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఉదయం నామినేషన్ ప్రక్రియ ఉ ంటుందని, సాయంత్రం 2.30 నుంచి జరిగే ర్యాలీలో పాల్గొందుకు రాజ్ నాథ్ ప్రత్యేక ఛాపర్ లో ఖమ్మం వస్తున్నారని తెలిపారు. సర్దార్ పటేల్ స్టేడియం దగ్గర ప్రారంభమయ్యే ర్యాలీ టూ టౌన్ పోలీస్ స్టేషన్, జడ్ పీ సెంటర్, మయూరి సెంటర్ మీదుగా పెవిలియన్ గ్రౌండ్ కు చేరుకుంటుందని చెప్పారు. ఇందుకోసం రెండు వేల మందితో కళాబృందాలు పాల్గొంటాయని చెప్పారు. జడ్ పీ సెంటర్, మయూరి సెంటర్ లలో రాజ్ నాథ్ సింగ్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని వెల్లడించారు. రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల బీజేపీ కో-ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్చార్ మార్తినేని ధర్మారావు, పార్లమెంట్ ప్రభారీ శ్రీకాంత్, కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ , భద్రాద్రి-కొత్తగూడెం అధ్యక్షులు రంగా కిరణ్ తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో నిన్నటి వరకూ తన పర్యటనలు పూర్తయ్యాయని, ప్రజలు బీజేపీకి విస్పష్టంగా నీరాజనం పలుకుతున్నారని వినోద్ రావు చెప్పారు. గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం నరేంద్ర మోడీ మాత్రమే అధినేతగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఆయన ప్రధానమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పెరిగిన దేశ ప్రతిష్ట, అయిదు వందల సంవత్సరాలనుండి పరిష్కారం కానీ అయోధ్య రామమందిరం నిర్మాణం, ఇతర అన్ని విషయాలను ప్రజలందరూ పరిగణనలోకి తీసుకుని ఒక నిచ్చితాభిప్రాయానికి వచ్చారని అయన తెలిపారు. దేశం రామ రాజ్యంగా ఉండాలన్న , అభివృద్ధిలో ఇంకా ముందుకు సాగాలన్న రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ సారధ్యంలోని బీజేపీ కి ఓటు వేయాలని ఖమ్మం ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు.

ఈ సారి ఖమ్మంలో కమల వికాసం ఖాయమని ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ చెప్పారు. విద్యావంతుడు, స్వచ్ఛమైన చరిత్ర గలిగిన వినోద్ రావు ప్రజాదరణ రోజురోజుకూ పెరిగిందని అన్నారు. రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ- కాంగ్రెస్ కు ఓటువేస్తే వృధా అవుతుందని చెప్పారు. పదేళ్ల పాలనలో బీ ఆర్ ఎస్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తే, ఇచ్చిన హామీలు తప్పి ప్రజలను కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసిందని అయన అన్నారు. ఈ పత్రిక సమావేశంలో పట్టణ నాలుగో డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, వీరెల్లి లక్ష్మయ్య, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, శ్యామ్ రాథోడ్, చావా కిరణ్, బోళ్ల బిక్షపతి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపిలోకి బీఆర్ఎస్ కాంగ్రెస్ నేతలు...

**-పార్టీ కండువా కాపీ పార్టీలోకి ఆహ్వానించిన ధర్మపురి అరవింద్**



జగిత్యాల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలో పోచమ్మ వాడకు చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ కాంగ్రెస్ కి చెందిన ఓడ్నాల మహేష్ ఓడ్నాల రమేష్ గైని రాజశేఖర్ జంబర్తి రవికుమార్ కొక్కు రాములు గంగం సుభాష్ పుప్పాల రంజిత్ తో పాటు తదితరులు నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నిజామాబాద్ పార్లమెంటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు జగిత్యాల పట్టణ బిజెపి అధ్యక్షులు రంగు గోపాల్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్ బోగ ప్రవీణ్ కాశెట్టి తిరుపతి ఆకుపత్తిని మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## నిప్పుల కొలిమిలా సింగరేణి ప్రాంతం



రామకృష్ణాపూర్, (వుదయం ప్రతినిధి), ఏప్రిల్ 18: రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తుంది. ముఖ్యంగా సింగరేణి బొగ్గు గని ప్రాంతం భానుడి భగభగలతో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు గా నమోదు అవుతున్నాయి. మధ్యాహ్నం నుండి తీవ్రమైన వడగాడుపులతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. భానుడి ప్రతాపంతో ప్రజలు బయటకు రాని పరిస్థితులు నెలకొన్నాయి. ఎండ తీవ్రతతో ప్రజలెవరో బయటకు రావద్దని డాక్టర్లు ప్రజలకు సూచనలు చేస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు ప్రజలు ఇంటి వద్దనే ఉండాలని, వీలైనంతవరకు నీరు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి అని ప్రజలకు తగు సూచనలు డాక్టర్లు చేస్తున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తరలిరండి




జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి): మంథని నియోజకవర్గం లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్దపల్లి కి భారీ సంఖ్యలో తరలిరావాలని పెద్దపెల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పిలుపునిస్తూ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు నేడు ఉదయం 09-30 గంటలకు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ నామినేషన్ సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్ షో కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా భీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పాల్గొంటారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కొరరు.

## పేదింటి అమ్మాయి పెళ్లి కి 10000 ఆర్థిక సాయం

**- బిజెపి తాలూకా ఇన్చార్జి ఎ న్నం శేఖర్ రెడ్డి**

వెల్దండ, ఏప్రిల్ 18, (వుదయం ప్రతినిధి): పేదింటి అమ్మాయి పెళ్లికి పెద్ద మనసుతో నేనున్నానని భరోసా కల్పించారు భాజపా ఇంకా ఇన్చార్జ్ ఏన్నం శేఖర్ రెడ్డి మండల కేంద్రానికి చెందిన పేద కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో ఆందోళన చెందుతున్నందున అంకెల వరలక్ష్మి వివాహ కోసం బిజెపి కల్వకుర్తి తాలూకా ఇంచార్జ్ యెన్న శేఖర్ రెడ్డి గురువారం అమ్మాయి కుటుంబ సభ్యులకు 10,000 ఆర్థిక సాయం చేశారు ఆయనతోపాటు బిజెపి మండల అధ్యక్షులు కురుమిద్ద యాదగిరి 2000 ఆర్థిక సాయం అందజేశారు దీంతో కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు కొట్ర మాజీ సర్పంచ్ బాలస్వామి గుద్దేటి రామస్వామి కొప్పు గెల్వాయ పెద్దయ్య అంకిల మహేష్ దాసరి బద్రి లింగం గుద్దేటి రాహుల్ ఉన్నారు

## సీఎం సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ములుగు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్

**- రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ధనసరి సూర్యం**





ములుగు, (వుదయం ప్రతినిధి), ఏప్రిల్ 18: రేపు మహబూబాద్ నియోజకవర్గ కేంద్రంలో మహబూబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ నామినేషన్ కార్యక్రమానికి విచ్చేస్తున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాక సందర్భంగా ములుగు నియోజకవర్గ పరిధిలో నుంచి ముఖ్య కార్యకర్తలు, నాయకులు భారీగా కదిలి రావాలని ఈ రోజు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) అదేశాలతో ములుగు ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ మహబూబాబాద్ పార్లమెంట్ యూత్ ఇంచార్జి దనసరి సూర్య, పాల్గొన్నారు.

**సమావేశ ముఖ్య ఉద్దేశ్యం :**

**- ముఖ్యమంత్రి సభకు ముఖ్యులు సమాయత్తం కావాలి**

**- సుదూర ప్రాంతాల నుంచి భారీ జన సమీకరణ అవసరం లేదు.**

**- ములుగు జిల్లా నుంచి అనుకుని ఉన్న కొత్తగూడా, గూడూరు,మల్లంపల్లి, ములుగు మండలాల నుంచి పెద్ద మొత్తంలో కదిలిరావలని కోరారు.**

ఈ నెలలో ములుగు నియోజకవర్గ పరిధిలో దాదాపు 4000మంది కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించుకుందాం.

పార్లమెంట్ ఎన్నికలకు క్లస్టర్ వైస్ గా కో ఆర్డినెటర్లను నియమించుకుందాం.ములుగు సభ ద్వారా ములుగు నియోజకవర్గం నుంచి పార్లమెంట్ ఎన్నికలకు శంఖారావం పురిద్దాం. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు రవి చందర్ ,ఓబీసీ పార్లమెంట్ ఇంచార్జి వంగ రవి యాదవ్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్,పట్టన అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి ,మండల అధ్యక్షుడు చాంద్ పాషా మరియు ములుగు మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు,ముఖ్య నాయకులు,యువజన నాయకులు పాల్గొన్నారు.....

## ఉపాధి కల్పించని ఇసుక క్వారీతో ప్రజలకు లాభం ఏంటి.?







జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి): మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పలు ఇసుక క్వారీ లకు అనుమతులిచ్చింది ఈ నేపథ్యంలో క్వారీలు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి క్వారీలను నిర్వహించేనా అంటూ వివిధ రకాల ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఈ నేపథ్యంలో మండలంలోని పెద్దంపేట క్వారీ దక్కించుకున్న కాంట్రాక్టర్ గత కొన్ని రోజుల నుండి గోదావరిలోని ఇసుక ను యంత్రాల సహాయంతో ఒడ్డున డంపింగ్ చేసుకుంటున్నట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.ఇసుక క్వారీల ఏర్పాటుతో కొద్ది రోజులు ఉపాధి దొరుకుతుందని ఆశపడ్డ గ్రామ ప్రజలకు నిరాశే మిగిలింది.దీంతో ఉపాధి కల్పించని ఇసుక క్వారీతో ప్రజలకు ఏం లాభం అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇసుక క్వారీ పనులు ప్రారంభమైన సమయంలో గ్రామస్తులంతా కలిసి ఇసుక క్వారీలో స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని క్వారీ నిర్వాహకులను కోరినట్లు తెలిసింది దానితో ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించి మ్యానువల్ పద్ధతిలో ఇసుక డంపిగ్ చేస్తే ఆలస్యం అవుతుందని యంత్రాలతో తోడడంతో తొందరగా డంపింగ్ చేయవచ్చని క్వారీలో పని కల్పించడం కుదరదని క్వారీ నిర్వాహకుడు గ్రామ ప్రజలకు సమాధానమిచ్చినట్లు సమాచారం ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం అటవీ గ్రామాల ప్రజలకు కొంతవరకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గోదారి తీర ప్రాంతంలో ఇసుక క్వారీలను ఏర్పాటు చేసిందని మ్యానువల్ పద్ధతిలో క్వారీల నిర్వహణ జరగకుంటే ఇసుక క్వారీల ఏర్పాటులో సహకరిస్తున్న ప్రజలకు ఏం లాభం జరుగుతుందని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం క్వారీలు ఏర్పాటు చేస్తుంది కాంట్రాక్టర్ల లాభం కోసమేనా అంటూ గ్రామ ప్రజల్లో వివిధ రకాల అభిప్రాయాలు తలెత్తుతున్నాయి. గ్రామంలో ఓటర్ జాబితా ప్రకారం 400 మంది ఉన్నారని కూలి పని చేసుకొని జీవణం కొనసాగించే గ్రామ ప్రజలకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించి గ్రామం నుండి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా అధికారులు ఇసుక క్వారీలో ఉపాధి అవకాశాలు కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారికి వుదయం ప్రతినిధి వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

## బిఆర్ఎస్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సనహాలు

(వుదయం ప్రతినిధి), ఏప్రిల్ 18: మారుమూల మండలమైన లింగాల మండల కేంద్రంలో ఓ బి ఆర్ ఎస్ బడా నాయకుడు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నట్లు అక్కడక్కడ చర్చలు వినిపిస్తున్నాయి. ఆ నాయకుడు ఎవరు ఎందుకు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారు . వారు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే మేము కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తామని కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులలో వినికిడి వినిపిస్తుంది. ఇట్టి విషయంపై నేడు లేదా రేపు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు భారీగా చర్చలు వినిపిస్తున్నాయి. మరికొందరు బీఆర్ఎస్ నేతలు ఎంపీ రాములు సమక్షంలో చేరుతున్నట్లు చర్చలు విడిపిస్తునాయి. ఏది అధికారంలో ఉంటే దానికి మొగ్గు చూపడం ఎంతవరకు సమస్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులలో వినికిడి వినిపిస్తుంది. ఇదేవి కర్మ అంటు కొందరు కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎంతో ఆహార్లిస్తుల రాత్రి పగలు పని చేసినప్పటికీ కూడా కాంగ్రెస్ కార్యకర్తల గుర్తించకుండా

**బీఆర్ఎస్ బడా నాయకుల గుర్తించడం**

ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. శాసనసభ ఎన్నికల్లో పార్టీ డబ్బులు ఇవ్వకుండా ఉన్న ప్పటికి కూడా తన సొంత డబ్బులతో ఖర్చు చేసి కాంగ్రెస్ పార్టీకి గెలిపించుకోవడం జరిగిందని . ఒకసారి ఆలోచించి కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని పనిచేసినటువంటి వారికి ఫలితం దక్కకుండా ఇతర పార్టీల వారికి దక్కడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు కోరుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే కాంగ్రెస్ పార్టీ నుంచి దూరమయ్యేందుకు కాంగ్రెస్ శ్రేణులు అక్కడక్కడ చర్చించుకుంటున్నారు.

ఇప్పటికైనా అచ్చంపేట శాసనసభ్యులు ఇట్టి విషయాన్ని గమనించి నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీ లో చేర్చుకుంటే బాగుంటుందనీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అక్కడక్కడ చర్చలు వినిపిస్తున్నాయి.

## కాంగ్రెస్ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలి...

**- కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ 125 డివిజన్ మెట్రో ఫంక్షన్ హాల్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ అన్ని డివిజన్ల మైనారిటీ నాయకులతో సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మే నెలలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, అన్ని డివిజన్ల మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కోర్ డిసిప్లిన్ ఇంజనీర్లు దేశం యొక్క దశను మార్చగలరు



చంద్రగిరి, (వుదయం ప్రతినిధి), ఏప్రిల్ 18: శ్రీసాయినాథ్ నగర్ లోని మోహన్ బాబు యూనివర్సిటీ (ఎంబీయూ)లో గురువారం సస్టైనబుల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమేషన్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, అండ్ రోబోటిక్ టెక్నాలజీస్ (ఎస్ ఎంఏఆర్ టి )థీమ్ తో మెకానికల్ ఇంజనీరింగ్ పై %×%వ అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశంలోని పలు యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు హాజరయ్యారు. ముందుగా వక్తలు సావనీర్ పుస్తకాన్ని అవిష్కరించారు. "ఇంపార్టెన్స్ అఫ్ కోర్ ఇంజనీరింగ్ ఇన్ నేషన్స్ డెవలప్మెంట్" పై పలువురు ప్రసంగించారు. చెన్నైలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ నుండి డాక్టర్ జి. వెంకటరత్నం, బెంగళూరులోని డిఆర్డిఓలోని రీసెర్చ్ ఎస్టాబ్లిష్మెంట్ నుండి డాక్టర్ వి. డిల్లిబాబు, సైంటిస్ట్-ఎఫ్, ఇందిరా గాంధీ సెంటర్ నుండి సైంటిఫిక్ ఆఫీసర్-ఎఫ్ డాక్టర్. ఎన్.ఎల్.పార్థసారథి ఆటోమిక్ రీసెర్చ్, కల్పకం, డి. దామోదర్ నాయుడు, సిఈఓ, రావండ్స్ ప్లాస్టెక్ నుండి, మరియు మిస్టర్ . వికాస్ సింగ్, మోహన్ బాబు యూనివర్సిటీ చీఫ్ గ్రోత్ అండ్ స్ట్రాటజీ ఆఫీసర్, డా . ఆర్ . సత్య మెహెర్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం తో పాటు యూనివర్సిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, డీన్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డా అవిరేణి శ్రీనివాసులు, డీన్ ఫండ్డ్ రీసెర్చ్ డా, ఈశ్వర్ సుంకర, డీన్ స్కూల్ అఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ . బి .ఎం . సతీష్, డిపార్ట్మెంట్ హెడ్ డా. ఆర్ . సత్య మెహెర్తో సహా యూనివర్సిటీ కీలక అధికారులు , డీన్లు, మరియు విభాగాధిపతులు కూడా పాల్గొన్నారు. మొదటి రోజు టైమ్స్ ఆఫ్ ఇండియాలోని సీనియర్ జర్నలిస్ట్, రచయిత్రి, స్పీకర్ శ్రీమతి దిపాల్ గాలా మోడరేట్ చేసిన "ఇంపార్టెన్స్ ఆఫ్ కోర్ ఇంజినీరింగ్ ఇన్ నేషన్స్ డెవలప్మెంట్" అనే అంశంపై కీలకమైన ప్యానెల్ చర్చ జరిగింది. మెకానికల్ ఇంజనీరింగ్పై అంతర్జాతీయ సమావేశం సస్టైనబుల్ మ్యానుఫ్యాక్చరింగ్, రోబోటిక్స్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ మరియు ఆటోమేషన్ను అభివృద్ధి చేయడానికి కీలకమైన వేదికను అందించింది, అయితే ప్యానెల్ చర్చలు ప్రముఖ ఆవిష్కరణలు మరియు తిరుగులేని పురోగతిని నడపడంలో కోర్ ఇంజనీరింగ్ విభాగాల యొక్క కీలక పాత్రను నొక్కిచెప్పాయి. ఈ కార్యక్రమాన్ని డా .మణికందన్ నటరాజన్ మరియు డా . తేజశ్రీ సమన్వయం చేసారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి): మృతురాలి కుటుంబానికి మాదేవపూర్ మండల యాదవ సంఘం నాయకులు గురువారం ఆర్థిక సాయం అందించారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం రాపల్లికోట గ్రామానికి చెందిన కాట్రేవుల రాజక్క దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆర్థిక సహాయంగా 5000/- రూపాయలు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థులపై దాడులకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి




జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శీటీలో విద్యార్థులపై ఎబివిపి గుండాలు దాడికి పాల్పడ్డారు అని. సుమారు 100 మంది మతోన్మాద మూకలు విద్యార్థులపై దాడి చేశారని వారిని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు డిమాండ్ చేస్తూ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు గత రెండు రోజుల క్రితం విద్యార్థిపై దాడి చేసిన ఎబివిపి చేయలేదని అబద్దాలు ప్రచారం చేసిందని. ఎబివిపి అబద్ధాలను ఎస్ఎఫ్ఐ సాక్ష్యాలతో సహా నిరూపించింది, కావాలనే దివ్యాంగ విద్యార్థిపై దాడి చేసిందని నిరుపించడంతో విద్యార్థులలో స్థానం కోల్పోయిన ఎబివిపి మళ్ళీ దాడికి ప్లాన్ చేసి అర్ధరాత్రి హస్టల్స్ దూరి దాడికి పాల్పడిందని ఆరోపించారు.

దాడి చేయకుండా అడ్డుకున్న యూనియన్ అధ్యక్షుడు అతీక్, ఎస్ఎఫ్ఐ యూనిట్ కార్యదర్శి కృపాజార్జ్ మరియు మరో 20 మంది విద్యార్థులపై దారుణంగా భౌతిక దాడికి పాల్పడ్డారు.అని తెలిపారు వారికి వారే గాయాలు చేసుకోని ఎస్ఎఫ్ఐ తమపై దాడి చేసిందని అబద్ధాలు ప్రచారం చేస్తుందని ఆరోపించారు హెచ్.సి.యు. క్యాంపస్ లో వరుసగా విద్యార్థుల నుండి తిరస్కరణ గురైతున్న ఎబివిపి ఎస్ఎఫ్ఐ పై దాడులు చేసి బెదిరింపులకు గురి చేస్తుందని తెలిపారు ఈ దాడిని విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు,ఖండించాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ కోరుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నూరు రాజు జిల్లా కమిటీ సభ్యులు విష్ణు తదితరులు పాల్గొన్నారు

# 100 కోట్ల పార్కు స్థలలను కాజేసిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధి...

**– బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్**





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18, (వుదయం ప్రతినిధి): దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో మల్లంపేట నందు కెవిఆర్ లేఔట్ లో (ప్రణీత్ కాలని) దాదాపు పది పార్కులు ఆక్రమణ, అక్రమ నిర్మాణాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎమ్మెల్సీ తమ్ముడు కృష్ణ అతని అనుచరుడు నరేష్ అనే వ్యక్తులు వెంచర్ వేసిన ఏవి రామరాజు సంతకం ఫోర్జరీ చేయడం, నకిలీ వ్యక్తితో పార్కు స్థలాల రిజిస్ట్రేషన్ చేసి అమ్మడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్ ఎం సి బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడు తూసర్వే నెంబర్ లతో మల్లంపేట్ ఏ వి అర్ లేఔట్ 265463 స్క్వేర్ .యార్డ్స్ (54 ఎకరాల్లో) వెంచర్ వేయడం జరిగింది. ఈ వెంచర్ లో 14 పార్కులు చూపిస్తూ అనుమతులు తీసుకోవడం జరిగిందని కానీ 2014 తర్వాత అవుటర్ రింగ్ రోడ్డు బఫర్ జోన్, ఏబీఆర్ కాలనీ పార్క్ ఓపెన్ స్పేస్ స్థలాన్ని స్థానిక టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తమ్ముడు వారి పార్టీ నాయకుడు నరేష్ సాయి సహకారాలతో కబ్జా చేసుకోవడం కాకుండా ఓపెన్ స్పేస్ పార్క్ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకి ఏవి రామరాజు అమ్మినట్లు, రిజిస్ట్రేషన్ చేయడానికి హైకోర్టు కూడా ఏవి రామరాజు పేరుతో సంతకం పోజర్ ఇచ్చేసి కేస్ వేయడం కాకుండా రిజిస్ట్రేషన్ చేయాలని ఉత్తర్వులు తీసుకొని రావడం, ఆ ఉత్తర్వుల ప్రకారం అసలు వెంచర్ వేసిన ఏవి రామరాజు సంతకం వేరే వ్యక్తితో ఫోర్జరీ చేయించి చేయడమే కాకుండా ఏవి రామరాజు రిజిస్ట్రేషన్ చేసిన అప్పుడు ఫోటో దిగిన వ్యక్తి కూడా ఏవి రామరాజు కాదు, ఏవి రామరాజు వెంచర్ వేసి ఆర్థికంగా దివాలా తీసి ప్రజలకు దూరంగా ఆశ్రమాల్లో దశాబ్ద కాలంగా గడుపుతుండగా భావించి స్థానిక టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తమ్ముడు వారి పార్టీ నాయకులు ఏవి రామరాజు సంతకం పోజర్ చేయడమే కాకుండా ఏపీ రామరాజు అని నకిలీ వ్యక్తిని తీసుకువచ్చి సూరారం రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో 10 పార్కు, ఓపెన్ స్పేస్ స్థలాలు దాదాపు మూడు నుంచి నాలుగు ఎకరాలు 100 కోట్ల ఆస్తి ఫోర్జరీ సంతకాలు రిజిస్ట్రేషన్ చేసి ప్రైవేట్ వ్యక్తులకు అమ్మడం కాకుండా పార్క్, ఓపెన్ స్పేస్ స్థలంలో ప్రస్తుతం అక్రమ నిర్మాణాలు కబ్జాలపై తక్షణమే మున్సిపల్ అధికారులు తుడిచి వేయడం కాకుండా తప్పుడు సంతకం ఫోర్జరీ చేయించిన అసలు ఓనర్ ఏవి రామరాజు కాకుండా నకిలీ వ్యక్తితో రిజిస్ట్రేషన్ చేసిన ఎస్ఆర్ఓ కుత్బుల్లాపూర్ జ్యోతి పై చర్యలు తీసుకోవాలని ఈ మొత్తం పార్క్ మరియు ఓపెన్ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు నిర్మించి తప్పుడు సంతకం వ్యక్తులతో రిజిస్ట్రేషన్ చేసి 100 కోట్ల ఆస్తిని వేయడానికి కుట్ర చేసి అమలు చేసిన టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధి శంబిపూర్ కృష్ణ, టిఆర్ఎస్ పార్టీ నాయకుడు నరేష్ పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి కేసు నమోదు చేసి పార్కు స్థలాలను తక్షణమే స్వాధీనం చేసుకొని అభివృద్ధి చేసి ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు.

# భూపాలపల్లి జిల్లాపై ఐజీ రంగనాథ్ స్పెషల్ ఫోకస్



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖలో జరుగుతున్న సంఘటనలపై మల్టీ జోన్ 1 ఐజి రంగనాథ్ ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలిసింది పోలీసుల పనితీరు పై వస్తున్న ఆరోపణలు తన దృష్టికి వెళ్లిన వెంటనే తక్షణమే స్పందిస్తూ బాధ్యులపై శాఖ పరమైన చర్యలకు ఆదేశించినట్లు తెలిసింది ఇటీవల జిల్లాలోని ఓ రౌడి షీటర్ జన్మదిన వేడు కలు రాణాలో జరుపగా వెంటనే స్పందించి సంబం ధిత ఎస్సై పై శాఖాపరమైన చర్యలు చేపట్టి ఆసిఫాబాద్ జిల్లాకి బదిలి చేశారు.తాజాగా సోమవారం మహాదేవపూర్ లో జరిగిన ఘట నపై స్పందించి సంబంధిత ఎస్సై ప్రసాద్ ను విఆర్ కు బదిలీ చేయగా , హెడ్ కానిస్టేబుల్ సోయం శ్రీనివాస్ ను సస్పెండ్ చేశారు.అదేవిధంగా స్టేషన్ పరిధిలో వున్న మరో 7గురి ఒక హెడ్ కానిస్టేబుల్ పాటు మరో ఆరుగురి సిబ్బంది పై బదిలి వేటు వేశారు. దీంతో జిల్లా లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందిలో అలజడి మొదలైంది.ఐజి తీసుకుంటున్న శాఖ పరమైన చర్యలతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన జువ్వడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన నిమ్మల శ్రీనివాస్ తండ్రి నిమ్మల సాయన్న బుధవారం రాత్రి మృతి చెందగా గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు వారి గృహానికి వెళ్లి సాయన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి శ్రీనివాస్ ను అయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ స్థానిక కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి మాజీ కౌన్సిలర్ హమీద్ బలిజ శివ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలోని నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో శశికళ



జన్నారం,ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి) మండలంలోని కొత్తపేట గ్రామంలో గల నర్సరీని ఎంపీడీవో శశికళ పరిశీలించారు.గురువారం రోజున మధ్యాహ్నం ఆమె కొత్తపేట గ్రామంలో గల నర్సరీని, చేతిపంపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీలో వేసవి దృష్ట్యా మొక్కలు ఎండిపోకుండా తగిన నీరు అందించాలని,చేతిపంపులో సక్రమంగా పనిచేస్తున్నాయా లేదాఅని పరిశీలించి చెడిపోయిన వాటికి మరమ్మతులు చేపించారు.గ్రామంలో ప్రజలకు వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రవీందర్,పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

# జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో...

**– 100 గుడుంబా నేరాల గుర్తింపు 17 మంది నిందితుల అరెస్టు....**

**– 350 లీటర్ల గుడుంబా స్వాధీనం...**



జగిత్యాల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) కేంద్ర ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినందున ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రొఫెషనల్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ శాఖ మార్చ్ 16 2024 నుండి 17 ఏప్రిల్ 2024 వరకు జగిత్యాల జిల్లాలో మొత్తం 100 గుడుంబా నేరాలను గుర్తించి ఇట్టి నేరాలకు పాల్పడిన 17 మంది ని అరెస్టు చేయడం జరిగింది గుడుంబా నేరాలలో 350 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని 21320 లీటర్ల బెల్లం ధ్వంసం చేయడం జరిగింది ఇట్టి నేరాలకు ఉపయోగించిన 7 వాహనాలను సీజ్ చేయడం జరిగింది ఐదు అనధికార మద్యం దుకాణాల కేసులు నమోదు చేసి ఇట్టి నేరాలు చేసిన ఐదు మందిని అరెస్టు చేసి 21.08 లీటర్ల లిక్కర్ 31.0 లీటర్ల బీర్లు సీజ్ చేయడం జరిగింది. ఇప్పటివరకు సీజ్ చేసిన అక్రమద్యం విలువ వాహనాల విలువ సుమారు 24 లక్షల 80, 945 రూపాయలు ఉంటుందని జిల్లా ప్రొఫెషనల్ అండ్ ఎక్సైజ్ అధికారి తెలిపారు ఇట్టి కుటుంబా తయారీ సరఫరా రవాణా గంజాయి అక్రమ మద్యం అనధికార మద్యం దుకాణాల నిర్వహణ తదితర నేరాలను నియంత్రించుటకు ఎక్సైజ్ శాఖలోని ఎన్ఫోర్స్మెంట్ టీం జిల్లా టాస్క్ ఫోర్స్ స్టేషన్ సిబ్బంది రెవెన్యూ పోలీస్ శాఖ సమన్వయంతో దాడులు జరుపబడతాయి ఎవరైనా ఇట్టి నేరాలకు పాల్పడినచో వారిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోబడునని తెలియజేస్తున్నామన్నారు ఎక్సైజ్ నేరాల ఫిర్యాదు కొరకు జిల్లా ఎక్సైజ్ కార్యాలయ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 8019108768 నాకు ఫోన్ చేసి తెలుపగలరు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ 8712658823 జిల్లా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ 8712658824 ధర్మపురి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ 8712658825 మెట్పల్లి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ 8712658826 లకు కూడా ప్రజలు తమ ఫిర్యాదు తెలుపవచ్చునని జిల్లా ప్రొఫెషనల్ అండ్ ఎక్సైజ్ అధికారి ఏ సత్యనారాయణ తెలిపారు

# కెసిఆర్ చేతులమీదుగా బి ఫాం అందుకున్న బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి



జగిత్యాల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) నిజామాబాద్ పార్లమెంటు భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా గురువారం తెలంగాణ భవన్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్ విట్టల్ రావు మాజీ ఎమ్మెల్యేలు గణేష్ గుప్తా జీవన్ రెడ్డి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆడబిడ్డ పెళ్లికి మదర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం...

**– బీరువా పరుపులు రెండు కుర్చీలు డ్రెస్సింగ్ టేబుల్ అందజేత**



కోరుట్ల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) ఒక పేదింటి ఆడబిడ్డ పెళ్లి అని మీ వంతు ఏమైనా సహాయం చేయమని అడగగానే పెద్ద మనసు చేసుకొని ముందుకు వచ్చిన పోతుగంటి శ్రీనివాస్ ఆయన మిత్రబృందం ఆర్థిక సహాయంతో పెళ్లికూతురు ఆమె తల్లికి గురువారం బీరువా పరుపులు రెండు కుర్చీలు డ్రెస్సింగ్ టేబుల్ మదర్ లవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది దీనితో పెళ్లికూతురు వారి తల్లి చాలా సంతోషం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోతుగంటి శ్రీనివాస్ వారి మిత్ర బృందానికి మదర్ లో చారిటబుల్ ట్రస్ట్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం

# అంబీర్ చెరువును పరిశీలించిన డిప్యూటీ మేయర్...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18, (వుదయం ప్రతినిధి ),హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అధికారులతో కలిసి అంబీర్ చెరువును పరిశీలించారు. చుట్టూ ప్రక్కల కాలనీల నుండి వచ్చే మురుగు నీరు అంబీర్ చెరువు లో కలవకుండా ప్రత్యేక చర్యలను తీసుకుంటామని ప్రత్యేక పైప్ లైన్ ద్వారా మురుగు నీరు మల్లింపు చర్యలను చేపట్టి చెరువు కలుషితం కాకుండా చేస్తామని, చెరువును సుందరవనంగా తీర్చిదిద్దుతామని, చెరువులో మురుగు నీరు(డ్రైనేజీ) కలవడం వలన చుట్టూ పక్కల కాలనీ వాసులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలను తీసుకుంటామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియచేసారు. అంబీర్ చెరువు అలుగును పరిశీలించి, అలుగు వద్ద చెత్త, చెదారం పెరుకుపోవడం వలన నీటి ప్రవాహం సాఫీగా సాగక, మురుగు నీటి వ్యవస్థతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అలుగు వద్ద పెరుకపోయిన చెత్త చెదారం ను వెంటనే జేసీబీ సహాయంతో అలుగు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం జరుగుతుందని, పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులకు లేకుండా చూడాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, డిప్యూటీ మేయర్ ధనరాజ్ గారు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాజీ నాయక్, కాలనీ వాసులు నవీన్ నాయుడు, బ్రహ్మం, సీతారామ రాజు, వర్మ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20 న దళిత పొలిటికల్ జేఏసీ పార్లమెంటు స్థాయి ముఖ్య నాయకుల సమావేశం



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి): ఈనెల 20 శనివారం నాడు జిల్లా కేంద్రంలో సింగిల్ విండో మీటింగ్ హాల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థాయి దళిత పొలిటికల్ జేఏసీ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహిస్తున్నట్లు దళిత పొలిటికల్ జేఏసీ చైర్మన్ జయశంకర్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సమావేశానికి వివిధ సంఘాలు హాజరుకావాలని కోరారు.

ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలో నిర్ణయం తీసుకునే విధంగా కార్యచరణ ఉంటుందని ఆయన తెలిపారు

# భూమక్క కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన గాయతి భూమక్క గురువారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు వారి ఇంటికి వెళ్లి భూమక్క మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు

ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కౌన్సిలర్ అన్వర్ చిట్యాల లక్ష్మీనారాయణ మాజీ కౌన్సిలర్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ నుంచి టీడీపీలోకి వరుసగా చేరికలు.

**– పులివర్తి నాని సమక్షంలో సైకిల్ ఎక్కుతున్న నేతలు.**



తిరుపతి జిల్లా,చంద్రగిరి, ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి): నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఇమడలేక కొందరు ఆ పార్టీని వీడుతున్నారు. గురువారం తిరుపతి రూరల్ మండలం సప్తగిరి కాలనీ పంచాయతీకి చెందిన నారాయణ, మహేంద్ర, బాలసుబ్రమణ్యం, వీరాస్వామి, మునుస్వామి, మునిరత్నం, రాజేష్, సంతోష్, నాగయ్య, లలితమ్మ, కాటయ్య, ఈశ్వరమ్మ, చెంగారెడ్డి, అమ్ములు అక్క, గంగాదేవి, లత, బాబు తదితరులు పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఏళ్ల తరబడి జెండాలు మోసిన వైసీపీలో గుర్తింపు లేదని పార్టీలో కొత్తగా చేరిన వారన్నారు. ఓటమి చెందినా గత 5 ఏళ్లుగా పులివర్తి నాని ఆయన సతీమణి పులివర్తి సుధారెడ్డి, కుమారుడు పులివర్తి వినీల్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. పులివర్తి నాని భారీ మెజార్టీ మేమంతా కృషి చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు.



బయ్యారం (వుదయం:ప్రతినిధి)ఏప్రిల్ 18: ఇల్లందు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపుకై గార్ల,బయ్యారం మండలాల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వరరావు విచ్చేశారు,మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తో పాటు ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి,బయ్యారం మండల అధ్యక్షులు ముసలయ్య,మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,భూక్య రవి,నాయిని శ్రీనివాస్ రెడ్డి,మోహన్ జి భూక్య, ప్రవీణ్ నాయక్,చాపల శ్రీనివాస్. గోపాల్ నాయక్. సాగర్లమూడి భాస్కర్. చల్ల సురేష్. వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు అందరు బలరాం నాయక్ గెలుపుకై కృషి చెయ్యాలన్నారు,ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా సక్సస్ చేసిన మూల మధుకర్ రెడ్డి నీ మంత్రి తుమ్మల అభినందిచారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థి గేడెం నగేష్ గెలుపు ఖాయం

**- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**



జన్నారం,ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి) అదిలాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి గేడెం నగేష్ గెలుపు ఖాయమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం రోజున సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ నే ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించనున్నారని పేర్కొన్నారు. ఎంపీ అభ్యర్థి గేడం నగేష్ మూడుసార్లు ఎమ్మెల్యేగా,ఒకసారి జెడ్పి చైల్డ్ పర్సన్ గా 30 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న మంచి నాయకుడని అన్నారు. నీతి నిజాయితీలతో పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకున్ని ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ల పేరుతో గారడీలు చేస్తుందని ప్రజలకు అబద్ధాలు చెప్పుతూ ప్రచారాలు నిర్వహిస్తుందని గ్యారంటీలు తప్ప మరి ఏమి లేవని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాల కాలంలో చేసిన పాపాలు ఒక్కొక్కటిగా ఇప్పుడు బయటకు వస్తున్నాయని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించగా ఎక్కడికి వెళ్లినా దేశ ప్రజలు జైశ్రీరామ్ అనే నినాదంతో పలకరిస్తూ మోడీనే మళ్లీ ప్రధానిగా చూడాలని కోరుకుంటున్నామన్నారు. ముఖ్యంగా యువకులు బిజెపిలో చేరి దేశ సరిహద్దుల్లో రక్షణకైట్క సైనికులు లాగా పని చేసి మోడీని గెలిపించాలని, బిజెపి చేసిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. మళ్లీ ప్రజలు బిజెపికే పట్టం కట్టనున్నారని ఓటరు మహాశయులు కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో ఎంపీగా గడెం నగేష్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు,మాజీ అధ్యక్షుడు గోలిచెందు,జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య,బీజేవైఎం అధ్యక్షుడు ముదుగు ప్రవీణ్, ఎస్సీ ఎస్టీ బీసీ సెల్ ఇన్చార్జులు,బూత్ ఇంచార్జి లు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ఆధునిక లైటింగ్ స్టూడియో ఆరంభం



హైదరాబాద్, ఏప్రిల్ 18, (వుదయం ప్రతినిధి): ఇంటికి శోభను చేకూర్చేది , వెలుగును నింపేది కాంతి అని బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకులాభరణం కృష్ణ మోహన్ రావు అన్నారు. ఇంటిలో ఇంటీరియల్స్ ఏర్పాటు లో భాగంగా ఆధునిక లైటింగ్ ను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు అని ఆయన అన్నారు. అలాంటివి నేడు నగరంలో మహదేవ్ లైటింగ్ స్టూడియో ద్వారా అంధుబాటులోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గురువారం నాడు నగరం లోని జామ్ బాగ్ లో మహదేవ్ లైటింగ్ స్టూడియో ను డాక్టర్ వకులాభరణం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో నరేష్ కర్ణాణి , శ్యామ్ కర్ణాణి, అభిషేక్ కర్ణాణి, సురేశ్ కర్ణాణి మరియు కె. రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్సీ కమిషన్ తో టిపిసిఏ చర్చలు...

**– తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్**



జగిత్యాల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) వేతన సవరణ కమిషనర్ శివ శంకర్ ఆహ్వానం లేఖ నెంబర్ .04/పిఆర్సి 1/2023-6 తేదీ 1 4 2024 ద్వారా ఆహ్వానించిన మేరకు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ బి ఆర్ కె భవన్ లో కలిసి వేతన సవరణలో ఆమోదించవలసిన అంశాలపై చర్చలు జరిపినట్లు ఆ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తెలిపారు చర్చించిన అంశాలను పెన్షనర్ల సమాచారం కోసం ఆయన వివరించారు ఫీట్మెంట్ 40 శాతం తగ్గకుండా ఇవ్వాలని పెండింగులో ఉన్న 3 డిఏ లను విడుదల చేయాలని గ్రాట్యుటీ 16 లక్షల నుండి 20 లక్షలకు పెంచాలని అడిషనల్ ఖ్వాంటం పెన్షన్ 65 ఏళ్ల వారికి 15 శాతం ఆదనముగా చెల్లించాలని ఇట్టి పెన్షన్ 65 ఏళ్ళు నిండిన మొదటి తేదీనే చెల్లించాలని అంత్యక్రియలకు 50 వేల రూపాయలు మంజూరు చేయాలనిఈ కుబేర్ పథకం రద్దు చేయాలని వేములవాడ భద్రాచలం యాదాద్రి దేవాదాయ పెన్షనర్లకు గ్రంథాలయ వాటర్ వర్క్స్ మార్కెట్ కమిటీల సహకార సంస్థలు సింగరేణి కాలరీస్ పెన్షనర్లకు ప్రభుత్వ పెన్షనర్స్ మాదిరిగా నగదు రహిత ఆరోగ్య కార్డులను ఇవ్వాలని ఒక శాతం కంట్రిబ్యూషన్ తో పరిమితి లేకుండా అన్ని కార్పోరేట్ ప్రభుత్వ నిమ్స్ తదితర ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు అందించేలా ఉత్తర్వులు జారీ చేయాలని వైద్య అలెవెన్సులు 2000 రూపాయలు ప్రతి నెలా చెల్లింపునకు తదితర ప్రయోజన డిమాండ్స్ ఆమెదించాలని వేతన సవరణ కమిషనర్ కు వివరించినట్లు హరి ఆశోక్ కుమార్ తెలిపారు

ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ప్రధాన కార్యదర్శి నవనీత రావు రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి కార్యదర్శి లింగయ్య రాష్ట్ర జిల్లా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## మందమర్రి లో శ్రీ సీతారాముల కళోత్సవాలు



మందమర్రి, ఏప్రిల్ 18 (వుదయం విలేకరి): మందమరిలో శ్రీ రామ నవమి వేడుకలను పురస్కరించుకుని భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం సహకారంతో క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో బుదవారం రాత్రి యాపల్ లోని శ్రీ కోదండ రామాలయం గుడి వద్ద ఏర్పాటు చేసిన శ్రీ సీతారాముల కళోత్సవాలు ఘనంగా జరిగాయి. ముందుగా ఆలయ కమిటీ అద్యక్షుడు సంగార్తి సంతోష్ జ్యోతి ప్రజ్వలన చేయగా రంగస్థల పూజను నృత్య కళా సమాఖ్య మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాకం సంతోష్ నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆహుతులను అకట్టుకున్నాయి. కోల కృష్ణ ఆర్కెస్ట్రా బృందం పాడిన భక్తి పాటలు, సీనియర్ కళాకారుడు సాదనవేణి ప్రభాకర్, సింగర్ పద్మ పాడిన జానపద గీతాలు, యుట్యూబ్ ఫోక్ స్టార్ తస్లీమా బృందం, అసం కళ్యాణ్ బృందం, ఏ.బి.సి.డి ఎనీబడి కెన్ డాన్స్ బృందం ప్రదర్శించిన జానపద నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ ధూమ్ ధాం వ్యవస్థాపకుడు జాతీయ స్థాయి జానపద కళాకారుడు అంతడుపుల నాగరాజు పాల్గొని ప్రసంగించారు. శ్రీ రామ నవమి వేడుకలను పురస్కరించుకుని ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కళాకారులకు వేదికను కల్పించిన శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. అనంతరం కళాకారులకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ నెరువట్ల రాజలింగు, ఆలయ కమిటీ సభ్యులు కళాకారులు ఉప్పులేటి రాజమౌళి, వెల్తురి పోషం, రిదం సది తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ఆదర్శ పాఠశాలలో పరీక్షలు నిర్వహణను పరిశీలిస్తున్న విద్యాశాఖ అధికారి



మందమర్రి, ఏప్రిల్ 18 (వుదయం విలేకరి) 1 వ తరగతి నుండి 9 వ తరగతి విద్యార్థులకు సమ్మేటివ్ అస్సెస్ మెంట్ 2 పరీక్షలు ప్రతి స్కూల్లో నిర్వహించడం జరుగుతున్నవి. పరీక్షల నిర్వహణ పర్యవేక్షణలో భాగంగా జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యాదయ్య మందమర్రి లోని మోడల్ స్కూల్ ను గురువారం సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు గురించి పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణ రెడ్డి ద్వారా తెలుసుకున్నారు.

## నాటు వైద్యం పేరుతో పదేళ్ల బాలుడు బలి.. మూడేళ్ల తర్వాత వెలుగులోకి



బెల్లంపల్లి, ఎప్రిల్18 (వుదయం ప్రతినిధి): కొమురం భీమ్ జిల్లా రెబ్బెన మండలంలో దారుణం చోటుచేసుకుంది. నాటు వైద్యం పేరుతో పదేళ్ల బాలుడిని బలిగొన్న ఘటనా మూడేళ్ల తర్వాత వెలుగులోకి వచ్చింది. డీఎస్పీ సదయ్య తెలిపిన వివరాల ప్రకారం రెబ్బెనలోని నంబాల గ్రామానికి చెందిన మల్లీశ్వరి పదేళ్ల కుమారుడు రిషి కొన్నేళ్ల నుంచి అనారోగ్యం తో బాధపడుతున్నాడు. అతన్ని పట్టుకుని మూడేళ్ల క్రితం రెబ్బెన మండలంలోని పాసిగాం గ్రామంలోని పూలాజీ బాబా ధ్యాన కేంద్రానికి వెళ్లి నాటు వైద్యం కోసం బామినే భీంరావు చూపించారు. తనకే నాటు వైద్యం వస్తుందని నమ్మబలికి చెట్ల మందులతో మీ అబ్బాయి ఆరోగ్యాన్ని పూర్తిగా నయం చేస్తానని, రిషిని ఆశ్రమంలో వదిలేసి వెళ్లాలని చెప్పాడు. భీంరావు మాయ మాటలు నమ్మి తల్లి మల్లీశ్వరి రిషిని ఆశ్రమంలో వదిలేసి వెళ్లింది. కొన్ని రోజుల తర్వాత రిషి కోలుకోవడానికి మల్లీశ్వరి ఆశ్రమానికి వెళ్ళగా నీ కొడుకు బయట పని ఉండి వెళ్లాడు. సాయంత్రం వరకు వస్తారని చెప్పి ఆమెను భీంరావ్ తిరిగి పంపాడు. ఆశ్రమానికి వెళ్ళిన ప్రతి సారి కొడుకుని చూపించకుండా భీంరావు ఎదో ఒక సాకు చెప్పి మూడేళ్లుగా తనను తిప్పించుకుంటున్నాడని, మల్లీశ్వరి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసి భీంరావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. రిషి నాటు వైద్యంతో ఆరోగ్యం క్షీణించి చనిపోవడంతో భయంతో తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా రిషి మృతదేహాన్ని ఆశ్రమం వెనకాల పొలంలో పాతి పెట్టినట్లు విచారణలో వెల్లడించినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. అయితే రిషి ఆరోగ్యం క్షీణించి మృతి చెందాడా.. లేక హత్య చేయబడ్డాడ.. అని తెలుసుకొనేందుకు ఫోరెన్సిక్ నిపుణులతో రీ పోస్టుమార్టం చేసేందుకు గురువారం రెబ్బెన తహసీల్దార్ సమక్షంలో పాతి పెట్టిన చోట నుండి తవ్వి ఎముకలు వెలికి తీశారు.

## భరస పాలనలో నాయకుల ఆకృత్యాలకు అడ్డు లేకుండా పోయింది





నిజాంసాగర్, ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి): బి ఆర్ ఎస్ పాలనలో నాయకుల ఆకృత్యాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు.

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జుక్కల్ నియోజకవర్గంలోని మహమ్మద్ నగర్ మరియు నిజాంసాగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడారు. గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆకృత్యాలు, దౌర్జన్యాలు భరించి ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడకుండా ధైర్యంగా నిలబడి కష్ట కాలంలో కాంగ్రెస్ జెండా మోసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన కార్యకర్తలకు పాదాభివందనాలు తెలియజేశారు. తన మీద విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపించిన జుక్కల్ ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. తనకు ఎటువంటి ఆశ కోరికలు లేవని.. కార్యకర్తలు, ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే తన కోరిక అని అన్నారు. పదిహేను సంవత్సరాలుగా జుక్కల్ కు పట్టిన దరిద్రం వదిలింది అని పేర్కొన్నారు. ఇక అందరికీ మంచి రోజులు రాబోతున్నాయి అన్నారు.. పార్టీ గెలుపు కోసం కష్ట పడిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. బ్రోకర్ గాళ్లు, కమీషన్లు దండుకునే వాళ్లు మాత్రమే అభద్రతా భావంలో ఉన్నారని అన్నారు. కార్యకర్తలు అందరూ చాలా సంతోషంగా ఉన్నారని, అసెంబ్లీ ఎలక్షన్స్ కంటే రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారన్నారు. హన్మంత్ షిండే పదిహేను సంవత్సరాలుగా ఎమ్మెల్యే గా పనిచేసి నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని అన్నారు. గ్రామాలలో మౌళిక సదుపాయలు అయిన రోడ్లు, ఆసుపత్రులు,స్కూల్స్, వీధి దీపాలు, డ్రైనేజీలు ఏవి సరిగా లేవని కనీసం త్రాగడానికి మంచి నీరు కూడా లేని దుస్థితి కల్పించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ అధికారులతో మంచి నీటి గురించి రివ్యూ మీటింగ్ పెడితే నియోజకవర్గంలో 167 గ్రామాలకు త్రాగు నీటి సమస్య ఉందని అధికారులు తెలియజేయగా, తక్షణమే సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకొచ్చి బోర్లు వేసి ప్రజలకు త్రాగు నీరు సరఫరా చేస్తున్నామన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన మూడు నెలల్లోనే రోడ్లు,పాఠశాల భవనాలు, అంగన్వాడీ భవనాలు, పంచాయతీ భవనాలు, సెంట్రల్ లైటింగ్, ఆసుపత్రులలో అధునాతన వైద్య పరికరాలు ఇలాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ వెళ్తుంటే.. హన్మంత్ షిండే కడుపు మంటతో పిచ్చి పిచ్చి ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. బీజేపీ అభ్యర్థి బి.బి పాటిల్ రెండు సార్లు ఎంపీ గా గెలిచి ఎటువంటి అభివృద్ధి చేయలేదని. ఇప్పుడు మళ్ళీ గెలిపిస్తే కొత్తగా చేసేది ఏం ఉండదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉంటే ఓడిపోతానని భావించి బీజేపీ లోకి జంప్ అయ్యాడని అన్నారు. పదేళ్లు ఎంపీగా పని చేసి ఎంటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేనోడు ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని మళ్ళీ ఓట్లు అడగడానికి వస్తున్నాడని అన్నారు. అందుకే ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి సురేష్ షెట్కార్ గారిని గెలిపించాలని కోరారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని మన ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రి అవుతారని చెప్పారు. సురేష్ షెట్కార్ ని గెలిపిస్తే కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాడని ప్రజలకు వివరించారు. అనంతరం మహమ్మద్ నగర్ మరియు నిజాంసాగర్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మీటింగ్ కు వచ్చిన కార్యకర్తలకు స్వయంగా తానే భోజనం వడ్డించారు. కార్యకర్తలతో కలిసి తాను భోజనం చేశారు. ఈ సమావేశంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్. జుక్కల్ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## దొంగ జీవోలతో ప్రజలను మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ.

**- నేటి జనజాతర బహిరంగ సభకు భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి.**
**- ధాన్యం గన్ని సంచులలో కుంభకోణం బయటపెడతాం.**
**- మండల పార్టీ అధ్యక్షుడు, బ్లాక్ అధ్యక్షుడు.**



ఖానాపురం ఏప్రిల్ 18 వుదయం ప్రతినిధి: బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొంగ జీవోలను అడ్డం పెట్టుకొని అధికారంలోకి మళ్లీ రావాలనే ప్రయత్నం చేయగా ప్రజలు గమనించి తగిన గుణపాఠం బిఆర్ఎస్ పార్టీకి చెప్పి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపించారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మండల పార్టీ అధ్యక్షుడు బ్లాక్ అధ్యక్షుడు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పాలనను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని గ్రహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసెంబ్లీ ఎన్నికల ముందు దొంగ జీవోలు అడ్డం పెట్టుకొని మరల అధికారంలోకి రావాలని ప్రయత్నం చేయగా ఈ నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర ప్రజలు తిరస్కరించిన సంగతి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు గుర్తుంచుకోవాలని వారు తెలిపారు. ప్రజలకు మంచి చేయడం కోసం గ్రామాల అభివృద్ధి పనుల కోసం మంచి చేస్తే వేము కూడా స్వాగతిస్తామని తెలుపుతూ, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అధికారం పోగానే ఏం మాట్లాడుతున్నారో అర్థం కావట్లేదని ప్రజలు నాయకులు కార్యకర్తలు గ్రహిస్తున్నారని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సొసైటీ ఎనిమిది సార్లు ఉత్తమ సోసైటీగా ఎన్నికైన సంగతి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తెలవదాని వారు ఎద్దేవా చేశారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి సొసైటీ ధాన్యం కొనుగోల్లోగాని, ధాన్యం గోనెసంచులోగాని ఎంత గోల్మాల్ అయిందో త్వరలోనే పక్క ఆధారాలతో బయటపెడతామని తెలుపుతూ డైరెక్టర్లను గోవా ట్రిప్పులు తదితర ట్రిప్పులను ఎలా తిప్పుతున్నారొ ప్రజలందరికీ తెలుసని రైతుల సొమ్మును ప్రజల సొమ్మని దుబారా చేస్తున్న వారిని త్వరలోనే వారి చిట్టా బయటపెడతామని వారు తెలుపుతూ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు విసిరిన సవాలను కాంగ్రెస్ పార్టీ స్వీకరిస్తూ రేపు శుక్రవారం మహబూబాద్ నియోజకవర్గ పార్లమెంటరీ అభ్యర్థి జనజాతర బహిరంగ సభ ఉన్నందున రేపు ఒకరోజు తప్ప ఎప్పుడైనా ఎక్కడైనా డేటు టైం చెప్తే మేము వచ్చి చర్చలో పాల్గొని మీ దొంగ జీవోలపై సమాధానం చెప్తామని ప్రజలకు ఎవరు మంచి చేస్తున్నారు ఎవరు చెడు చేస్తున్నారొ ప్రజలకు అర్థమయ్యే రీతిలో చర్చలో సమాధానం చెబుతామని వారు తెలిపారు.

నేడు శుక్రవారం మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని నిర్వహించే జనజాతర బహిరంగ సభకు మండలం నుండి 4 వేల పైచిలుకు కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని వారు తెలుపుతూ. అసెంబ్లీ ఎన్నికలలో నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ఇచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీ ఇచ్చి పార్లమెంటు అభ్యర్థి ఎంపి బలరాంనాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బలుగూరి విజాకర్ రావు, మూడు పూల్ సింగ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధుసూదన్ రావు, మండల ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్న, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య భానుప్రసాద్. మాజీ ఉపసర్పంచ్ మీసం రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్కే లాల్ సాబ్, బొమ్మగాని నవీన్ గౌడ్, పిండి కుమార్, జాటోత్ నరసింహనాయక్, నునావత్ మోహన్ నాయక్, ఎస్ కే కమాలుద్దీన్, నాయకులు బిక్కి మురళి, బొబ్బ విద్యాసాగర్ రావు, దేవినేని వేణుగోపాల్ రావు, కోరే రాములు, వల్లే రవి, భూక్య నరసింహనాయక్, గిరగాని నరసయ్య, సింగ్ రాజయ్య, చాంద్ పాషా తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ బోర్డులకు ఎలక్షన్ నోటిఫికేషన్ వివరాలు



జన్నారం,ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి) మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాల బోర్డులకు ఎంపీ ఎన్నికల నోటిఫికేషన్ సంబంధించిన ప్రతులను అంటించారు. ఎంపీ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల కమిషన్ గురువారం నోటిఫికేషన్ జారీ చేయగా దీంతో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయం నోటీసు బోర్డులకు అధికారులు ఎలక్షన్ నోటిఫికేషన్ ప్రతులను అంటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రమేష్,ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

**- మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య భానుప్రసాద్.**



ఖానాపురం ఏప్రిల్ 18 వుదయం ప్రతినిధి: మండలంలోని బోటిమిదితండాకు చెందిన పలువురు వివిధ పార్టీల నుంచి నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే దొంతి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, వివిధ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మూడు కిషన్, బోడ రమేష్, బానోత్ సక్రు, భూక్యా కెత్య, భూక్య బద్రు, శీను, నవీన్, రమేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## మున్నూరు కాపు విద్యార్థుల హాస్టళ్లకు ప్రభుత్వ స్థలాల కేటాయింపునకు ఉత్తర్వులు...

జగిత్యాల ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని మున్నూరు కాపు కులానికి చెందిన విద్యార్థులకు (బాల బాలికలకు) హాస్టళ్ల నిర్మాణం కోసం ప్రతి జిల్లాలో 2 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయింపునకు నివేదిక అందజేయాలని చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ కు మెమో నెంబర్ 6712 తేదీ 6 4 2024 ద్వారా ప్రభుత్వ అడిషనల్ సెక్రెటరీ టి శేఖర్ ఆదేశాలు జారీ చేశారని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ హరి అశోక్ కుమార్ తెలిపారు గురువారం జిల్లా కేంద్రంలోని పుప్పాల నారాయణ హరి నర్సయ్య పటెండ్ల స్మారక భవన్లో ఆయన మాట్లాడారు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరిన దృష్ట్యా సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం ఈ ఆదేశాలు జారీ చేసిందని హరి అశోక్ కుమార్ తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు తమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ రాష్ట్ర కార్యవర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆరే మహేందర్ జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుప్పాల గంగాధర్ యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారి విజయ్ కార్యదర్శి క్యాస రఘునందన్ రెడ్డి మున్నూరు కాపు మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పుప్పాల విజయ జిల్లా కార్యదర్శి గంగం జలజ తదితరులు పాల్గొన్నారు

## అచ్చంపేట లో కుస్తీ పోటీలు



నిజాంసాగర్, ఏప్రిల్ 18 వుదయం ప్రతినిధి: నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామంలో గురువారం కుస్తీ పోటీలు నిర్వహించారు శ్రీరామనవమిని పురస్కరించుకొని గ్రామ పెద్దలు అందరూ కలిసి ఈ కుస్తీ పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పోటీలలో తలపడేందుకు మహారాష్ట్ర కర్ణాటక తో పాటు పరుగు మండలాల నుండి ఇతర జిల్లాల నుండి మల్లయోధులు పెద్ద ఎత్తున తరలివచ్చి తలపడ్డారు. పోటీలలో గెలుపొందిన మల్లయోధునికి గ్రామ పెద్దలు నగదు బహుమతులను అందజేశారు. ఈ కుస్తీ పోటీలను తిలకించేందుకు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు చాకలి రమేష్ కుమార్ గజ్జల రాములు చిట్యాల నారాయణ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత దృష్ట్యా ఉపాధి కూలీలు ఉదయమే పనులకు వెళ్లాలి... ఎంపీడీవో బాలచందర్ సృజన్




అచ్చంపేట 2024 ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూలు జిల్లా... ఎండ తీవ్రత ఉపాధి కూలీలు ఉదయమే పనులకు వెళ్లాలని అచ్చంపేట ఎంపీడీవో బాలచందర్ సృజన్ అన్నారు. గురువారం మండలంలోని సింగారం, పెద్ద తండా, పెద్ద మిట్ట తండా గ్రామపంచాయతీ లలో కూలీలు పనులు చేస్తున్న ప్రదేశానికి వెళ్లి తగు సూచనలు చేశారు. పని కావాలని కూలీలు దరఖాస్తు చేసుకుంటే ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు కచ్చితంగా పని కల్పించడం జరుగుతుందన్నారు. మాస్టర్ రోలులో నమోదైన పేర్లు హాజరైన కూలీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెజర్మెంట్ ప్రకారం పనులు చేస్తే కనీస దినసరి వేతనం రూ 300 ప్రతిరోజు ఉపాధి కూలీ పొందవచ్చని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఈసీ భాస్కర్, టి ఏ మహేష్, బాలస్వామి, సుశీల రవి నాయక్, పంచాయితీ కార్యదర్శులు మంగ్తానాయక్, ప్రదీప్ రావు, గోపాల్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలి



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి): లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.గురువారం సమీకృత కలెక్టరు కార్యాలయపు సమావేశపు హాలులో పార్లమెంటు ఎన్నికలు నిర్వహణ ప్రక్రియపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడిందనీ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన ఉంటుందిని, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉందని తెలిపారు. మే 13న పోలింగ్, జూన్ 4 న ఓట్లు లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని అన్నారు.ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, ఎన్నికల ప్రవర్తనా ఉల్లంఘన జరిగితే నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చనలని తెలిపారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగితే సి-విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు చేయడానికి అవకాశం ఉందని అన్నారు.రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు జారీ చేస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, సువిధ యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు, ప్రచారం నిర్బహించడానికి అనుమతి లేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించవద్దని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పర్యవేక్షణకు నియమించిన టీములు నిరంతర పర్యవేక్షణ చేస్తాయని తెలిపారు. చెక్ పోస్ట్ లు వద్ద పటిష్ట నిఘా ఉండాలని, వాహనాలు తనిఖీ చేయాలన్నారు. ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు 50 వేల కంటే నగదు తీసుకెళ్తే తగిన ఆధారాలు చూపాలని, ఆధారాలు చూపకుంటే నగదు సీజ్ చేస్తామని, తదుపరి ఆధారాలు చూపిన పిదప విడుదల చేస్తామన్నారు. ఎన్నికలలో ప్రజలను ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉన్నందున ఫిర్యాదు చేసేందుకు గ్రామ స్థాయిలో సి విజిల్ యాప్ పై అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామ పంచాయతీలో సి - విజిల్ సంబంధించిన పోస్టర్లను ఏర్పాటుతో పాటు ఎంపిడివో అధికారులు ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. సి-విజల్ యాప్ లో నమోదైన ఫిర్యాదులపై 100 నిమిషాలలో టీము విచారణ నిర్వహిస్తుందని, ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగినట్లు నిరూపణ జరిగితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.రాజకీయ పార్టీల నాయకులు విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేయడం, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరును ప్రతి ఒక్కరు పరిశీలన చేసుకోవాలని, ఓటరు జాబితాలో పేరు లేని పక్షంలో ఆన్లైన్ ద్వారా కానీ దరఖాస్తు రూపంలో కానీ చేసుకోవాలని, నూతన ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు.3500 అప్లికేషన్స్ ఫామ్స్ 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు రావడం జరిగిందని ఎవరైనా ఉద్యోగులు తమ స్వంత జిల్లాకి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునే వారికి ఒక రోజు ప్రత్యేక సెలవు మంజూరు చేయడం జరుగుతుందని 13వ తేదీన పోలింగ్ ఉన్నందున మే 3వ తేదీ నుండి వారం రోజుల పాటు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు.ఫామ్ 12 డి ద్వారా 85 సంవత్సరాల దాటిన వయో వృద్ధులు, నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు ఇంటి వద్ద నుంచి ఓటు వేసేందుకు ఓటు ఫర్ హెూం ద్వారా అవకాశం కల్పించడం జరుగుతుందని ఫామ్ 12డి స్థానిక బిఎల్ఓ ల ద్వారా బిఎల్ఓ సూపర్వైజర్ల ద్వారా పొందవచ్చని తెలిపారు.జిల్లాలోని 317 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ ద్వారా అనుమతి పొంది ఒకే చోట ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో 14 పోలింగ్ కేంద్రాలను మరోచోటికి తరలించడం జరిగింది అని 3 పోలింగ్ స్టేషన్లకు పేర్లు మార్చడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో రెండవ విడత ఈవీఎంల ర్యాన్డమైజేషన్ పూర్తి చేసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మూడు ఎఫ్.ఎస్.టీ టీం లను ఏర్పాటుచేసి మద్యం, నగదు, ఇతరత్రా వస్తువులు, రాజకీయ పార్టీల సమావేశాలు పై నిఘా ఉంచడం జరిగిందని ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తూ సీజ్ చేసిన డబ్బును ఇతరత్రా వస్తువులను గ్రీవెన్స్ కమిటీ టీము ద్వారా ఆధారాలను పరిశీలించి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించడం జరుగుతుందన్నారు.అంతేకాకుండా ప్రతి బుధవారం రాజకీయ పార్టీ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియకు సంబంధించి సమస్యలను తెలుసుకోవడంతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫామ్ 6 ద్వారా కొత్తగా ఓటు నమోదు చేసుకున్న 2 వేల మందికి ఎన్నికల గుర్తింపు కార్డులు అందించడం జరుగుతుందని, గత పార్లమెంట్ ఎన్నికల్లో 65 శాతం ఓటింగ్ నమోదు అయ్యిందని ఈ సారి ఓటింగ్ శాతం పెంచడానికి అన్ని విధాల కృషి చేస్తున్నామని, ఓటింగ్ తక్కువ జరిగిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా స్వీప్ కార్యక్రమాలు, డిపిఆర్వో టీము ద్వారా కళాజాత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా, నిక్కచ్చిగా వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలో ఫ్రీ అండ్ ఫెయిర్ ఓటింగ్ జరగడమే మన లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఉమామహేశ్వరుని దర్శించుకున్న బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్...



అచ్చంపేట2024 ఏప్రిల్ 18 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా... అచ్చంపేట నియోజకవర్గం శ్రీశైలం ఉత్తర ద్వారంగా వెలసిన శ్రీ ఉమామహేశ్వర దేవాలయాన్ని నాగర్ కర్నూల్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ దర్శించుకుని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దేవాలయ అర్చకులు ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ని సన్మానించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## తిరగబడ్డ పులిబిడ్డ సామాజిక గీతాన్ని ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి..




మర్రిగూడ/హైదరాబాద్, ఏప్రిల్ 18, (వుదయం ప్రతినిధి): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పాటను గువారం నాడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ సచివాలయంలోని ఆయన ఛాంబర్లో ఆవిష్కరించారు. సబ్బండ వర్గాలకు మేలు చేకూర్చేలా భారత రాజ్యాంగాన్ని నిర్మించి అందరికీ స్వేచ్ఛ సమానత్వాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ పై ఇలాంటి పాటలు చిత్రీకరించడం అభినందనీయమని, గాయకుడు చేల్లం పాండురంగారావును భట్టి ప్రశంసించారు. అంబేద్కర్ పాటలతో పాటు మరెన్నో చైతన్యవంతమైన పాటలను ముందుకు తీసుకొచ్చి సమాజ మార్పు కోసం తన వంతుగా కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెంబర్ మీద భాస్కర్, గుండాల అజయ్ కుమార్, కొట్టం శ్రీనివాస్, చేల్లం చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం తోనే సంక్షేమం

- లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కే పట్టం
- గడిచిన పదేళ్ళలో రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు
- కేసీఆర్ పాలనలో నిరుద్యోగ రాష్ట్రంగా అవతరించింది
- రైతులకు మద్దతు ధర కల్పించలేదు
- బీజేపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారు
- బీజేపీ నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడింది
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటు చేస్తాం
- కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం.వంశీని భారీ మెజారిటీతో గెలిపించండి
- మంత్రి దుద్దిల్ల.శ్రీధర్ బాబు









ధర్మపురి ఏప్రిల్ 18(వుదయం విలేకరి): ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం కాని,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ కు ఓటు వేస్తే కేంద్రంలో అధికారంలో కి రాగానే ఐదు గ్యారెంటీలు అమలు చేస్తామని,గడిచిన పదేళ్ళలో రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని,కేసీఆర్ పాలనలో నిరుద్యోగ రాష్ట్రంగా అవతరించిందని,రైతులకు కనీస మద్దతు ధర కల్పించలేదని,బీజేపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని,బీజేపీ నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడిందని,

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గురువారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్ష తన పార్లమెంట్ ఎన్నికల సన్నా హక సమావేశం నిర్వహించగా ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి,ఎమ్మెల్యేలు విజయ్ రమణ రావు,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, వివేక్,ప్రేమసాగర్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి.నరసింగరావు, రాష్ట్ర నేతకాని సంఘం అధ్యక్షులు జాడి. నరసయ్య, పెద్దపెల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం.వంశీ లు పాల్గొన్నారు. ముందుగా పార్లమెంట్ అభ్యర్థి వంశీ,ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్ శ్రీలక్ష్మీ నరసింహా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియోజకవర్గ రైతాంగాని గురించి ఆలోచించలేదని,తలపున గోదావరి ఉన్నా నీళ్లు రాకుండా సిద్దిపేటకు గజ్వేల్ కి నీళ్లు తీసుకెళ్లినా మంత్రి హెూదాలో ఉన్న ఈశ్వర్ స్పందించ లేదని,కాళేశ్వరం లింక్ పేరుతో పేద రైతులకు సంబంధించిన భూములను బలవంతంగా లాక్కున్నా కొప్పుల ఈశ్వర్ పట్టించుకోలేదని, రైతుల గురించి ఇప్పుడు దొంగ దీక్షలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు.గడిచిన పదేళ్లలో రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని,బీఅర్ఎస్ పాలనలో తరుగు పేరుతో రైతులను దొచుకున్నారని,పదేళ్లలో బీజేపీ పార్టీ నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడిందని,బీజేపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని అన్నారు.అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషి చేస్తుంది.త్వరలో పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ అధికారం లోకి వస్తే 5గ్యారెంటిలను అమలు చేస్తామని ,కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం.వంశీని భారీ మెజారిటీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## పులివర్తి నాని కి ఒక్క అవకాశం ఇవ్వండి

- మే 13 న జరగనున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిపించండి.
- టీడీపీతోనే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు.
- టీడీపీ యువనేత పులివర్తి వినీల్



తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 18(వుదయం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీతోనే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. గురువారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన తిరుపతి రూరల్ మండలం, శ్రీనివాసపురం పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ జనసేన బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి వినీల్ ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. అనంతరం పులివర్తి వినీల్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినా.. ఉద్యోగం కావాలంటే పక్క రాష్ట్రాలకు వెళ్లిపోవాలి. ఇక్కడే ఉండాలంటే మాత్రం కూలి పనుల్లాంటివే దిక్కవుతాయి. లేదంటే.. నిరుద్యోగిగా మిగిలిపోవాలి. ఐటీ కంపెనీలు రావు. ప్రభుత్వం ప్రోత్సాహం అందించదు. పరిశ్రమలను తీసుకొచ్చి, ఉపాధి కల్పించే చర్యలు తీసుకోదు. ఇతర రాష్ట్రాలకు ఉద్యోగులను అందించే రాష్ట్రంలా ఏపీ మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యాసంస్థల నుంచి బయటకు వస్తున్న యువత ఉద్యోగాల కోసం బస్సులు, రైళ్లు, విమానాలు ఎక్కేస్తున్నారు. సంపాదించే యువశక్తి రాష్ట్రంలో లేకుండా పోతుంటే ఉపాధి కల్పించే చర్యలు తీసుకోవాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయట్లేదు. రాష్ట్రంలో ఉన్న కంపెనీలు తట్టాబుట్టా సర్దుకుని వెళ్లిపోతుంటే.. కొత్తవి ఎలా వస్తాయన్న ఆలోచనా చేయట్లేదని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో సంపాదన లేనివారు, తక్కువ ఆదాయం సంపాదించేవారు, వృద్ధులే మిగులుతారన్నారు. ఐటీ పరిశ్రమలకు ప్రోత్సాహం లభించకపోవడంతో కొత్తవి రాకపోగా.. ఉన్నవే రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి. నిరుద్యోగ సమస్యను అధిగమించడానికి నా తండ్రి పులివర్తి నాని ప్రత్యేక కార్యాచరణ రూపొందించారని పేర్కొన్నారు. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చర్యలు తీసుకుంటారని తెలిపారు. అమెరికాలో కొన్ని సాఫ్ట్వేర్ కంపెనీలతో ఉన్న పరిచయాలు కలిసొచ్చే అంశం అన్నారు. ఒక్క అవకాశం నా తండ్రి పులివర్తి నానికి ఇవ్వాలని మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా ప్రధాన కార్యదర్శి గా బొమ్మెర

చెన్నరావుపెట ఏప్రిల్. 18 (వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా, చెన్నరావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర నరేందర్ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టె పద్మయ్య ఆధ్వర్యంలో టీఎంహెచ్ డీ వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజ్ మాదిగ నియామక పత్రం అందజేశారు. అనంతరం బొమ్మెర నరేందర్ మాట్లాడుతూ.. మాదిగ జాతి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. జాతి ఐక్యతకు , అభివృద్ధికి, భవిష్యత్ తరాల నిర్మాణానికి సేవ చేస్తానని తెలిపారు. మహనీయులు అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నెరవేర్చడానికి తన వంతు కృషి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నాయకులతో పాటు వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొట్టె శ్రవణ్ కుమార్, రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శులు దుపాకి



నరేందర్,కాయిత ప్రసాద్, ఉపాధ్యక్షుడు ఇల్లందుల సమ్మయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గన్నారపు సంగీత్, జనరల్ సెక్రటరీ దేవరకొండ శ్రవణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఐలాపూర్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్ పి డా. శబరిష్. పి ఐ పి ఎస్

- మావోయిస్టు ప్రభావిత గ్రామమైనందున ఈ వి ఎం ల రావానపై ప్రత్యేక భద్రతా
- మావోయిస్ట్ లకు ఎవరు సహకరించవద్దు
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ పర్యటన





ఏటూర్ నాగారం, ఏప్రిల్ 18, (వుదయం ప్రతినిధి: కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ గ్రామంలో గల ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ సందర్శించారు. ఐలాపూర్ గ్రామం మావోయిస్టు ప్రభావిత గ్రామమైనందున ఆ ప్రాంతంలో ఎన్నికల నిర్వహణ ఈవీఎంల రవాణా వంటి అంశాలు సవాలుగా ఉన్నందున ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టాల్సిందిగా ఏ ఎస్ పి ఏటూరునాగారం గితే మహేష్ ఐ పి ఎస్ కి అదేశించారు. అనంతరం ఐలాపూర్ గ్రామ ప్రజలతో ఊరి పెద్దలతో ఎన్నికల పట్ల చర్చించారు. గ్రామస్తులు ఎవరు కూడా మావోయిస్ట్ లకు ఇతర సంఘవిద్రోహ వ్యక్తులకు భయపడవలసిన అవసరం లేదని జిల్లా పోలీస్ యంత్రాంగం మీకు అండగా ఉంటుందని ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్ పి ఏటూరునాగారం డి ఎస్ పి ములుగు రవీందర్ సి ఐ ఏటూరునాగారం రాజు కన్నాయిగూడెం ఎస్ ఐ సురేష్ పాల్గొన్నారు.

# బీబీ పాటిల్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ...

- శ్రీరామనవమి శోభాయాత్రలో మజ్జిగ పంపిణీ చేసి భక్తులకు సేద తీర్చిన సిద్దాపురం అరుణ్ కుమార్



సంగారెడ్డి జిల్లా వుదయం దినపత్రిక జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల 65 నంబర్ జాతి రహదారిపై శ్రీరామనవమి శోభయాత్ర సందర్భంగా బుధవారం రాత్రి ఆ శుభయాత్రలు పాల్గొన్న శ్రీరామ భక్తులకు బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సిద్దాపురం అరుణ్ కుమార్ నుండి రామ భక్తులకు మజ్జిగ ఇచ్చి సేద తీర్చారు వారు మాట్లాడుతూ బి బి పాటిల్ మూడోసారి ఎంపిక గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు, ఇలాంటి శ్రీరామనవమి రామభక్తులు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఇంకా ఎన్నో శ్రీరామనవమి శ్రీరాముని దీవెనతో జరుపుకోవాలని సిద్దాపురం అరుణ్ కుమార్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు ఈ మజ్జిగ కార్యక్రమంలో జహీరాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ్ స్వామి, జనార్దన్ రెడ్డి, అప్పం శ్రావణ్ కుమార్ పాలేకర్ సంతోష్, సోమ అనిల్, అఖిలేష్ యాదవ్, అశోక్ బేళకరీ, రవీందర్ నాయక్, జ్యోతి న్యూస్ జర్నలిస్ట్ సంజీవ్ కుమార్, కోహిర్ విశ్వశాంతి పాఠశాల కరస్పాండెంట్ విజయకుమార్ , బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మావోయిస్ట్ లకు ఎవరు సహకరించవద్దు

- గుత్తికొయా గుంపును సందర్శించిన జిల్లా ఎస్ పి.





కన్నాయిగూడెర్, ఏప్రిల్ 18, (వుదయం ప్రతినిధి): కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ గుత్తికోయ గుంపును ఈ రోజు ఉదయం జిల్లా ఎస్ పి సందర్శించారు.గుత్తికొయా ప్రజలతో జిల్లా ఎస్ పి మాట్లాడుతూ ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం మరియు ములుగు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరి అందిపుచ్చుకోవాలని అందుకోసం ములుగు జిల్లా పోలీస్ ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంట్టుందని తెలియచేసారు. గుత్తి కోయ గ్రామ పెద్దలతో యువకులతో ఎస్ పి మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు, సంఘవిద్రోహులకు ఎవరు ఆశ్రయం కల్పించవద్దని స్వార్ధప్రయోజనాల కోసం ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ అమాయక ప్రజలను రెచ్చకొడుతూ ప్రాణాలను బలిగొంటున్నారని వారిని విశ్వాసించారాదని మారుతున్న సమాజాన్ని బట్టి మారాలని ఎస్ పి తెలియచేసారు. అనంతరం ఎస్ పి ఏ ఎస్ పి గుత్తికొయా పిల్లలకు బిస్కెట్స్ అందచేశారు. గుత్తికొయా గుడాలలో గల సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని ఎల్లవేళలా పోలీసులకు సహకరించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్ పి ఏటూరునాగారం డి ఎస్ పి ములుగు రవీందర్ సి ఐ ఏటూరునాగారం రాజు కన్నాయిగూడెం ఎస్ ఐ సురేష్ పాల్గొన్నారు

# పుట్టినరోజు వేడుకల్లో హాజరై చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



చెన్నరావుపేట. ఏప్రిల్. 18 .(వుదయం ప్రతినిధి): జన్మ దిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు..బోడ మాణిక్యం తండా కు చెందిన బోడ వీరన్న-సునీత దంపతుల కుమార్తె సన్విత పుట్టినరోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా లినర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపాల్ నాయక్,జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి,బ్లాక్ మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీ. ,కుండే కుమారస్వామి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య నర్సు నాయక్, బానోత్ రమేష్ నాయక్,ధన రాజు, బాలాజీ, శివరాం, నాన్పు, ప్రశాంత్, సంజీవ, భోజ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక



కుకునూర్ పల్లి 18ఏప్రిల్ (వుదయం ప్రతినిధి): కుకునూర్ పల్లి మండలం లకుడారం గ్రామ మాజీ ఎం పి టీ సి మరియు బి సి సంఘం జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య ఈ రోజు బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లొ మాజీ ఎం ఎల్ ఏ తుంకుంట నర్సారెడ్డి సమక్షంలో చేరడం జరిగింది. కాంగ్రెస్ గ్యారెంటీ లు నమ్మకంగా ఉండడం వల్ల చేరినట్టుగా తెలుపడం జరిగింది.

# సెంట్రల్ వర్సిటీలో విద్యార్థి సంఘాల మధ్య ఘర్షణ..

- ఎబివిపి నాయకులపై కత్తులతో దాడికి దిగిన ఎస్ఎఫ్ఐ...?



గచ్చిబౌలి, ఏప్రిల్ 18, (వుదయం ప్రతినిధి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో శ్రీ రామనవమి వేడుకల సందర్భంగా విద్యార్థి సంఘాల మధ్య తీవ్ర ఘర్షణ తలెత్తినట్లు సమాచారం అందింది. యూనివర్శిటీ విద్యార్థులు, బాధితులు తెలిపిన సమాచారం మేరకు బుధవారం నాడు శ్రీరామ నవమి సందర్భంగా జే హాస్టల్లో జైశ్రీరామ్ నినాదాలు చేస్తున్న ఎబివిపి నాయకులపై కొంతమంది ఎస్ఎఫ్ఐ నాయకులు, కత్తులు పదునైన ఆయుధాలతో విచక్షణారహితంగా దాడి చేసి పిడుగుద్దులు కురిపించారని అన్నారు. ఈ ఘటనలో ఏడుగురు విద్యార్థులు గాయాల పాలయినట్లు, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తుంది.

పోలీసుల చొరవతో ఇరు వర్గాలని అదుపులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై యూనివర్శిటీ అధికారులు అంతర్గత విచారణ జరుపుతున్నట్లు విద్యార్థులు తెలిపారు.

బాధ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎబివిపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# భారత జనాభా 144 కోట్లు

- ఆరోగ్య సంరక్షణలోనూ అసమానతలు



న్యూఢిల్లీ : భారత్ ఇప్పటికే ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా తయారైంది. తాజాగా ఆ జనాభా 144 కోట్లకు చేరినట్టు అంచనా. ఇందులో 0-14 ఏళ్ల మధ్య వయస్సున్న వారు 24 శాతంగా ఉన్నారు. యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్స్ (యుఎన్ఎఫ్‌పిఎ) స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్-2024 నివేదిక "ఇంటర్‌వోవెన్ లైవ్స్, థ్రెడ్స్ ఆఫ్ హొప్: ఎండింగ్ ఇనాక్విలిటీస్ ఇన్ సెక్సువల్ అండ్ రి అండ్ ప్రొడక్టివ్ హెల్త్ అండ్ రైట్స్" వెల్లడించింది. ఇది భారతదేశ జనాభా 77 ఏళ్లలో రెట్టింపవుతుందని అంచనా వేసింది. 144.17 కోట్ల మంది జనాభాతో ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రస్థానంలో ఉండగా, చైనా 142.5 కోట్లతో రెండో స్థానంలో ఉన్నదని నివేదిక పేర్కొన్నది. 2011లో భారత ప్రభుత్వం నిర్వహించిన చివరి జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభా 121 కోట్లుగా నమోదైంది. ఇక భారత్‌లో 17 శాతం మంది 10-19 ఏళ్లలోపు వారు ఉన్నారని యూఎన్ నివేదిక వివరించింది. 10-24 సంవత్సరాల వయస్సు గల వారు 26 శాతం, 15-64 సంవత్సరాల వయస్సు గలవారు 68 శాతంగా ఉన్నారని అంచనా వేసింది. అలాగే 7 శాతం మంది 65 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు గలవారుగా నివేదిక వివరించింది. ఆయుర్దాయం పురుషులది 71 సంవత్సరాలుగా, స్త్రీలు 74 ఏళ్లుగా అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా లైంగిక, పునరుత్పత్తి ఆరోగ్యంలో 30 ఏండ్ల పురోగతి ఎక్కువగా అత్యంత అట్టడుగు వర్గాలను విస్మరించిందని నివేదిక కనుగొన్నది. భారత్‌లో 2006-2023 మధ్య బాల్య వివాహాల శాతం 23గా ఉన్నదని పేర్కొన్నది. అలాగే, దేశంలో ప్రసూతి మరణాలు ప్రపంచవ్యాప్తంగా 8 శాతంగా ఉన్నాయని వివరించింది. ఈ మరణాల విషయంలో భారత్ అసమానతలను చూస్తూనే ఉన్నదని నివేదిక పేర్కొన్నది. అత్యధిక ప్రసూతి మరణాలు అరుణాచల్‌ప్రదేశ్‌లోని తిరాప్ జిల్లాల్లోని స్థానిక తెగల్లో నమోదవు తున్నవి. ఇక్కడ 100,000 జననాలకు 1,671 ప్రసూతి మరణాలు నమోదవుతున్నాయని నివేదిక అంచనా వేసింది.

# పొత్తు ఉన్నా ఎవరి ప్రచారం వారిదే?



పశ్చిమ యూపీలో ఎన్నికల కోసం సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌లు పొత్తు కుదుర్చుకున్నప్పటికీ, ప్రచారం చేపట్టే విషయంలో ఇరు పార్టీల మధ్య సయోధ్య కనిపించడం లేదు.తొలి విడత లోక్‌సభ ఎన్నికల ప్రచారం బుధవారం సాయంత్రంతో ముగిసింది. అయితే ప్రచారం చివరి రోజున ఇరు పార్టీలు ఉమ్మడి ర్యాలీకి హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. పశ్చిమ యూపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌ల తీరుకు భిన్నంగా బీజేపీ-ఆర్ఎల్‌డీల దోస్తీ పటిష్టంగా కొనసాగుతోంది. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, హోంమంత్రితో ఆర్ఎల్‌డీ చీఫ్ జయంత్ చౌదరి పలుమార్లు సమావేశమయ్యారు. ఇదే సమయంలో ఎస్పీ, కాంగ్రెస్ హైకమాండ్ విడివిడిగా తమ గొంతు వినిపించడం విచిత్రంగా మారింది. ఎస్పీ తో పొత్తు ఉన్నప్పటికీ కాంగ్రెస్ మహిళా నేత ప్రియాంక గాంధీ విడిగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఇరు పార్టీల మధ్య దూరానికి కారణమేమిటనే దానిపై పలు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని ఎనిమిది లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 19న తొలి దశలో పోలింగ్ జరగనుంది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ వివిధ లోక్‌సభ స్థానాలకు వెళ్లి తమ కూటమి అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అఖిలేష్ యాదవ్ పిలిభిత్ నుంచి ముజఫర్ నగర్ వరకు బహిరంగ సభలు నిర్వహించారు. అయితే ముజఫర్‌నగర్‌కు సమీపంలో జరిగిన ప్రియాంక గాంధీ రోడ్ షోలో అఖిలేష్ కనిపించలేదు. సహరాన్‌పూర్ లోక్‌సభ అభ్యర్థి ఇమ్రాన్ మసూద్‌కు మద్దతుగా ప్రియాంక గాంధీ రోడ్ షో నిర్వహించారు. ప్రచారం చివరి రోజున ఎస్పీ, కాంగ్రెస్‌లు ఉమ్మడి ర్యాలీ నిర్వహించకపోవడానికి ప్రధాన కారణం ముస్లిం ఓటు బ్యాంకు అని రాజకీయ విశ్లేషకులు జ్ఞాన్ ప్రకాశ్ తెలిపారు. 2019 నాటి ఎస్పీ, బీఎస్పీ పొత్తును ఉదహరిస్తూ, అప్పట్లో ఆ రెండు పార్టీల అధినేతలు ఉమ్మడి ర్యాలీని నిర్వహించారన్నారు. అయితే నాడు బహుజన సమాజ్ పార్టీ.. కూటమి వల్ల ప్రయోజనం పొందిందని, ఎస్పీ ఎటువంటి ప్రత్యేక ప్రయోజనం పొందలేకపోయిందన్నారు. ఈ సారి ఎస్పీ-కాంగ్రెస్ కూటమి ఉమ్మడి ర్యాలీ నిర్వహించకపోవడానికి ఇదే కారణం కావచ్చున్నారు.

# నిత్యవసర సరుకులు పంపిణీ

గద్వాల, ఏప్రిల్ 18(ఏ.ఎం.ఎస్): జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం తుమ్మలచెరువులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల గుడిసె కాలిపోయిన జీవరత్నం కుటుంబ సభ్యులకు "మన ఆపద్బాంధవులు" ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసరాల సరుకులు అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు గ్రామానికి చేరుకుని జీవరత్నం స్థితిగతులు పరిశీలించి సరుకులు అందించారు. ఆపదలో ఉన్నవారికి తమవంతు సహాయం అందిస్తామని ఫౌండేషన్ సభ్యులు హరికృష్ణ, మహేష్, శ్రీకాంత్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## వేప చెట్టు చక్కటి దివ్యఔషదం..!



మన దేశంలో వేపచెట్టును దివ్యవృక్షంగా భావిస్తూ పూజిస్తారు. వేప పుష్పాలు చిన్నగా, తెల్లగా, తీయని పరిమళముతో కూడి ఉంటాయి. వేరు, బెరడు, పత్రములు, పూవులు, విత్తనాలు, అన్నికూడ ఔషద బలాన్ని ఇస్తున్నప్పటికీ,. ఆకులు అధిక అధిక ఔషద ప్రాముఖ్యతను కలిగి ఉంటాయి. చర్మవ్యాధుల నివారణకు వేప పెట్టింది పేరు. వేప సాధారణంగా వేగంగా పెరిగే వృక్షము. వర్షాభావ పరిస్థితిని తట్టుకుంటుంది. బెరుడు గరుకుగా, నల్లగా ఉంటుంది. జిగురు పదార్థము ముద్దలుగా దీనిపై ఏర్పడును. దీనిని ఈస్టిండియా గమ్ అని కూడా అంటారు. నాణ్యమైన కలప లభించడం వల్ల దీనని గృహ నిర్మాణము, గృహోపకరణ సామాగ్రికి, సేద్య పనిముట్లకు వాడుతారు. ఈ కలపలో కీటక నాశన రసాయనాలు ఉన్నందున చెదలు పట్టుటగానీ, పుచ్చిపోవడం గానీ జరుగదు. బెరడును టానిక్ గా వాడుతారు. జిగురును బట్టల నేంతకు సంబంధించిన పరిశ్రమలలో, రంగులు, అద్దకం పరిశ్రమలలో ఉపయోగిస్తారు. అలాగే కొన్ని రకాల మందులలోనూ ఉపయోగిస్తారు. విత్తనాల నుంచి తైలాన్ని తీస్తారు.

దోమలను పాదద్రోలేందుకు కాడా దీన్ని వాడుతారు. వేప చెక్కను, మేప పిండిని క్రిమిసంహారిక చెట్లకు వాడుతారు. పచ్చి ఆకులను ఎరువుగా కూడా వాడుతారు. వేప బ్యాక్టిరియాను, వైరస్ ను నశింపజేస్తుంది. ఆయుర్వేద మందులలో సైతం దీనిని విరివిగా ఉపయోగిస్తారు. ఎక్కువగా వేపనూనెను చర్మవ్యాధులకు వాడుతారు. అలంకార ద్రవ్యాలలోనూ, సబ్బులు, శాంపుల తయారిలోనూ, వాడుతారు. పళ్లకు వేప పుల్లలను వాడటం వల్ల చిగుళ్లు గట్టిపడి నోటి దర్వాసన పోతుంది

## తులసి ఆకుల్ని నీళ్ళలో వేసి మరిగించి...?



కొన్ని తులసి ఆకులను రాత్రి నీటిలో నానబెట్టి ఆ నీటితో ఉదయం పళ్ళు తోముకుంటే నోటి దుర్వాసన, నోటిపొక్కులు తగ్గుతాయి. ఉదయాన్నే తులసి ఆకులను పిడికెడు దంచి కషాయంగా కాచి లేదా ఆ రసంలో ఒక స్పూన్ తేనె చేర్చి తాగితే కఫం తగ్గుతుంది. తులసి ఆకుల రసంలో తేనెను కలిపి రోజుకు రెండుసార్లు చొప్పున తీసుకుంటే దగ్గు, జలుబు తగ్గుతాయి. జలుబు, దగ్గుతో భాదపడే వారు ఒక స్పూన్ శొంఠి, ఒక స్పూన్ మిరియాల పొడి, అయిదు నుండి పది తులసి ఆకులు వేసి మరిగించిన నీటిని(కషాయం) తాగితే ఫలితం ఉంటుంది. కళ్ళు మంటలు, కళ్ళవెంట నీరు కారడం వంటి సమస్యలతో బాధపడేవారు తులసి ఆకుల రసాన్ని దూదితో ముంచి కనురెప్పల మీద రాసి చూడండి. (కంట్లో పడకుండా జాగ్రత్త వహించండి).తులసి ఆకుల రసానికి శరీర ఉష్ణోగ్రతను సమతుల్యంగా ఉంచే గుణం ఉంది. తులసి ఆకులు, పుదీనా ఆకులు కలిపి కషాయంగా కాచి తాగితే రోజు వారీ వచ్చే జ్వరం తగ్గుతుంది. తులసి ఆకుల్ని నీళ్ళలో వేసి మరిగించి ఆ నీటితో పుక్కిలిస్తే గొంతు నొప్పులు తగ్గుతాయి. తులసి రసాన్ని తేనెతో కలిపి ఒక స్పూను ప్రతిరోజూ తాగితే నోటి పూత, గొంతునొప్పి, బొంగురుపోయిన గొంతు సాఫీగా ఉంటుంది.తులసి శరీరంలో ఉండే అధిక కొవ్వును నివారిస్తుంది. తులసి ఆకులను మజ్జిగతో కలిపి సేవిస్తే బరువు తగ్గుతారు. నిద్రలేమితో బాధపడేవారికి తులసి గొప్ప ఔషధం. అడవి తులసి రసాన్ని పంచదారతో కలిపి ప్రతిరోజూ రాత్రి పడుకోబోయే ముందు రెండు చెంచాలు తాగితే చక్కగా నిద్రపడుతుంది.

## నేనే కాదు. నా విత్తనాలు ఎంతో ఆరోగ్యం : పుచ్చుకాయ



హాలో.. శుభోదయం.. వేసవి కదా.. ఈ సీజన్ లో నేను బాగా దొరుకుతాను. నేను పెరగడానికి కనీసం 80 రోజుల సమయం పడుతుంది. నన్ను తర్బూజా అని, పుచ్చుకాయ అని. ఇంగ్లీషులో వాటర్ మిలన్ అని పిలుస్తారు. నా గురించి మీకు పూర్తిగా తెలియకపోవచ్చు.చాలా మంది నా గుజ్జును పంచదారతో కలిపి తినటానికి ఇష్టపడతారు. నన్ను జ్యూస్ చేసుకుని తాగుతారు అనుకోండి. అన్నట్లు నా కడుపులో ఉండే విత్తనాలను ఏం చేస్తున్నారు. కొంపతీసి పారేస్తురా..!. ఆ విత్తనాలు ఎంత ఆరోగ్యమో.. ఎన్ని రోగాలను నియంత్రిస్తుందో మీకు తెలుసా. తెలియదు లెండి. అందుకే వాటిని మీరు బయట పడేస్తున్నారు. అందుకే నేనే నా విత్తనాలు ఎంత ఆరోగ్యమో చెప్తాను వినండి. వాటితో పాటు నన్ను తింటే ఎంత మంచిదో కూడా చెప్తాను. నాలో 92 శాతం నీరు. పొటాషియం కూడా ఉంటాయి. అది గుండెకు ఎంతో మేలు చేస్తుంది. నాలో ఉన్న విటమిన్ బి రక్తపోటును నియంత్రిస్తుంది.నేను యాంటీ ఆక్సిడెంట్స్ కలిగి ఉన్నాను. దీని వల్ల హానికర వ్యర్థాలను, వాయువులను బయటకు పంపేందుకు ఉపయోగపడతాను. ఇక నా విత్తనాలలో ఎన్నో పోషక విలువలు ఉన్నాయి. నా విత్తనాలు మెగ్నీషియం, ఓమేగా 3, ఐరన్, కాపర్, మాంగనీస్ ఉన్నాయి. నా విత్తనాలు ఎలా తినాలా? అని ఆలోచిస్తున్నారా.. మీరు తాగే ప్రోటీన్ షేక్స్, మిల్క్ షేక్స్ ల్లో కలుపుకోవచ్చు. లేదంటే సాలడ్స్ లో కూడా కలపుకుని తినండి. మంచి బలాన్ని ఇస్తాయి.

నా గురించి ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే నా విత్తనాలతో చేసిన నూనే అనేక చర్మ సమస్యలకు చెక్ పెడుతుంది. మీ జుట్టు బలంగా పెరుగుతుంది. మీ చుండ్రు సమస్యలను దూరం చేస్తుంది. ఎర్రటి నా గుజ్జు.. నా విత్తనాలు కూడా మానవ శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. నేను మానవ శరీరంలో గ్లూకోజ్ స్థాయిలను అదుపు చేస్తాను. అంటే దయాబిటీస్ ను అదుపు చేసే శక్తి నాలో ఉంది. శరీరంలో ఉన్న ఎంజైములను మెగ్నీషియం, ఇతర పోషకాలను పీల్చుకునేలా నా విత్తనాలు సాయపడతాయి. నాలో ఉన్న మెగ్నీషియం మీ జ్ఞాపక శక్తిని పెంచుతుంది. నేను. నా విత్తనాలు కూడా చెడు కొలెస్ట్రాల్ ను అదపు చేయడంలో ముందుంటాం. ఇప్పుడు తెలిసిందా.. నా గొప్పతనం. నాలోని విత్తనాల గొప్పతనం. ఈ సారి వాటిని పారేయకండే.. దాచుకుని.. సాలడ్స్ లలో కాని. కూరలలో కాని. షేక్స్ లలో కాని వేసుకోండి. మీ ఆరోగ్యమే నా మహాభాగ్యం. ఈ వేసవే కాదు. ప్రతి వేసవిలోనూ మీకు నేను తోడు ఉంటా. బై..బై.. మీ. పుచ్చుకాయ.తర్బుజా.. వాటర్ మిలన్.

## ఉసిరితో శిరోజ సంరక్షణ



నేటి వేగవంతమైన జీవనంలో జుట్టు సంరక్షణ కోసం చాలా మంది షాంపూలపైనే ఆధారపడుతుంటారు. కానీ కృత్రిమంగా తయారుచేసే ఈ షాంపూలే జుట్టు రాలడానికి సగం కారణం. అయితే వగరుగా ఉండే ఉసిరి.. జుట్టుకు ఎంతో మేలు చేస్తుంది. ఇందులో విటమిన్–సి పుష్కలంగా ఉంటుంది. ఉసిరి వెంట్రుకల కుదుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఎదిగేందుకు తోడ్పడుతుంది. జుట్టు తెల్లబడకుండా కాపాడుతుంది. ఉసిరికాయల్ని బాగా ఎండబెట్టి, వాటితో పాటు కొన్ని కుంకుడు, శీకాకాయల్ని కలిపి, నీళ్లలో వేసి పది నిమిషాల పాటు ఉడకబెట్టాలి. ఈ మిశ్రమంతో మాడునీ, వెంట్రుకల్నీ శుభ్రం చేసుకుంటే మురికి మొత్తం పోతుంది. ఈ మిశ్రమాన్ని షాంపూలాగానూ వాడుకోవచ్చు. ఉసిరి పొడికి కాస్త నిమ్మరసం కలిపి, దాన్ని మాడుకి రాసుకోవాలి. అరగంట తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడిగేసుకుంటే సరి. ఇలా తరచూ చేస్తుంటే జుట్టు రాలడాన్ని నియంత్రించవచ్చు. ఉసిరి రసాన్ని హెన్నాలో కలిపి తలకు పెట్టుకుంటే జుట్టు రాలడం తగ్గుతుంది. వెంట్రుకలు తెల్లబడవు. జుట్టుకు కావాల్సిన పోషకాలూ అందుతాయి.

## దానిమ్మ తొక్కతో సౌందర్యం...



మనం బయట పడేసే పండ్లు మరియు కూరగాయల తొక్కలు పోషకాలను ఎక్కువగా కలిగి ఉండి, చర్మ ఆరోగ్యాన్ని పెంచుతాయని మీకు తెలుసా..... అవును ఇవి ఎంతగానో చర్మ ఆరోగ్యాన్ని పెంచుతాయి. ముఖ్యంగా దానిమ్మ పండు తొక్క వలన చర్మానికి కలిగే ప్రయోజనాల గురించి తెలిస్తే మీరు ఆశ్చర్యానికి గురవుతారు. దానిమ్మ పండు తొక్కలను చూర్ణ లేదా పొడి రూపంలో కూడా వాడవచ్చు. గాలి చొరబడని బాటిలో ఉంచి కొన్ని నెలల వరకు దానిమ్మ తొక్క పొడిని దాచుకొని వాడవచ్చు. ఈ పొడితో మాస్కను, ఫేస్ ప్యాక్ లేదా ముఖ తయారీకి వాడే ఇతర ఉత్పత్తులలో కూడా వాడవచ్చు. అవేంటో తెలుసుకుందాం. దానిమ్మ పండు తొక్క అనేక యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటుంది, ముఖ్యంగా ఈ గుణాలు చర్మ ఇన్ఫెక్షన్లను తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. మరోవైపు ఆస్ట్రిజెంట్ (రక్తస్రావనివారిణి) గుణాలను కూడా కలిగి ఉండే ఈ తొక్క, చర్మాన్ని ఉద్దీపనలకు గురి చేసి, చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చి, యవ్వనంగా కనపడేలా చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్ మరియు ఆస్ట్రిజెంట్ గుణాలను కలిగి ఉండే దానిమ్మ పండు తొక్క, చర్మ రంధ్రాల పరిమాణాన్ని తగ్గించి, చర్మ నిర్మాణాన్ని కట్టడి చేసి, చర్మం సాగటం వంటి వాటికి దూరంగా ఉంచటం వలన దీనిని యాంటీ–ఏజింగ్ ఔషధంగా కూడా వాడవచ్చు. జర్నల్ ఆఫ్ ఎథ్నోఫార్మకాలజీ వారు తెలిపిన దాని ప్రకారం, దానిమ్మ తోలు చర్మాన్ని మరమ్మత్తుకు గురి చేసి మరియు అంతశ్చర్మం (డెర్మిస్) యొక్క పునరుత్పత్తిని ప్రోత్సహిస్తుంది. దానిమ్మ పండు నుండి తొక్కను వేరు చేసి, దంచండి. రెండు చెంచాల క్రీమ్ మరియు ఒక చెంచా ముడిశెనగలు పొడిని, ఒక చెంచా దంచిన దానిమ్మ తొక్క చూర్ణానికి కలపండి. ఈ మిశ్రమాన్ని బాగా కలిపి, ముఖానికి మరియు మెడకు అప్లై చేయండి. ఇలా 30 నిమిషాల పాటూ వేచి ఉన్న తరువాత, గోరువెచ్చని నీటితో కడిగి వేయండి. ఇలా చేయడం వల్ల ముఖం కాంతివంతంగా ఉంటుంది. దీనిని వాడే మరొక మార్గం ఏంటంటే... తాజా దానిమ్మ పండు తొక్కను తీసుకొని దంచి, ఎండిపోయిన చూర్ణ రూపంలో ఉండే దీనిని రోజ్‌వాటర్‌కు కలిపి పేస్ట్ వలే తయారుచేయండి. ఈ పేస్టును మీ ముఖానికి మరియు మెడకు అప్లై చేసి ఎండిపోయే వరకు వేచి ఉండండి. గోరువెచ్చని నీటితో కడిగి వేసి, తేమను అందించే ఉత్పత్తులను వాడండి. ఇలా చేయటం వలన మీరు యవ్వనంగా కనపడతారు.

## మొక్కజొన్నతో కీళ్ళనొప్పులు దూరం



మనకు తెలిసిన ధాన్యాల్లో మొక్కజొన్న కూడా ఒకటి. మొక్కజొన్న పొత్తులను సాధారణంగా నిప్పులపై కాల్చి వేడివేడిగా తింటుంటారు. మొక్కజొన్నను మనం స్నాక్స్ గా మాత్రమే కాకుండా వంటల్లో కూడా ఉపయోగిస్తారు. మొక్కజొన్న రుచిగా ఉండటమే కాక దీనివల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. మొక్కజొన్నలో ఫ్లేవనాయిడ్స్ అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. దీని కారణంగా క్యాన్సర్లు రావు. మె?క్కజొన్నలో బీటా కెరోటిన్, విటమిన్ ఎ, విటమిన్ సి ఉండడం వలన చర్మ సంబంధ సమస్యలు పోతాయి. జింక్, పాస్పరస్, మెగ్నిషియం, ఐరన్‌లు, ఇతర మినరల్స్ కూడా మొక్కజొన్నలో ఉన్నాయి. ఇవి ఎముకలను పటిష్టంగా ఉంచడానికి దోహదం చేస్తాయి. కీళ్లనొప్పులతో బాధపడేవారు మొక్కజొన్నలను ఆహారంలో భాగం చేసుకుంటే మంచి ఉపశమనం లభిస్తుంది. మొక్కజొన్నల్లో పుష్కలంగా ఉన్న ఐరన్ వల్ల రక్తహీనత సమస్య తగ్గుతుంది మొక్కజొన్నల్లో ఉండే అధిక పీచు జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. మధుమేహం ఉన్నవారికి ఇది దివ్యౌషధంగా పనిచేస్తుంది. ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉండడం వలన మొక్క జొన్న గర్భిణీ మహిళలకు ఎంతగానో మేలు చేస్తుంది. మొక్కజొన్నలను గర్భిణీలు తినడం వల్ల పుట్టబోయే పిల్లలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రావు.

## కొబ్బరి పాలలో తేనె కలిపి.. ఇలా చేస్తే..?



ఎండ వలన నల్లగా మారి కమిలిన చర్మానికి కొబ్బరి, కొబ్బరి నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. కుదుళ్లను బలంగా మార్చడంలో కొబ్బరి పాల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. జుట్టు పొడిబారి ఎండు గడ్డిలా కనిపిస్తున్నప్పుడు.. కప్పు కొబ్బరి పాలలో నాలుగు చెంచాల తేనె, ఒకటి లేదా రెండు కోడిగుడ్ల తెల్ల సొన చేర్చి బాగా కలిపి తలంతా పట్టించాలి. అరగంటయ్యాక తలస్నానం చేస్తే జుట్టు పట్టుకుచ్చులా తయారవుతుంది.అప్పటికప్పుడు చర్మానికి మెరుపు రావాలంటే.. కొబ్బరి పాలల్లో దూదిని ముంచి ముఖమంతా మృదువుగా మర్దన చేసి కాసేపయ్యాక కడిగేసుకోవాలి. ఇలా వారంలో రెండుసార్లు క్రమంగా చేస్తే ఫలితం ఉంటుంది. శరీరం కోమలంగా తయారై.. ప్రకాశవంతంగా కనిపించాలంటే.. స్నానానికి అరగంట ముందు.. కొబ్బరిపాలతో బాగా మర్దన చేసుకుని సోయాపిండిలో కొద్దిగా బత్తాయిరసం కలిపి నలుగులా పెట్టుకోవాలి.బయటినుంచి వచ్చాక 5 నిమిషాలు విశ్రాంతి తీసుకుని కొబ్బరి నీటితో ముఖం కడుక్కుంటే.. ఎండ వలన నల్లగా మారిన చర్మం తాజాదనాన్ని పొందుతుంది. కొబ్బరినీటిలో దూదిని ముంచి రాసుకున్నా తేడా కనిపిస్తుంది. కొబ్బరి నీటిలో కొద్దిగా నిమ్మరసం కలిపి ముఖానికి అప్లై చేసుకోవాలి. గంటపాటు అలానే ఉంచి ఆ తరువాత గోరువెచ్చని నీటితో శుభ్రంగా కడుక్కోవాలి. ఇలా తరచు చేస్తుంటే.. ముఖంపై గల నల్లటి మచ్చలు, మొటిమలు పోతాయి.

## చెడు కొలెస్ట్రాల్ తొలగించేందుకు...

ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్‌లు, కొవ్వు అధికంగా ఉండే ఆహారపదార్థాలకు దూరంగా ఉంటే గుండె పదికాలాల పాటు పదిలంగా ఉంటుందని వైద్య పరిశోధకులు వెల్లడిస్తున్నారు. ఆహారంలో కొన్ని పదార్థాలను తీసుకోవడం ద్వారా గుండె జబ్బులకు దూరంగా ఉండవచ్చని పోషకాహారనిపుణులు సూచిస్తున్నారు. చెడు కొలెస్ట్రాలను తొలగించేందుకు ఆహారంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు.. మొలకెత్తిన గింజల్లో ఒమేగా–3 ఫ్యాటీ ఆమ్లాలు ఉంటాయి.ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో బాగా పని చేస్తాయి. అలాగే వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. ఇవి ఒత్తిడి తగ్గించి, గుండె పని విధానాన్ని మెరుగుపర్చుతాయి. చేపల్లో ఒమేగా–3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే దీంట్లో ఉండే ప్రోటీన్లు గుండె కండరాలను దృఢంగా తయారు చేస్తాయి. గుండెకు అవసరమైన పోషకాలు ఓట్స్‌లో సమృద్ధిగా ఉంటాయి. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకమైన పాత్ర పోషిస్తుంది. దీంట్లో ఉండే ఫైబర్, ఆమ్లాలు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తాయి. కాబట్టి రాత్రి సమయంలో ఓట్స్ తీసుకోవడం మంచిది. రాత్రి సమయంలో వేడిగా ఉండే సూప్స్‌ను తీసుకోవడం మంచిది. బీన్స్, క్యారెట్స్, ఆకుకూరలతో తయారు చేసినా సూప్స్ తాగడం వల్ల గుండె బలంగా తయారవుతుంది. ఆరోగ్యకరమైన గుండె కోసం తీసుకోవలసిన ఆహార పదార్థాలను ఆరోగ్యనిపుణులు ఇలా సూచిస్తున్నారు. గోధుమలు, రాగులు, సద్దలు, జొన్నలు, పప్పులు, మొలకెత్తిన పప్పుదినుసులు, తక్కువ కొవ్వు కలిగిన పాలు, మజ్జిగ, కోడిగ్రుడ్డు లోని తెల్లసొన, చేపలు, తాజా పండ్ల రసాలు, తక్కువ మోతాదులో ఉప్పు తీసుకోవాలి. నడక, జాగింగ్, సైక్లింగ్ వంటి తేలికపాటి వ్యాయామాలు తప్పని సరిగా చేయాలి.

## లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే.. వీటిని నిత్యం తీసుకోవాలి..!

మన శరీరంలో ఉన్న అతి పెద్ద అవయం.. లివర్.. ఇది మన శరీరంలో పలు ముఖ్యమైన జీవక్రియలను నిర్వర్తిస్తుంది. మనం తీసుకునే ఆహారంలో ఉండే విటమిన్లు, మినరల్స్, ప్రోటీన్లను లివర్ మన శరీరంలో నిల్వ చేస్తుంది. అనంతరం అవసరం అయినప్పుడు వాటిని ఉపయోగిస్తుంది. అలాగే శరీరంలో ఉండే వ్యర్థాలను లివర్ బయటకు పంపుతుంది. శరీరానికి శక్తి నిరంతరం సరిగ్గా సరఫరా అయ్యేలా చూస్తుంది. ఇంకా ఎన్నో ముఖ్యమైన పనులను లివర్ నిర్వర్తిస్తుంది. అయితే లివర్ ఆరోగ్యం బాగున్నప్పుడే అది సరిగ్గా పనిచేయగలుగుతుంది. మరి లివర్ ఆరోగ్యం బాగుండాలంటే మనం నిత్యం తీసుకోవాల్సిన ఆహారం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..!

1. వెల్లుల్లిలో ఆలిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది లివర్ లివర్‌లో ఉన్న వ్యర్థ పదార్థాలను బయటకు పంపుతుంది. కనుక వెల్లుల్లిని నిత్యం ఆహారంలో భాగం చేసుకుంటే లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

2. సిగరెట్, మద్యం తాగడం వల్ల లివర్ పడే చెడు ప్రభావాలను తగ్గించుకోవాలంటే.. నిత్యం బీట్‌రూట్‌ను తీసుకోవాలి. బీట్‌రూట్‌ను తీసుకోవడం వల్ల కార్సినోజెన్ల ప్రభావం లివర్‌పై పడదు. లివర్‌లో ఉండే ఆయా విష పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. 3. గ్రీన్ టీని నిత్యం తాగడం వల్ల లివర్ సిర్రోసిస్, ఫ్యాటీ లివర్, హెపటైటిస్ తదితర లివర్ వ్యాధులు రాకుండా ఉంటాయని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది.

4. క్యారెట్లలో ఉండే మినరల్స్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, డైటరీ ఫైబర్ లివర్‌లో ఉండే కొవ్వు పదార్థాలను కరిగిస్తాయి. లివర్‌ను శుభ్రంగా చేస్తాయి. అలాగే నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయట పడేస్తాయి. 5. నిత్యం నిమ్మరసం తాగడం వల్ల లివర్ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చు. లివర్‌కు జరిగే ఆక్సిడేటివ్ డ్యామేజ్‌ను నివారించాలంటే.. నిత్యం నిమ్మరసం తాగాలి.

# సినిమా



## చీరకట్టులో నేహా శట్టి!

డీజే టిల్లు సినిమాతో ఫామ్ లోకి వచ్చిన నేహా శెట్టి కి ఇప్పుడున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ విశ్వక్సేన్ హీరోగా నటిస్తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమాతో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సిద్ధూ జొన్నలగడ్డ తో కలిసి చేసిన డీజే టిల్లు సినిమాలో వీరిద్దరి కెమిస్ట్రీ గురించి ఎంత చెప్పినా తక్కువే. అలా వీరిద్దరి కెమిస్ట్రీ బాగా పండడంతో యువత అంతా ఈ బ్యూటీ కి ఫ్యాన్స్ అయిపోయారు. ఈ సినిమా ఊహించని స్థాయిలో సక్సెస్ అవ్వడంతో ఈ ముద్దుగుమ్మకు సైతం వరుస సినిమాల్లో నటించే అవకాశం వచ్చింది. అలా నేహా శెట్టి చివరగా నటించిన సినిమా రూల్స్ రంజన్. కిరణ్ అబ్బవరం నటించిన ఈ సినిమా సైతం పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. దాంతోపాటు కార్తికేయకి జోడిగా కూడా బెదురు లంక 2012 సినిమాలో సైతం నటించిన ఈమె ఇప్పుడు విశ్వక్సేన్ కి జోడి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో నటిస్తోంది ఈ బ్యూటీ. అయితే ఇటీవల టిల్లు స్క్వేర్ సినిమాలో సైతం కీలక పాత్రలో నటించిన ఈ ముద్దుగుమ్మ క్రేజ్ మరింత పెరిగిపోయింది. ఇక ఈ సినిమాలో స్నేహ క్యమియో రోల్ లో కనిపించింది. దీంతో మరొకసారి సోషల్ మీడియాలో ఇప్పుడు రాధిక అన్న పేరు ట్రెండింగ్ లో ఉంది. రాధిక అక్క అంటూ ఈ ముద్దుగుమ్మని పిలుస్తూ ఉంటారు ఆమె అభిమానులు. టిల్లు స్క్వేర్ చిత్రంలో కథకి ఆమె పాత్రని బాగానే లింక్ చేశారు. ఈ చిత్రం చూస్తేనే ఆమె ఎలాంటి కామియో రోల్ చేసిందో అర్థం అవుతుంది. ఇటీవల జరిగిన టిల్లు స్క్వేర్ చిత్ర సక్సెస్ మీట్ లో కూడా నేహా శెట్టి మెరిసింది. నేహా శెట్టి ఎక్కడ కనిపించినా గ్లామర్ తో హైలైట్ అవుతోంది. తాజాగా నేహా శెట్టి ఆకర్షించే చీరలో మెరిసింది. గ్రీన్ డిజైనర్ శారీలో నేహా శెట్టి ఎంతో వయ్యారంగా ఫోజులు ఇచ్చింది. నేహా శెట్టి బ్యూటిఫుల్ లుక్ కి నెటిజన్లు ఫిదా అవుతున్నారు.



## ప్రభాస్‌పై హీరోయిన్ అలాంటి పోస్ట్.. లైట్ తీస్కోమన్న ప్రియదర్శి!

టాలీవుడ్‌లో గ్లామర్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న నభా నటేశ్. ఆమె ప్రస్తుతం నిఖిల్ సరసన స్వయంభూ చిత్రంలో నటిస్తోంది. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త ఓ కథానాయికగా నటిస్తుండగా.. నభా నటేష్ కీలక పాత్రను పోషిస్తున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో భువన్, శ్రీకర్ ఈ పాన్ ఇండియా మూవీని నిర్మిస్తున్నారు. అయితే తాజాగా నభా నటేశ్ చేసిన ఓ ట్వీట్ సోషల్ మీడియాలో వైరలవుతోంది. ప్రభాస్ డార్లింగ్ అంటూ చెప్పే డైలాగులతో ఓ వీడియోను పంచుకుంది. ఇది చూసిన ప్రియదర్శి పులికొండ.. వావ్ సూపర్ డార్లింగ్.. కిరాక్ ఉన్నావ్ డార్లింగ్.. అంటూ కామెంట్స్ చేశారు. అయితే ప్రియదర్శి చేసిన కామెంట్స్‌పై నభా నటేశ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. మిస్టర్.. ఒకరిని కామెంట్ చేసేముందు మాటలు జాగ్రత్త, హద్దులు దాటొద్దు.. అంటూ మండిపడింది. అలాగే పరిచయం లేని మహిళలను డార్లింగ్ అని పిలిస్తే లైంగిక వేధింపులకు కిందకే వస్తుందని గతంలో కోల్‌కతా హైకోర్టు తీర్పునిచ్చిందంటూ దానికి సంబంధించిన వార్త క్లిప్‌ను నభా నటేశ్ షేర్ చేసింది. ఇది చూసిన ప్రియదర్శి సైతం అదిరిపోయే రిప్లై ఇచ్చాడు. మీరేమో డార్లింగ్ అని పిలవొచ్చు.. మేము పిలిస్తే ఐపీసీ సెక్షన్ పెడతారా? లైట్ తీస్కో డార్లింగ్ అంటూ పోస్ట్ చేశారు. ఇదంతా కేవలం ఫన్నీ కోసమే చేసినట్లు తెలుస్తోంది. ఏదేమైనా ప్రస్తుతం ఈ వీరిద్దరి మధ్య సంభాషణ మాత్రం నెట్టింట హల్‌చల్ చేస్తోంది. కాగా.. ప్రియదర్శి ఇటీవల సేవ్ ది టైగర్స్-2 సీజన్‌తో ప్రేక్షకులను అలరించారు.

## మిరాయ్‌గా వస్తున్న హనుమాన్ హీరో

'హను-మాన్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు టాలీవుడ్ యువకథానాయకుడు తేజ సజ్జా. ఇక ఈ సినిమా అనంతరం అతడికి వరుస ఆఫర్స్ వస్తున్న విషయం తెలిసిందే. ఇక తేజ తర్వాతి సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న తరుణంలో ఎట్టకేలకు అతని తాజా సినిమా ప్రకటన వెలువడింది. ఈగల్ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పాన్ ఇండియా సినిమా వస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో తేజ సూపర్‌యోధగా కనిపించనున్నాడు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను మేకర్స్ రివీల్ చేశారు. ఈ సినిమాకు మిరాయ్ అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇక మిరాయ్ అంటే ఫ్యూచర్ అని అర్థం. మౌర్య సామ్రాజ్యపు రాజైన అశోకుడు కళింగ యుద్ధం అనంతరం పశ్చాతాపంతో యోగిగా మారతాడు. అయితే అశోకుడిని యోగిగా మార్చిన ఓ అపార గ్రంథం ప్రస్తుతం ఆపదలో ఉంటుంది. తొమ్మిది గొప్ప గ్రంథాలతో సిద్ధం చేసిన ఆ అపార గ్రంథాన్ని దక్కించుకోవడం కోసం కొందరు దుండగులు ప్రయత్నిస్తుంటారు. అయితే ఈ గ్రంథాలను కాపాడడం కోసం ఒక యోధుడు ఉంటాడు. ఆ యోధుడే తేజ సజ్జా. ప్రస్తుతం ఈ గ్లింప్స్ నెట్టింట దూసుకుపోతుంది. ఇందులో తేజ సజ్జా స్టైలిష్ మేక్ ఓవర్‌తో సూపర్‌యోధగా కనిపిస్తున్నాడు. ఇక భారీ బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రానికి రచన: మణిబాబు కరణం, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల.



## టాలీవుడ్ నుంచి మరో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



టాలీవుడ్ సీనియర్ నటుడు రాజా రవీంద్ర ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'సారంగదరియా'. ఈ సినిమాతో పద్మారావు అబ్బిశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సైజా క్రియేషన్స్‌పై ఉమాదేవి, శరత్‌చంద్ర నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే ప్రమేషన్స్‌లో భాగంగా ఇప్పటికే సినిమా నుంచి 'అందుకోవా..' అంటూ సాగే పాటను విడుదల చేయగా యూత్‌ను ఆకట్టుకుంటుంది. ఇప్పుడు తాజాగా హీరో శ్రీవిష్ణు చేతుల మీదుగా మేకర్స్ టీజర్ విడుదల చేయించారు. మధ్యతరగతి కుటుంబంలో జరిగే చిన్ని చిన్ని ఎమోషన్స్, గొడవలు, ప్రేమ, కుటుంబ భావోద్వేగాలు ఇలా అన్ని ఎలిమెంట్స్ కలిపితే ఎలా ఉంటుందో ఈ టీజర్ అలా సాగింది. రాజా రవీంద్ర చాలా రోజుల తర్వాత ఈ సినిమాలో తండ్రి పాత్రలో కొత్తగా కనిపిస్తున్నాడు. శ్రీకాంత్ అయ్యంగార్, శివ చందు, యశస్విని, మొయిన్, మోహిత్, నీల ప్రియా, కాదంబరి కిరణ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎం.ఎబెనెజర్ పాల్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మాటలు: వినయ్ కొట్టి, కెమెరా: సిద్ధార్థ స్వయంభు.

## ప్రభాస్ లేటేస్ట్ లుక్ వైరల్



టాలీవుడ్ యంగ్ రెబల్ స్టార్ ప్రస్తుతం కల్కి 2898 ఏడీ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కించిన ఈ మూవీ త్వరలోనే థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపికా పదుకోన్, దిశా పటానీ ఇతర లీడ్ రోల్స్ చేస్తున్నారు. భైరవ పాత్రలో ప్రభాస్ కనిపిస్తున్నారని చిత్రి యూనిట్ ఇప్పటికే ప్రకటించింది. కానీ పద్మావతి పాత్రలో దీపికా పదుకోన్, అశ్వత్థామ పాత్రలో అమితాబ్ కనిపిస్తారనే టాక్ వినిపిస్తోంది. సి. అశ్వనీదత్ నిర్మిస్తున్న ఈ చిత్రం మే 9న విడుదల కావాల్సింది. ఆ సమయంలో ఎన్నికల కారణంగా ఈ సినిమా వాయిదా పడే అవకాశం ఉందని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ప్రభాస్ మరో చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. మారుతి డైరెక్షన్‌లో ది రాజాసాబ్ మూవీ చేస్తున్నారు. తాజాగా ప్రభాస్‌కు ది రాజాసాబ్ సెట్స్‌లో అడుగుపెట్టారు. సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. ప్రభాస్ సరికొత్త హెయిర్ కట్ లుక్‌లో కనిపించారు. ఇది చూసిన అభిమానులు రెబల్ స్టార్‌పై క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ప్రబాస్ మిర్చి సినిమాలో లాగా స్టైలిష్‌గా ఉన్నారంటూ పోస్టులు పెడుతున్నారు. లాంగ్ హెయిర్, గడ్డంతో సరికొత్త వింటేజ్ లుక్‌లో ప్రభాస్ సందడి చేశారు.

# మోసం, దగా, కుట్ర చంద్రబాబు పేటెంట్

-మొదటి పేజి తరువాయి

ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిచిన తరువాత విశాఖలోనే సీఎం ప్రమాణ స్వీకారం ఖచ్చితంగా ఉంటుంది. సీఎం జగన్ నిర్ణయాలు ఉత్తరాంధ్ర అభివృద్ధికి తోడ్పడతాయి. చంద్రబాబు ఏనాడూ ఉత్తరాంధ్రను పట్టించుకోలేదు. టీడీపీ వారి దోపిడీ కోసం అమరావతిని తెరపైకి తీసుకొచ్చారు' అని బొత్స అన్నారు.

మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఏమన్నారంటే..

విశాఖలోనే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారోత్సవం

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పని మనిషని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఆయన మాట చెబితే దాన్ని నిలబెట్టుకునేందుకు ఎంత కష్టాన్నైనా భరిస్తారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దానిని నెరవేర్చాలనే మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గారి బిడ్డగా ఆయన నైజం అది. అలాంటి నేపథ్యంలోనే కిందటి సారి విశాఖపట్టణంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని ఓ మాట చెప్పారు. దేవుడి దయతో రాష్ట్ర ప్రజల సహకారంతో మళ్ళీ మనం అధికారంలోకి వస్తున్నాం. 2024లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం విశాఖపట్టణంలోనే చేస్తాను. విశాఖను ఎగ్జిక్యూటివ్ కాపిటల్‌గా తీర్చిదిద్దడమే కాకుండా ఇక్కడ అన్ని మౌలికసదుపాయాలను కల్పించి ఒక హబ్‌గా తయారు చేస్తానంటూ మాట ఇచ్చారు. అప్పట్లో ఆ కార్యక్రమానికి విచ్చేసిన ఇన్వెస్టర్లందరికీ విశాఖపట్టణంలో పెట్టుబడులకు ఓ భరోసా కల్పించారు.

విశాఖ ఇన్వెస్టర్ల మీటింగ్‌లో తాను ఏమైతే మాట ఇచ్చారో.. దానికి నూటికి నూరుశాతం జగన్‌గారు కట్టుబడి ఉన్నారు. అధికారంలోకి రాగానే తాను ఇక్కడికే తన పరిపాలన తెస్తానన్నారు. దీనిపై అప్పట్లో ప్రతిపక్ష పార్టీలు, వాటికి కొమ్ముకాస్తున్న ఎల్లో మీడియా సంస్థలు రోజుకో విధంగా విషం చిమ్మాయి. లేనిపోని గాలికబుర్లు, అభూతకల్పనలతో ఆయనపై దుమ్మెత్తిపోస్తున్నప్పటికీ.. తన మాటపై తాను ధృఢంగా నిలబడి ఉన్నారు. రేపటి ఎన్నికల్లో గెలవగానే ఇక్కడ్నే ఆయన ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో ఉత్తరాంధ్ర ప్రాంతంలోనే విశాఖ అగ్రగామిగా నిలబడుతోంది. ఉత్తరాంధ్ర ప్రాంత మణిహారంగా డిస్నీ ఆఫ్ విశాఖపట్టణం మారనున్నదని చెప్పడానికి మేం గర్విస్తున్నాం. ఇవ్వన్నీ మరోమారు ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలకు గుర్తుచేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇక్కడ ఎగ్జిక్యూటివ్ కాపిటల్ నెలకొల్పుతారు. అందులో పెద్ద సందేహమేదీలేదు. ఆయన చెప్పినట్లు.. డిస్నీ ఆఫ్ విశాఖకు ఇక్కడున్న సహజ వనరులు, సీకోస్ట్, పోర్టులు, ఏయిర్‌పోర్టు, హైవే కనెక్టివిటీ తదితర సదుపాయాలన్నీ అనుకూలించనున్నాయి. బెంగుళూరు, ముంబై, చెన్నై తరహాలో విశాఖ పట్టణాన్ని కూడా తీర్చిదిద్దే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. కనుకే, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆ దిశగా ముందుకెళ్లే కృతనిశ్చయంతో మేమున్నాం.

### భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం

కిందటేడాదిన విశాఖకు సుమారు 40 కిలోమీటర్ల దూరమున్న భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయానికి జగన్‌మోహన్‌రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. పనులు కూడా అప్పుడే మొదలయ్యాయి. ఏజెన్సీలకు బిడ్స్ అప్పగించడం కూడా జరిగింది. ఇవన్నీ పూర్తిచేసుకుని 6 మిలియన్ల పాసింజర్ల ప్రయాణ రాకపోకలకు విమనాశ్రయాన్ని మొదటి దశలో సిద్ధం చేస్తున్నామనేది అందరికీ తెలిసిన విషయమే. దానికి కనెక్టివిటీ చేస్తూ గాజువాక నుంచి భోగాపురం వరకు మెట్రో ట్రైన్ ఏర్పాటుకు డీపీఆర్ తయారు చేసి త్వరలోనే దాన్ని పూర్తిచేయనున్నాం. వీటన్నిటి పట్ల మా జగన్ గారి కృతనిశ్చయంతో ఉన్నారని మరోమారు గుర్తుచేస్తున్నాను. ఇది మా ప్రభుత్వ తాలూకా ఆలోచన, ప్రణాళికగా చెబుతున్నాను.

### వేగంగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనులు

అదేవిధంగా ఈ ప్రాంత వాసులు ఇక్కడ ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్‌లు, ఫిషింగ్ హార్బర్‌లు, శ్రీకాకుళంలో మరో పోర్టు



కావాలని ఎప్పట్నుంచో కోరుకుంటున్నారు. దీనివలన మత్స్యసంపదను పెంచుకుని పెట్టుబడులను ఆకర్షిస్తూ వాణిజ్య అవసరాలను తీర్చుకునే వెసులు ఉంటుందన్నది ప్రజల ఆలోచన. వీటిపై గతంలో ఏ ప్రభుత్వాలు కూడా పట్టించుకోలేదు. అదే శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మూలపేటలో సుమారు రూ. 430 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణ పనులు జరుగుతోన్నాయి. విశాఖ ప్రజల చిరకాల వాంఛగా ఉన్న ఒక ఫిషింగ్ హార్బర్‌ను కూడా నిర్మిస్తున్నారు. వీటితో పాటు అక్కడ సమీప ప్రాంతాల్లో మరో 10 ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసి పనులు కూడా ప్రారంభించారు. మేం చెప్పేవన్నీ మాటలతో చెప్పి ఊరుకున్నవి కావు.. పనులు కూడా ఇప్పటికే ప్రారంభమయ్యాయి. పనులు వేగంగా జరుగుతున్నాయి.

### చంద్రబాబులా సెల్ఫ్ డబ్బా కొట్టుకోం

ఆనాడు ఐటీ రంగాన్ని విశాఖపట్టణం తెచ్చేందుకు దివంగత మహానేత శ్రీ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గారు కృషి చేశారు. అప్పట్లోనే కొన్ని టవర్ల ఏర్పాటుకు ఆయన శ్రీకారం చుడితే.. ఇవాళ ఇక్కడ ఇన్ఫోసిస్ డెటా సెంటర్ వంటి ప్రముఖ ఐటీ కంపెనీలను జగన్‌మోహన్‌రెడ్డి గారు తెచ్చారు. అంతేకాకుండా ఇక్కడ దాదాపు రూ.22 వేల కోట్ల పెట్టుబడులతో ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. మేము చంద్రబాబు మాదిరిగా చేయని పనులకూ డబ్బాలు కొట్టుకునే రకాలం కాదు. లేనిది ఉన్నట్టు.. ఉన్నది లేన్నట్టు చెప్పుకుని పబ్లిసిటీ చేసుకునే చంద్రబాబు లాంటి తత్త్వం మాది కాదు. మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి గారు చేసేదే చెబుతారు. చెప్పిందే చేసి చూపుతారు. అదే ఆయన ప్రత్యేకత నైజం.

### పైశాచికానందంలో రామోజీ, రాధాకృష్ణలు

ఈనాడు రామోజీరావు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణలు కలిసి చంద్రబాబు కోసం ఓ పైశాచిక క్రీడకు తెరలేపారు. ఆ మేరకు జగన్‌మోహన్‌రెడ్డి గారి పైన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలపై రోజుకో పైశాచిక వార్తలు రాసి.. వికృతానందం పొందుతున్నారు. వాళ్లకు మా మీద నెగిటివ్ వార్తలు రాయడమే పైశాచికానందం అంట. దీనివల్ల చివరకు వాళ్లు సాధించేదే ముంది..? ఆ రెండు పత్రికల్లో వాళ్లు రాసే విషయాల్లో ఒక్కటంటే ఒక్క పర్సంటేజీ నిజాలు కనిపించడం లేదు.

### పేరెంట్స్ మీటింగ్‌కు రాజకీయం అంటగడతారా..?

ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల్లో ఇవాళ ఎలాంటి వార్తలొస్తున్నాయంటే, ఉదాహరణకు నేను మంత్రిగా పర్యవేక్షించే శాఖనే తీసుకుందాం. విద్యా శాఖపై ఇవాళ కూడా మూడు వార్తలు రాశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్ మీటింగ్స్ కూడా పెట్టకూడదంట. ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలు బాగా చదివి పరీక్షలు రాస్తే.. మార్కులు బాగా రావాలని కోరు కుంటారు. ఆయా విషయాలపై చదువు చెప్పిన ఉపాధ్యాయులతోనూ మాట్లాడాలని కోరుకోవడం సహజమే. అలాంటి సందర్భాల్లో పెట్టే పేరెంట్స్ మీటింగ్‌నూ రాజకీయాలకు ముడిపెట్టి వార్తలెలా రాస్తారు..? ప్రభుత్వ స్కూళ్లల్లో జరిగే పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లకు రాజకీయ నేతలుగా మేం అక్కడికెళ్లి పబ్లిసిటీ చేస్తామా..? విద్యార్థికి చదువు చెప్పిన టీచర్, విద్యార్థి తల్లిదండ్రులు కూర్చొని అతని చదువు పరిస్థితిపై మాట్లాడుకునే వాతావరణం అది. దానికి రాజకీయం రంగు పులమడం దేనికి..? మీడియా సంస్థలుగా ఆ రెండు పత్రికలు ఈ వ్యవస్థను ఏం చేద్దామనుకుంటున్నాయి..? మీరు చేసేది చాలా తప్పుకదా..?

### 18,200 మంది టీచర్లను రిక్రూట్ చేశాం..

స్థానికంగా కూటమి అభ్యర్థి ఒకరు విద్యాసంస్థ నడుపుతున్నాడంట. ఆయన మాట్లాడుతూ.. స్కూళ్లకు రంగులేయడం కాదు. టీచర్లకు ట్రైనింగ్ ఇచ్చి అప్పాయింట్‌మెంట్‌లు ఇవ్వాలంటున్నాడు. గత ఐదేళ్ల కాలంలో మా ప్రభుత్వం ఏం చేసిందో ఆయనకేం తెలుసు..? ఇంగ్లీషు మీడియం విద్యాబోధనపై టీచర్లకు ట్రైనింగ్ ఇప్పించాం. ఎప్పటికప్పుడు వాళ్లను మోటివేట్ చేస్తూ లెర్నింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో పరిశీలనలు జరుగుతున్నాయి. ఈ విషయాలన్నింటిపై టీచర్లను అడిగితే చెబుతారు కదా..? మా ప్రభుత్వం అధికారంలోకొచ్చాక జగన్ గారు 18,200 మంది టీచర్లను రిక్రూట్ చేసుకుని అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చాం. ఇవన్నీ తెలియక ఎవరంటే వారు మైండ్‌లేని మాటలు మాట్లాడటం మంచిదికాదు.

### ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి అనుకూలమా..? వ్యతిరేకమా..?

ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి సంబంధించి జగన్ గారు ఇప్పటికే అనేక ప్రణాళికలు అమల్లోకి తెచ్చి పూర్తిచేస్తున్నారు. రేపు అధికారంలోకి రాగానే విశాఖపట్టణం ఎగ్జిక్యూటివ్ కాపిటల్‌గా తీర్చిదిద్దబోతున్నారు. అందులో భాగంగా ఇప్పటికే ఉత్తరాంధ్రలో అనేక ఐటీ తదితర పరిశ్రమలు, పోర్టులు, హార్బర్లు, ఏయిర్‌పోర్టులు కూడా వచ్చాయి. మరి, కూటమి వీటన్నింటికీ అనుకూలమా..? వ్యతిరేకమా..? దీనిపై సమాధానం చెప్పి ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఎన్నికల ప్రచారం చేసుకుని ఓట్లు అడగాలని డిమాండ్ చే స్తున్నాం.

### స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయబోమని బీజేపీతో చెప్పించగలరా..?

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో మా విధానం చెప్పింది. దీనిపై మేము ఒక లెటర్ ఇచ్చి ఊరుకున్నామని కూడా ఆ రెండు పత్రికలు రాశాయి. అంటే, గతంలో జరిగిన విషయాలపై బుర్ర ఉండాల్నా.. లేదా..? జగన్‌మోహన్‌రెడ్డి గారు ఢిల్లీలో ప్రధాని మోదీగారిని కలిసినప్పుడు.. అదే మోదీ గారు విశాఖకు వచ్చినప్పుడు కూడా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై మా విధానాన్ని స్పష్టంగా వివరించారు. అదే విధానంపైనే ఇప్పటికీ మేం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగానే పోరాడుతున్నాం. మరి, ఈ అంశంపై కూటమి సమాధానం ఏంటి..? చంద్రబాబు కొత్తగా కూటమిలో చేరిన సందర్భంగా .. ఆ కూటమితో స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని చెప్పించమనండి. బీజేపీ పెద్దల నోటివెంట ప్రైవేటీకరణ చేయబోమని చెబితే అందరం వింటాం కదా..?

ప్రశ్నలకు సమాధానాలిస్తూ..

నాసిరకం మద్యం అని బాబుకు ఎలా తెలుసు?

జగన్ గారు మ్యానిఫెస్టోలో దశలవారీగా మద్యం నిషేధిస్తామన్నారు. అదే విధానాన్ని వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇవాళ ఎక్కడ చూసినా.. మద్యం ధరలపై చంద్రబాబు చెబుతున్నారు. ప్రజల నిత్యావసరాలు, మత్తు కోసం తాగే మద్యం ఒకటేనా..? ధరల పెంపుతో మద్యం వినియోగాన్ని తగ్గించాలనేది మా ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం వ్యవస్థను నడిపిస్తున్నాం. అందులో తప్పేముంది..? ఇక, మద్యం నాణ్యత గురించి కూడా ఆయన చెబుతున్నాడు. అది నాసిరకపు మద్యం అని చంద్రబాబు తాగి చూశాడా..? ఆయనకు మద్యం తాగే అలవాటు లేదనుకుంటాను. మరి, ఆయనేదో మద్యం తాగడంలో ఎక్స్‌పర్ట్‌గా మాట్లాడుతాడే..? లేదంటే, ఏబీఎన్ లిక్కర్ టెస్టింగ్ ల్యాబ్‌లో పరీక్షించారా..? మీకు చేతనైన లేబొరేటరీకి పంపి అందులో ఉండాల్సిన ఏబీసీడీలు ఉన్నాయో.. లేవో తెలుసుకోండి. అంతేగానీ, వ్యసనపరుల బలహీనతలను ఆసరాగా చేసుకుని రాజకీయం నడుపుదామని అనుకోవడం ప్రతిపక్షాలకు మంచిది కాదు

# ప్రాజెక్టుల పట్టింపులేదు?



-మొదటి పేజి తరువాయి

జగన్ ఎద్దేవా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలో వస్తే ప్రాజెక్ట్ పూర్తి చేసి 127 చెరువులకు నీళ్ళు ఇస్తానని జగన్ చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. దాని ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారని.. అధికారంలో వచ్చాక ప్రాజెక్ట్ పట్టించుకునేవారే లేరని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజక వర్గంలో వైఎస్ షర్మిల బహిరంగ సభ నిర్వహించారు. ఇండస్ట్రియల్ కారిడార్ అన్నాడు. ఒక్క పరిశ్రమ రాలేదు. రఘువీరా హయాంలో భూ సేకరణ జరిగింది. భూములు ఉన్నా పరిశ్రమలు రాలేదు. లేదర్ పార్క్ అన్నాడు. మరిచారు. మడక శిర నియోజక వర్గం చుట్టూ రింగ్ రోడ్ అన్నారు...మరిచారు. గత 10 ఏళ్లుగా ఈ నియోజక వర్గాన్ని ఎఆఖ, జఅఖ మోసం చేసింది. ప్రత్యేక హోదా మన రాష్ట్రానికి సంజీవని. హోదా వచ్చి ఉంటే వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. హోదా విషయంలో బీజేపీ మోసం చేసింది. అయినా బీజేపీ తో బాబు, జగన్ పోటీలు పడి పొత్తులు పెట్టుకుంటున్నారు. పొత్తులు, తొత్తులకు ఓటు వేయడం అవసరమా? బీజేపీకి గులాం గిరీ చేస్తున్నారు. బీజేపీకి బానిసలుగా మారారు. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు. ఒక్క సీటు లేని బీజేపీ రాష్ట్రంలో రాజ్యం ఏలుతుంది. బాబుకి ఓటు వేసినా బీజేపీకి వేసినట్లే. జగన్ కి ఓటు వేసినా బీజేపీ ఓటు వేసినట్లే. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టిన బీజేపీ, బాబు, జగన్ లు ఈ రాష్ట్రానికి అవసరమా? హోదా ఇవ్వని, మోసం చేసిన ఈ పార్టీలు మనకు అవసరమా? ప్రత్యేక హోదా ఇచ్చేది కాంగ్రెస్ మాత్రమే. హోదా 10 ఇస్తామని ంఎఅఅ మ్యానిఫెస్టోలో పెట్టింది.రాష్ట్రంలో అధికారంలో వస్తే మొదటి సంతకం భారీగా ఉద్యోగాల కల్పన మీదే ఉంటుంది. 2.25 లక్షల ఉద్యోగాల భర్తీ మీదనే తొలి సంతకం. ప్రతి మహిళ పేరు మీద 5 లక్షలతో పక్కా ఇండ్లు కట్టిస్తం. ఏదాదికి పెద్ద మహిళకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేస్తాం. వృద్దులకు 4 వేలు, వికలాంగులకు 6 వేలు పెన్షన్ ఇస్తాం. గత 10 ఏళ్లు బాబు, జగన్ పాలన చూశారు. కాంగ్రెస్ కి అవకాశం ఇవ్వండి. జుఖీ పాలన మళ్ళీ తీసుకువద్దాం. మీరు పిలిస్తే పలికే వాళ్లకు ఓటు వేయాలి.ఎన్నికలు ఉన్నాయని జగన్ సిద్ధం అంటూ బయటకు వస్తున్నారు. పెద్ద పెద్ద కోటలు కట్టుకొని ఉంటున్నారు. ప్రజల సమస్యలు ఏనాడైనా విన్నారా? వైఎస్ఆర్ హయాంలో ప్రజా దర్బార్ ఉండేది. వారసుడు పాలనలో ఎక్కడ పోయింది దర్బార్? మడకశిర ఎమ్మెల్యేగా సుధాకర్ ను గెలిపించాలని, ఎంపీ గా సమద్ షాహిన్ ను గెలిపించాలని కోరుతున్నా" అని వైఎస్ షర్మిల అన్నారు.

రాష్ట్రంలో అధికారంలో వస్తె మొదటి సంతకం భారీగా ఉద్యోగాల కల్పన మీదే. 2.25 లక్షల ఉద్యోగాల భర్తీ మీదనే తొలి సంతకం. ప్రతి మహిళ పేరు మీద 5 లక్షలతో పక్కా ఇండ్లు కట్టిస్తం. ఏడాదికి పెద్ద మహిళకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం. వృద్దులకు 4 వేలు...వికలాంగులకు 6 వేలు పెన్షన్. గత 10 ఏళ్లు బాబు,జగన్ పాలన చూశారు. కాంగ్రెస్ కి అవకాశం ఇవ్వండి. వైఎస్సార్ పాలన మళ్ళీ తీసుకు వద్దాం. మీరు పిలిస్తే పలికే వాళ్లకు ఓటు వేయాలి. ఎన్నికలు ఉన్నాయని జగన్ సిద్ధం అంటూ బయటకు వస్తున్నారు. పెద్ద పెద్ద కోటలు కట్టుకొని ఉంటున్నారు . ప్రజల సమస్యలు ఏనాడైనా విన్నారా ? వైఎస్ఆర్ హయాంలో ప్రజా దర్బార్ ఉండేది. వారసుడు పాలనలో ఎక్కడ పోయింది దర్బార్ ? మడకశిర ఎంఎల్ఏ గా సుధాకర్ ను గెలిపించాలని,ఎంపీ గా సమద్ షాహిన్ ను గెలిపించాలని కోరుతున్నానని అన్నారు.

## మరోసారి వస్తున్న ప్రధాని మోదీ

-మొదటి పేజి తరువాయి



జనసేనాని పవన్ కల్యాణ్ కూడా పాల్గొననున్నారు. ప్రధాని రాష్ట్రానికి వచ్చే లోపు వీలైనన్ని సభలతో ఉమ్మడి ప్రచారం చేయాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఈ నెల 24న రాయలసీమలో చంద్రబాబు, పవన్ ఉమ్మడి ప్రచారం నిర్వహించనున్నారు.

రాజంపేట, రైల్వే కోడూరులో నిర్వహించే ప్రజాగళం, వారాహి విజయభేరి సభల్లో పాల్గొంటారు. రేపు (ఏప్రిల్ 19) ఆలూరు, రాయదుర్గం నియోజకవర్గాల్లో చంద్రబాబు ప్రజాగళం సభలు జరపనున్నారు. ఈ నెల 20న గూడూరు, సర్వేపల్లి, సత్యవేడులో చంద్రబాబు పర్యటించనున్నారు. దేశంలో నాలుగో విడత ఎన్నికల కోసం నేడు గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. నాలుగో విడతలో భాగంగా ఏపీలో మే 13న ఒకే రోజున అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో ఎన్నికలకు కొన్ని వారాల సమయం మాత్రమే ఉండడంతో ప్రచారం ముమ్మరం చేయాలని కూటమి భావిస్తోంది. అందుకే ప్రధాని మోదీని రాష్ట్రానికి రప్పిస్తున్నారు. మోదీ సభల షెడ్యూల్ ఒకట్రెండు రోజుల్లో ఖరారు చేయనున్నారు.

## ఉద్యమంలా బస్సుయాత్ర

-మొదటి పేజి తరువాయి

వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జనం ఉప్పెనలా తరలివచ్చి అఖండ స్వాగతం పలికారు. భారీగా జనం పోటెత్తడంతో జాతీయ రహదారి పూర్తిగా కిక్కిరిసిపోయింది.

ఎక్కడో నాసికా త్రయంబకంలో పుట్టిన గోదారి....

పిల్ల కాలువలతో మొదలుపెట్టి...

వాగులు, వంకలు, ఏరులు, నదులన్నీ ఇచ్చే శక్తితో పోటెత్తిపోతుంది...

'మేమంత సిద్ధం' బస్సు యాత్ర కూడా అంతే!

ఇడుపుల పాయలో మొదలైన జనవాహిని కూడా..

అంతకంతకూ బలం పుంజుకుంటుంది...

ప్రతి సభ జన సంద్రాన్ని తలపిస్తోంది.

తణుకు, రావులపాలెం, జొన్నాడ, పొట్టిలంక, కడియపులంక, వేమగిరి,

రాజానగరం మీదుగా %జా% రాజపురం చేరే..

నేటి యాత్రలోనూ గోదారోళ్ల అభిమానం, అప్యాయతలు కళ్లకు కడుతున్నాయి!

చిన్నా పెద్ద తేడా లేదు... రాజు పేద అన్న అంతరమూ కానరాదు.

ఎటు చూస్తే అటు పండుగ వాతావరణం. చిరునవ్వుల కేరింతలు..

పెత్తందార్లపై పోరుకూ మేమూ సిద్ధం అంటూ నినాదాలు!

ఈ ఉత్సవం... ఐదేళ్ల ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుడుతున్నట్లే!

మరోవైపు జననేత తమ ప్రాంతానికి వస్తున్నారని తెలియడం ఆలస్యం.. బస్సుయాత్ర వెళ్లే రహదారికి తమ గ్రామం దూరంగా ఉన్నాసరే అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, చిన్నారులు, యువత ప్రతికూల వాతావరణంలోనూ కిలోమీటర్ల కొద్దీ నడిచి వచ్చి జగన్‌కు అఖండ స్వాగతం పలుకుతున్నారు. పసిపిల్లలతో పాటు వచ్చిన తల్లులు, బాలింతలు ఇలా ఒకరేమిటి గంటల తరబడి జగన్‌ను చూసేందుకు నిరీక్షిస్తున్నారు. పగలూ రాత్రి తేడా లేకుండా వీధుల్లోకి పోటెత్తుతున్నారు.

### నేటి షెడ్యూల్ ఇలా

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర ఉద్యమంలా కొసాగుతోంది. యాత్రలో భాగంగా సీఎం జగన్ పర్యటిస్తున్న ప్రాంతమంతా జన కెరటాన్ని తలపిస్తోంది. అడుగడుగునా జనం ప్రభంజనం మాదిరి కదిలివస్తోంది. జై జగన్ అంటూ ఉవ్వెత్తున నినాదిస్తున్నారు.

# ఇంటింటికీ పోలింగ్ టీమ్స్

-మొదటి పేజి తరువాయి

చెప్పారు.

50 మంది సాధారణ పరిశీలకులు ఉంటారన్నారు. తొలిసారి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు 18 మంది పోలీసు పరిశీలకులను నియమించినట్లు వివరించారు. 85 ఏళ్లు పైబడిన వారికి ఇంటి వద్దే ఓటి హక్కు వినియోగించుకొనే అవకాశం కల్పించామన్నారు.

నేటి నుంచి హెూం ఓటింగ్ ప్రక్రియ మొదలైందన్నారు. ఏప్రిల్ 29వ తేదీ వరకు హెూం ఓటింగ్ కోసం దరఖాస్తులు తీసుకుంటామని తెలిపారు. మే 2వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఇంటింటికీ పోలింగ్ టీమ్స్ వెళ్లి ఓటింగ్ తీసుకుంటాయన్నారు.

సర్వీస్ ఓటర్లకు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ఉంటుందని స్పష్టం చేశారు. మే 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఎన్నికల విధుల్లో ఉన్న వారికి ఫెసిలిటిషన్ సెంటర్లలో ఓటింగ్ ఉంటుందన్నారు. 5,26,000 మందికి పోస్టల్ బ్యాలెట్ ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో 12,459 క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలున్నాయని గుర్తు చేశారు. అటువంటి కేంద్రాలతో కలిపి 30,111 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. మద్యం నియంత్రించాలని కేంద్ర పరిశీలకులు కోరారన్నారు.

మద్యం తయారీ కంపెనీలు, మద్యం నిల్వ ఉంచే గోడౌన్లు, మద్యం సరఫరా చేసే వాహనాలకు జీపీఎస్‌తో మానిటరింగ్ చేస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ 121 కోట్ల విలువైన నగదు, మద్యం, అభరణాలు స్వాదీనం చేసుకున్నట్లు వివరించారు.

అయితే ఈ ఏడాది జనవరి 1వ తేదీ నుంచి నేటి వరకూ 179 కోట్లకుపైగా నగదు, మద్యం, అభరణాలు స్వాదీనం చేసుకున్నామన్నారు. తనిఖీల్లో సాధారణ ప్రజలకు ఇబ్బంది



లేకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీ ఇంటిలిజెన్స్ తదితర ఉన్నతాధికారులపై ఫిర్యాదులు అందాయని.. వాటిని ఎన్నికల సంఘానికి పంపినట్లు తెలిపారు.

వారి అదేశం మేరకు అయా ఉన్నతాధికారుల నుంచి వివరణ తీసుకుని.. ఈసీ పంపామన్నారు. అయితే ఈ అంశంపై ఈసీ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. అయితే ఎన్నికల వేళ.. నగదు సీజ్ సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వ్యవహరించాలని తనిఖీ బృందాలకు ఈ సందర్భంగా మీనా సూచించారు. తనిఖీల్లో దొరికిన నగదు రాజకీయాలకు, నేరాలకు సంబంధం ఉంటే.. వెంటనే కేసు బుక్ చేయాలని ఆదేశించారు.

నగదు సీజ్ చేసిన వెంటనే.. గ్రీవెన్స్ కమిటీకి డాక్యుమెంట్లు చూపిస్తే... అదే రోజు నగదు విడుదల చేయమని ఆదేశాలు ఇచ్చామన్నారు. ఇక సీజ్ చేసిన రూ.31 కోట్లలో రూ.18 కోట్లు ఎన్నికలకు సంబంధం లేని నగదు ఉందన్నారు. వాటిని వెంటనే విడుదల చేశామని మీనా స్పష్టం చేశారు. అయితే 10 లక్షలకుపైగా నగదు పట్టుకుంటే.. ఆదాయపు పన్ను శాఖ పరధిలోకి వెళ్లిపోతుందని ఎన్నికల సంఘం సీఈవో మీనా పేర్కొన్నారు.

ఆరు అసెంబ్లీ స్థానాల్లో తప్ప మిగతా అన్ని చోట్ల ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అరకు, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాల పరిధిలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు... పాలకొండ, కురుపాం, సాలూరు వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ముఖేశ్ కుమార్ మీనా వివరించారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే ముగ్గురు ఎన్నికల పర్యవేక్షకుల నియామకం జరిగిందని వెల్లడించారు. ఈ నెల 22 వరకు ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. 85 ఏళ్లకు పైబడినవారికి, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ఫారాలు ఇస్తామని ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ కు అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. 67 వేల మంది సర్వీస్ ఓటర్లకు మాత్రమే బై పోస్ట్ ఓటింగ్ అవకాశం ఉంటుందని అన్నారు. సర్వీస్ ఓటర్లకు మే 5 నుంచి 10వ తేదీ వరకు ఓటింగ్ కు అవకాశం ఉంటుందని వివరించారు. మే 10 నాటికి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పూర్తవుతుందని ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా వెల్లడించారు. ఏపీలో పోలింగ్ విధుల కోసం 3.3 లక్షల మంది సిబ్బందిని నియమిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రానికి 300 కంపెనీల భద్రతా బలగాలు వస్తాయని, భద్రతా బలగాలతో కలుపుకుని మొత్తం 5.26 లక్షల మంది పోలింగ్ విధుల్లో ఉంటారని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో రెండు కెమెరాల పర్యవేక్షణ విధానం అమలు చేస్తామని మీనా చెప్పారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.